పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 149 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 31-8-2026 పేజీలు 12 వెల 5/-

## ప్రారంభానికి సిద్ధంగా వెలిగొండ ప్రాజెక్టు..



**ప్రకాశం ఆగస్టు 30: మీడియా టుడే**
వెలిగొండ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం నాడు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా 'మూడు దశాబ్దాల నిరీక్షణకు ముగింపు..' అంటూ ఎక్స్ వేదికగా సీఎం కీలక పోస్ట్ చేశారు సీఎం. 'మూడు జిల్లాల్లో లక్షల మంది ప్రజల భవిష్యత్తుకు తొలి అడుగు. మార్కాపు రం జిల్లా గడ్డపై రేపు కొత్త చరిత్ర ఆవిష్కృతం కాబోతోం ది. దాదాపు 30 ఏళ్లుగా కరువు పీడిత ప్రాంత ప్రజలు కంటున్న వెలిగొండ కల.. కృష్ణమ్మ జలాలతో కళ్లముందు నిజం కాబోతోంది. కరువుతో అల్లాడుతున్న పశ్చిమ ప్రకాశం ప్రజల కష్టాలు తీర్చాలన్న సంకల్పంతో 1996లో మొదలుపెట్టిన ప్రాజెక్టు మొదటి దశను పూర్తి చేసి రేపు ప్రారంభించే అవకాశం రావడం నన్ను భావోద్వేగానికి గురిచేస్తోంది. నా మనసుకు ఎంతో సంతోషానిస్తోంది. వెలిగొండ అంటే కేవలం ఒక ప్రాజెక్టు కాదు.. కరవుతో పోరాడిన రైతన్నకు భరోసా...ఫ్లోరైడ్ బాధిత కుటుంబాలకు ఆరోగ్య భద్రత... వలస వెళ్లిన యువతకు సొంతగడ్డపై భవిష్యత్తు... పేదరికంలో మగ్గిన ప్రాంతానికి ప్రగతి మార్గం. మొదటి దశ ద్వారా 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగు నీరు అందుతుంది. ఈ మహాయజ్ఞం కోసం తమ భూములను, ఇళ్లను, పుట్టిపెరిగిన ఊళ్లను త్యాగం చేసిన 11 గ్రామాల నిర్వాసి తులకు శిరస్సు వంచి నమస్కరిస్తు న్నాను. నల్లమల కొండలను చీల్చుకుంటూ నల్లమల సాగర్‌లోకి దూసుకువచ్చే కృష్ణమ్మ జలాలు.... ఆ ప్రాంత ప్రజల దశాబ్దాల నీటి కష్టాలను సమూలంగా కడిగేస్తాయి. అందుకే రేపటి నుంచి మొదలయ్యే వెలిగొండ జలసిరులు... అభివృద్ధికి రెక్కలు. రేపు వెలిగొండ పండుగ దగ్గర కలుద్దాం!' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## 'నగరం నడిబొడ్డున కాంగ్రెస్ భారీ భూ కుంభకోణం'

### సీఎం రేవంత్‌కు హరీశ్ లేఖ



**హైదరాబాద్, ఆగస్టు 30: మీడియా టుడే**
నగరం నడిబొడ్డున మరో భారీ భూ కుంభకోణానికి కాంగ్రెస్ సర్కార్ తెరలేపిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్, అజామాబాద్‌లో తెలంగాణ ఆయిల్‌ఫెడ్‌కు చెందిన రూ.500 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను రేవంత్ సర్కార్ రూ.87 కోట్లకే ప్రైవేటు పరం చేయడానికి కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. నగరం నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడానికి ప్రభుత్వం సిద్ధమైందని ఆయన లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే తాము పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. దశాబ్దాలుగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఆస్తులను కమీషన్ల కోసం పాలకులు ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. 'ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన రేవంత్ సర్కార్.. రియల్ ఎస్టేట్ ఏజెన్సీగా మారిపోయింది. రూ.500 కోట్ల విలువ చేసే ఆయిల్‌ఫెడ్ భూములను కేవలం రూ.87 కోట్లకు ప్రైవేటు పరం చేయడానికి సిద్ధమైంది' అని హరీశ్ లేఖలో రాసుకొచ్చారు. ఆ సొమ్మును చెల్లించేందుకు ఆయిల్‌ఫెడ్ సిద్ధంగానే ఉందని, అయినా వారిని కాదని ప్రైవేటు వ్యక్తులకై భూములను ఇచ్చేందుకు ప్రభుత్వం ఎందుకు ఉత్సాహం చూపిస్తోందని ఆయన ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ప్రైవేట్ శక్తులకు తలొగ్గకుండా వందల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తిని చిత్తశుద్ధితో కాపాడామని, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. పేదల పొట్టగొట్టి పెద్దలకు పల్లీలు, బఠాణీల్లా వేల కోట్ల రూపాయల భూములు పంచుతోందని ఘాటు విమర్శలు చేశారు. 1987లో సుప్రీంకోర్టు ప్రైవేట్ సంస్థకు మొట్టికాయలు వేసి ప్రభుత్వానిదే హక్కు అని తేల్చినా.. కమీషన్ల కోసం కాంగ్రెస్ నేతలు తీర్పులనే తుంగలోకి తొక్కారని ధ్వజమెత్తారు. ఒకవైపు సామాన్యుల ఇళ్లను 22ఏ జాబితాలో పెట్టి వేధిస్తున్న ప్రభుత్వం.. మరోవైపు ఖరీదైన ప్రభుత్వ భూములను కమీషన్ల కోసం కారుచౌకగా ప్రైవేట్‌కు ధారాదత్తం చేస్తోందని ఫైరయ్యారు. ఇలా స్వార్థం కోసం ఇష్టారాజ్యంగా ఆస్తులు అమ్ముకుంటూ పోతే భవిష్యత్తులో గుడికి, బడికి, చివరికి శ్మశానానికి కూడా రాష్ట్రంలో స్థలం మిగలదని మండిపడ్డారు. తక్షణమే ముఖ్యమంత్రి ఈ అక్రమ కేటాయింపును రద్దుచేసి, ఆ భూమిని ఆయిల్‌ఫెడ్‌కే దక్కేలా ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించాలని హరీశ్‌రావు సూచించారు. ప్రజల సొత్తును ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెడితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, ఈ నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు మహా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## తెలంగాణలో గోదావరి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు

### మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, ఆగస్టు 30: మీడియా టుడే**
తెలంగాణలో గోదావరి పుష్కరాలను ఈసారి ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. గోదావరి పుష్కరాలు అంటే ఒకప్పుడు రాజమండ్రి మాత్రమే గుర్తొచ్చేదని, ఇకపై తెలంగాణలోనూ పుష్కరాలను గ్రాండ్‌గా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని వెల్లడించారు. ఈ ఏర్పాట్లలో భాగంగా పుష్కరాల స్పెషల్ ఆఫీసర్ కార్యాలయాన్ని ప్రజాభవన్‌లో ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా పుష్కరాల ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి పేర్కొన్నారు. గోదావరి నది వెంట బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న ఆలయాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని కొండా సురేఖ తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆయా ప్రాంతాల్లోని దేవాలయాలను అభివృద్ధి చేసేలా పనులు చేపడుతున్నామని చెప్పారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో పుష్కరాల పనులు ప్రారంభమయ్యాయని, మరికొన్ని పనులు టెండర్ దశలో ఉన్నాయని వివరించారు. ముఖ్యమంత్రి డైరెక్షన్‌లో అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. తెలంగాణలో గోదావరి పుష్కరాలను భక్తులకు గుర్తుండిపోయేలా భారీ స్థాయిలో నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

## ముస్లిం దేశాలు ఏకం కావాలి..

### నిజమైన శత్రువును గుర్తించాలి: మొజ్తాబా ఖమేనీ

**ఢిల్లీ, ఆగస్టు 30: మీడియా టుడే**



ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ముస్లిం దేశాలకు కీలక సూచన చేశారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాలు తమ మధ్య విభేదాలను పక్కనపెట్టి ఏకం కావాలని కోరారు. ముస్లింల మధ్య విభజన, ప్రత్యర్థులకు ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన హెచ్చరించారు. ఇస్లామిక్ యూనిటీ వీక్ సందర్భంగా ఆదివారం ఖమేనీ ఈ సందేశాన్ని తన టెలిగ్రామ్ ఖాతాలో విడుదల చేశారు ఐక్యత, స్నేహం, పరస్పర సహకారమే ముస్లిం దేశాల సమస్యలకు పరిష్కారం అని ఖమేనీ పేర్కొన్నారు. ముస్లింల మధ్య విభేదాలు సృష్టించే వారు ఇస్లాం శత్రువుల ప్రయోజనాలకు సేవ చేస్తున్నట్లేనని వ్యాఖ్యానించారు. గల్ఫ్ దేశాల పాలకులను ఉద్దేశించి.. 'మీ నిజమైన శత్రువును గుర్తించండి.. వారి ప్రణాళికను అర్థం చేసుకుని ఎదుర్కోండి' అని పిలుపునిచ్చారు. అమెరికా, ఇజ్రాయెల్‌ను ముస్లిం దేశాల ప్రత్యర్థులుగా ఆయన పేర్కొన్నారు. ముస్లిం దేశాలు ఐక్యంగా ఉండి ఉంటే పాలస్తీనియన్లు ఇంతగా బాధపడాల్సి వచ్చేదా అని కూడా ఆయన ప్రశ్నించారు (×తీఖుఅ ఖూ ×ంతీఖువశ్రీ). గల్ఫ్ దేశాలు పరస్పరం సహకరించుకోవడం, అవసరమైనప్పుడు ఒకరికొకరు రక్షణగా నిలవడం అవసరమని ఆయన సూచించారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాలతో ఇరాన్ పరోక్షంగా యుద్ధం చేస్తోంది. సౌదీ అరేబియా, యూఏఈ, జోర్డాన్, కువైట్, ఖతార్, బహ్రెయిన్ వంటి దేశాల్లోని అమెరికా సైనిక మౌలిక వసతులపై ఇరాన్ దాడులు చేసింది.

## మేఘాలయలో ఎదురుకాల్పులు..

### నలుగురు సాయుధుల మృతి..

షిల్లాంగ్: మేఘాలయలోని ఈస్ట్ గారో హిల్స్ జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన కాల్పుల్లో నలుగురు సాయుధులు మృతిచెందారు. వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులపై నిందితులు కాల్పులకు తెగబడటంతో ఎన్‌కౌంటర్ జరిగింది. పోలీసుల ఎదురుకాల్పుల్లో నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సాంగ్‌సాక్ ప్రాంతంలో ఈరోజు ఉదయం సుమారు 4 గంటలకు పోలీసులు నాకా చెకింగ్ నిర్వహిస్తున్నారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన నలుగురు వ్యక్తులు తనిఖీలు చేస్తున్న పోలీసులపై కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన ఖాకీలు ఎదురుకాల్పులకు దిగారు. ఈ ఘటనలో నలుగురు దుండగులూ తీవ్రంగా గాయపడి మృతిచెందారు. మృతుల వద్ద లభించిన వివరాల ఆధారంగా వారి గుర్తింపును నిర్ధారించే ప్రక్రియ కొనసాగుతోంది. మరోవైపు, ఈ నలుగురికి రాష్ట్ర సరిహద్దుకు అవతల టూప్రా ప్రాంతంలో ఆగస్టు 25న జరిగిన ఓ ఘటనతో సంబంధం ఉండొచ్చన్న అనుమానాలను పోలీసులు వ్యక్తం చేశారు. ఈ కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఎదురుకాల్పుల ఘటనపై ఈస్ట్ గారో హిల్స్ ఎస్పీ స్వప్నిల్ పవార్ స్పందించారు. ముందుగా మృతుల గుర్తింపును నిర్ధారించాల్సి ఉందని, అనంతరం వారి నేర చరిత్రను పరిశీలిస్తామని చెప్పారు. గతంలో నమోదైన కేసులతో వారికి ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అన్న అంశాన్నీ దర్యాప్తులో భాగంగా పరిశీలిస్తామని ఎస్పీ వెల్లడించారు.

## వికారాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం..

### ఇద్దరు మృతి, మరో ఇద్దరి పరిస్థితి విషమం




**వికారాబాద్, ఆగస్టు 30: మీడియా టుడే**
వికారాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. పరిగి మండలం గడిసింగాపూర్ సమీపంలోని చింతల చెరువు వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురిలో ఇద్దరు మృతిచెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో ఖాజా బీ (65), జహంగీర్ బీ (78) మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం వికారాబాద్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దోమ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన నలుగురు కారులో ప్రయాణిస్తున్నారు. అబ్దుల్ హై అనే వ్యక్తి తన కారులో మరో ముగ్గురికి లిఫ్ట్ ఇచ్చాడు. నలుగురు కలిసి ప్రయాణిస్తుండగా పరిగి మండలం గడిసింగాపూర్ సమీపంలోని చింతల చెరువు వద్ద ప్రమాదం జరిగింది. చింతల చెరువు సమీపంలో రోడ్డుపై ఆగి ఉన్న లారీని కారు వెనుక నుంచి వేగంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

## ఉజ్బెకిస్థాన్ ప్రెసిడెంట్‌తో ప్రధాని మోదీ చర్చలు



**తాష్కెంట్, ఆగస్టు 30: మీడియా టుడే**
భారత్, ఉజ్బెకిస్తాన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రధాని నరేంద్ర మోదీ, ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్ ఉజ్బెకిస్తాన్‌లోని 'కుక్సరోయ్ ప్రెసిడెన్షియల్ ప్యాలెస్' వేదికగా కీలక చర్చలు నిర్వహించారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్, విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్, విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి (వెస్ట్) సిబి జార్జ్, ఇంకా ఇరు దేశాలకు చెందిన పలువురు సీనియర్ దౌత్యవేత్తలు పాల్గొన్నారు. ఈ చర్చల్లో ఇరు దేశాల నేతలు ప్రధానంగా వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య, సాంస్కృతిక సంబంధాలపై ఆయా రంగాల పురోగతిని సమీక్షించారు. భవిష్యత్తులో ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన కార్యాచరణను ఖరారు చేశారు. ఈ చర్చలకు ముందు ప్రధాని మోదీకి అధ్యక్షుడు మిర్జియోయెవ్ ఘనంగా అధికారిక స్వాగతం పలికారు. అలాగే 'యోగా ఫెడరేషన్ ఆఫ్ ఉజ్బెకిస్తాన్' నిర్వహించిన యోగా కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. మధ్య ఆసియా దేశమైన ఉజ్బెకిస్తాన్‌లో ప్రధాని మోదీ పర్యటించడం ఇది నాలుగోసారి. నిన్న (శనివారం) తాష్కెంట్ చేరుకున్న మోదీకి అధ్యక్షుడు మిర్జియోయెవ్ విమానాశ్రయంలో ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రెసిడెన్షియల్ ప్యాలెస్‌కు ప్రయాణించి, రాత్రి విందుకు హాజరయ్యారు. భారత ప్రధాని రాక సందర్భంగా తాష్కెంట్‌లోని ప్రముఖ భవనాలు, ఐకానిక్ హిల్టన్ హోటల్‌ను భారత త్రివర్ణ పతాక వర్ణాలతో అలంకరించారు. భారత సంతతి ప్రజలు సంప్రదాయ నృత్యాలు, ఇండో-ఉజ్బెక్ సంస్కృతుల సమ్మేళనంతో ప్రధానికి ఘనంగా స్వాగతం పలికారు. బాలీవుడ్ పాటలు, కథక్, ఉజ్బెక్ సంప్రదాయ నృత్య ప్రదర్శనలను ప్రధాని మోదీ ఎక్స్ (ఆ) వేదికగా ప్రశంసించారు. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడితో కలిసి మోదీ 'యాంగి ఉజ్బెకిస్తాన్ పార్క్' వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.

## రూ.50 వేల కోట్లతో భారత్ వైమానిక రక్షణ కవచం!



**ఢిల్లీ, ఆగస్టు 30: మీడియా టుడే**
భారత వైమానిక దళ రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. సుదూర శ్రేణి ఎస్-400 సుదర్శన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌కు సంబంధించి మరో 5 కొత్త స్క్వాడ్రన్ల కొనుగోలుకు భారత్ జారీ చేసిన టెండర్‌కు రష్యా అధికారికంగా తన సమగ్ర ప్రతిపాదనను సమర్పించింది. రక్షణ శాఖ వర్గాల సమాచారం ప్రకారం.. రష్యా అందించిన ఈ ప్రతిపాదనను భారత రక్షణ మంత్రిత్వ శాఖ ప్రస్తుతం పరిశీలిస్తోంది. ఈ కొత్త ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.50,000 కోట్లకు పైగానే ఉంటుందని రక్షణ వర్గాలు వెల్లడించాయి.

**నవంబర్ నాటికి మొదటి కాంట్రాక్ట్ పూర్తి**
2018లో భారత్-రష్యాల మధ్య జరిగిన తొలి ఒప్పందంలో భాగంగా మొత్తం 5 స్క్వాడ్రన్లకు గాను ఇప్పటికే 4 స్క్వాడ్రన్లు భారత్‌కు చేరాయి. ఐదో (చివరి) స్క్వాడ్రన్ ఈ ఏడాది నవంబర్ నాటికి అందుబాటులోకి రానుంది. కాగా, ప్రస్తుత చర్చల్లో ఉన్న కొత్త ఒప్పందంపై సంతకాలు పూర్తయిన మూడేళ్ల తర్వాత ఈ కొత్త క్షిపణి వ్యవస్థల సరఫరా ప్రారంభమయ్యే అవకాశముంది. ఈ ఏడాది ఆరంభంలో చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ముగిసిన వెంటనే, తూర్పు, పశ్చిమ సరిహద్దుల్లో వైమానిక రక్షణను మరింత పటిష్టం చేసేందుకు మరో 5 ఎస్-400 స్క్వాడ్రన్లను సేకరించే ప్రణాళికలకు భారత్ ఆమోదం తెలిపింది.

**'ఆపరేషన్ సిందూర్'లో గేమ్ ఛేంజర్**
పాకిస్థాన్‌తో జరిగిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఎస్-400 సుదర్శన్ వ్యవస్థ భారత విజయంలో అత్యంత కీలక పాత్ర పోషించింది. పాకిస్థాన్ వైపు నుంచి వచ్చిన అనేక నిఘా విమానాలు, ఫైటర్ జెట్లను ఇది ధ్వంసం చేయడమే కాకుండా.. భారత సరిహద్దుకు 200 కిలోమీటర్ల పరిధిలోకి పాక్ విమానాలు రాకుండా నిరోధించగలిగింది.

## మేఘాలయ రాజ'కీ'యం..

### బీజేపీలో విలీనం దిశగా యూడీపీ ఎమ్మెల్యేలు



**మేఘాలయ, ఆగస్టు 30:మీడియా టుడే**
మేఘాలయ రాజకీయాల్లో నాటకీయ పరిణామాలు చోటుచేసుకోనున్నాయా? ఎమ్మెల్యేలను విలీనం చేసుకోవడం ద్వారా అసెంబ్లీలో బీజేపీ తమ బలాన్ని పెంచుకోనుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. అయితే ప్రతిపక్ష పార్టీల నుంచి కాకుండా, మిత్రపక్షానికి చెందిన శాసనసభ్యులే పార్టీ ఫిరాయించేందుకు సిద్ధమవుతున్నారనే ఆరోపణలు వస్తుండటం కొసమెరుపు. మేఘాలయలో యునైటెడ్ డెమొక్రటిక్ పార్టీ(యూడీపీ)కి చెందిన 9 మంది శాసనసభ్యులు, బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. యూడీపీలో అసంతృప్తి పెరుగుతోందన్న వార్తల నేపథ్యంలో ఈ ఊహాగానాలు జోరందుకున్నాయి. సీఎం కాన్రాడ్ సంగ్మాకు అత్యంత సన్నిహితుడిగా భావించే పార్టీ అధ్యక్షుడు మెట్‌బా లింగ్డోపై పలువురు శాసనసభ్యులు అసంతృప్తిగా ఉన్నారనే ఆరోపణలూ ఉన్నాయి. అంతేకాకుండా యూడీపీ ఎమ్మెల్యేలు, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు మధ్య ఇటీవల జరిగిన భేటీతో ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరినట్లైంది. కానీ విదేశీ విరాళాల నియంత్రణ చట్టం, ఇతర అంశాలకు సంబంధించిన అంశాలపైనే చర్చ జరిగిందని యూడీపీ తెలిపింది. కాగా.. ప్రస్తుతం బీజేపీ లాగే యూడీపీ కూడా అధికార ఎన్‌పీపీ నేతృత్వంలోని కూటమిలో భాగం. 60 మంది శాసనసభ్యులున్న అసెంబ్లీలో యూడీపీకి 12 మంది, బీజేపీకి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒకవేళ కనీసం 8 మంది శాసనసభ్యులు ఫిరాయిస్తే, మూడింట రెండొంతుల మెజారిటీని సాధిస్తారు కాబట్టి ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అధిగమించే అవకాశముంది. అప్పుడు బీజేపీ బలం రెండంకెల సంఖ్యకు చేరుతుంది. ఇదే జరిగితే.. బీజేపీకి మంత్రి పదవుల్లో అధిక వాటా ఇవ్వాలనే డిమాండ్లు కూడా వినిపిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.


మీడియా టుడే
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
హైదరాబాద్, సోమవారం 6 అక్టోబర్ 2025 మన మీడియా - మన సమాజం



# "50,565 ఎకరాలు మరియు లక్ష ఇళ్లు ప్రొహిబిటెడ్ లిస్టులో ఉన్నాయా?

### అయితే పూర్తి జాబితాను బహిర్గతం చేయండి"

### ప్రజలకు నిజం తెలుసుకునే హక్కు ఉంది - వి. రవికృష్ణ న్యాయవాది



| Village-wise totals | | | |
|---|---|---|---|
| Mandal | Village | Agriculture | Non-Agriculture / Plots |
| Ameenpur | Ameenpur | 365,952.40 sq yd (75.6100 ac) | — |
| Ameenpur | Ilaapur / Ilapur | 541,813.80 sq yd (111.9450 ac) | — |
| Ameenpur | Kistareddypet | 40,982.70 sq yd (8.4675 ac) | 130,631.60 sq yd (26.9900 ac) |
| Ameenpur | Patelguda | 323,070.00 sq yd (66.7500 ac) | — |
| Ameenpur | Sultanpur | 1,138,731.00 sq yd (235.2750 ac) | 30,358.90 sq yd (6.2725 ac) |
| Ameenpur | Wadakpally | 157,953.40 sq yd (32.6350 ac) | 2,226.40 sq yd (0.4600 ac) |
| Ameenpur Total | | 2,568,503.30 sq yd (530.6825 ac) | 163,216.90 sq yd (33.7225 ac) |
| Patancheru | Bachuguda | 261,432.60 sq yd (54.0150 ac) | 532.40 sq yd (0.1100 ac) |
| Patancheru | Bhanur | 129,554.70 sq yd (26.7675 ac) | 1,108,747.20 sq yd (229.0800 ac) |
| Patancheru | Chinnakanjerla | 1,212,807.20 sq yd (250.5800 ac) | — |
| Patancheru | Chitkul | 111,828.20 sq yd (23.1050 ac) | 48,400.00 sq yd (10.0000 ac) |
| Patancheru | Indresham | 310,142.36 sq yd (64.0790 ac) | 18,827.60 sq yd (3.8900 ac) |
| Patancheru | Inole | 880,928.40 sq yd (182.0100 ac) | 6,340.40 sq yd (1.3100 ac) |
| Patancheru | Kardanur | 118,580.00 sq yd (24.5000 ac) | 47,528.80 sq yd (9.8200 ac) |
| Patancheru | Kyasaram | 83,381.10 sq yd (17.2275 ac) | 1,561,722.80 sq yd (322.6700 ac) |
| Patancheru | Lakdaram | 605,859.10 sq yd (125.1775 ac) | 895.40 sq yd (0.1850 ac) |
| Patancheru | Nandigama | 27,200.80 sq yd (5.6200 ac) | — |
| Patancheru | Nandigaon | 303,056.60 sq yd (62.6150 ac) | 13,406.80 sq yd (2.7700 ac) |
| Patancheru | Patighanpur | 399,977.60 sq yd (82.6400 ac) | 57,596.00 sq yd (11.9000 ac) |
| Patancheru | Peddakanjerla / | 179,564.00 sq yd (37.1000 ac) | 74,632.80 sq yd (15.4200 ac) |
| Patancheru | Pocharam | 119,886.80 sq yd (24.7700 ac) | 20,231.20 sq yd (4.1800 ac) |
| Patancheru | Rudraram | 584,575.20 sq yd (120.7800 ac) | 137,068.80 sq yd (28.3200 ac) |
| Patancheru Total | | 5,328,774.66 sq yd (1,100.9865 ac) | 3,095,930.20 sq yd (639.6550 ac) |

| Final totals | | |
|---|---|---|
| Classification | Extent (Acres) | Extent (Sq. Yards) |
| Agriculture | 1,631.6690 ac | 7,897,277.96 sq yd |
| Non-Agriculture / Plots | 673.3775 ac | 3,259,147.10 sq yd |
| GRAND TOTAL | 2,305.0465 ac | 11,156,425.06 sq yd |

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 30:** మాజీ మంత్రి టి. హరీశ్‌రావు మరియు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఇటీవల సుమారు 50,565 ఎకరాల వ్యవసాయ భూములు, దాదాపు లక్ష ఇళ్లు సెక్షన్ 22–ఎ ప్రొహిబిటెడ్ లిస్టులో చిక్కుకున్నాయని ఆరోపిస్తూ, వాటిని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేసినట్లు వెల్లడైంది. సమస్య పరిష్కారం కాకపోతే సంగారెడ్డి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని కూడా హెచ్చరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అసలు ప్రభుత్వ రికార్డులు ఏమి చెబుతున్నాయో ప్రజలకు తెలియ జేయాల్సిన అవసరం ఉంది. నేను అమీన్‌పూర్ మరియు పటాన్‌చెరు మండలాలకు సంబంధించిన సమీకృత ప్రొహిబిటెడ్ ప్రాపర్టీస్ రికార్డులను సర్వే నంబర్ వారీగా పరిశీలించాను.

ఆ రికార్డుల ప్రకారం:



**అమీన్‌పూర్ మరియు పటాన్‌చెరు మండలాలు**

(1): వ్యవసాయ భూములు: 1,631.6690 ఎకరాలు. (2): వ్యవసాయేతర భూములు / ప్లాట్లు: 673.3775 ఎకరాలు. (3): మొత్తం: 2,305.0465 ఎకరాలు. అంటే మొత్తం విస్తీర్ణం సుమారు 1,11,56,425.06 చదరపు గజాలు. అయితే ఇక్కడ మరో ముఖ్యమైన అంశాన్ని ప్రజలు గమనించాలి. ప్రొహిబిటెడ్ లిస్టులో ఉన్న ప్రతి ఆస్తిని "ప్రైవేట్ వ్యవసాయ భూమి" గా పేర్కొనడం సరైనది కాదు. రికార్డుల్లో గవర్నమెంట్ ల్యాండ్స్ , ఇరిగేషన్ --శిఖం (వాటర్ బాడీస్ ), అసైన్డ్ ల్యాండ్స్ తదితర విభిన్న వర్గీకరణలు ఉన్నాయి. అందువల్ల 50,565 ఎకరాలు వ్యవసాయ భూములే, అలాగే లక్ష ఇళ్లు ప్రొహిబిటెడ్ లిస్టులోనే ఉన్నాయి అని చెప్పిన వారు ఆ సంఖ్యలకు సంబంధించిన పూర్తి అధికారిక ఆధారాలను ప్రజల ముందుంచాలి. మా ప్రశ్న చాలా సూటిగా ఉంది: 50,565 ఎకరాలు మరియు లక్ష ఇళ్లకు సంబంధించిన పూర్తి ాబతీజవఎ-ఖఅంవ ాఱర ఎక్కడ ఉంది?.

**ఆ జాబితాను ప్రజల ముందుంచండి.**

మండలాల వారీగా...గ్రామాల వారీగా ...సర్వే నంబర్ల వారీగా ...విస్తీర్ణం వారీగా వర్గీకరణ వారీగా...పూర్తి వివరాలను బహిర్గతం చేయండి. ప్రైవేట్ వ్యక్తుల ఆస్తులు చట్టవిరుద్ధంగా ప్రొహిబిటెడ్ లిస్టులో చేర్చబడి ఉంటే, వాటిని చట్ట ప్రకారం పరిశీలించి తొలగించాల్సిందే. దానిపై ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ ప్రభుత్వ భూములు, చెరువులు/నీటి వనరులకు సంబంధించిన శిఖం భూములు, అసైన్డ్ ల్యాండ్స్ మరియు చట్టపరంగా సెక్షన్ 22–ఎ పరిధిలోకి వచ్చే ఇతర ఆస్తులను కేవలం రాజకీయ ఒత్తిడి కారణంగా తొలగించడం సాధ్యం కాదు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ రికార్డుల్లో డి నోటిఫికేషన్ / డిలేషన్ ఫ్రమ్ ప్రొహిబిషన్ కు సంబంధించిన ప్రత్యేక జాబితాలు కూడా ఉన్నాయి. కాబట్టి ఇప్పటికే డీ–నోటిఫై లేదా ప్రొహిబిషన్ నుంచి తొలగించిన ఆస్తులను ప్రస్తుత ప్రొహిబిటెడ్ లిస్టు విస్తీర్ణంలో కలిపి చూపడం కూడా సరికాదు.

**ప్రజలకు ఒకే ఒక్క విజ్ఞప్తి:**

రాజకీయ ఆరోపణలు కాదు పూర్తి రికార్డులు బయటకు రావాలి. సంఖ్యలు కాదు సర్వే వైస్ ఎవిడెన్స్ కావాలి. ఎవరి భూమి? ఏ సర్వే నెంబర్ ? ఎంత విస్తీర్ణం? ఏ క్లాసిఫికేషన్ ? ఏ చట్టం కింద ప్రొహిబిటెడ్ ? ఇవన్నీ ప్రజలకు తెలియాలి. పూర్తి జాబితాను బహిర్గతం చేయండి. ప్రజలే రికార్డులను పరిశీలించి వాస్తవాలను నిర్ణయించనివ్వండి. "రాజకీయాల కంటే వాస్తవాలకే ప్రాధాన్యత ఉండాలి." 50,565 ఎకరాలు ం లక్ష ఇళ్లకు సంబంధించిన పూర్తి సర్వే వైస్ ప్రొహిబిటెడ్ లిస్ట్ ను ప్రజల ముందుంచండి.

# సీసీ కెమెరాల నిఘాతో అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

### -పది తులాల 8 గ్రాముల బంగారం స్వాధీనం

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 30 :** ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫిబ్రవరిలో జరిగిన చోరీ కేసును పోలీసులు చేదించారు. సీసీ కెమెరాల నిఘా, పక్కా సమాచారంతో అంతరాష్ట్ర నేరస్థుడు షేక్ ఖయ్యూమ్ రఫిక్ బేగ్ 23 ను నవీపేట్ రైల్వేస్టేషన్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి చోరీ చేసిన 10 తులాల 8 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రలోని పర్భణి జిల్లా దర్గా రోడ్ ప్రాంతానికి చెందిన ఖయ్యూమ్‌పై మహారాష్ట్ర, కర్ణాటకలోని పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో దొంగతనం కేసులు ఉన్నట్లు తెలిపారు. 2023లో అతని నుంచి మహారాష్ట్రలోని కొత్వాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో నాలుగు పిస్టోళ్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వివిధ కేసుల్లో మూడేళ్లు జైలు శిక్ష అనుభవించినట్లు తెలిపారు. నందిపేట్‌లో చోరీ చేసిన బంగారాన్ని విక్రయించేందుకు నిజామాబాద్ వైపు వెళు ్తండగా నవీపేట్ రైల్వేస్టేషన్ వద్ద నిందితుడిని పట్టుకున్నట్లు చెప్పారు. విచారణలో చోరీకి పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. కేసు చేదనలో ప్రతిభ కనబరిచిన సీఐ జాన్ రెడ్డి, ఎస్ఐ వినయ్, హెచ్‌సీ నరేందర్, కానిస్టేబుళ్లు అనీల్, శ్రీనివాస్, షబ్బీర్, మహిపాల్‌ను ఉన్నతాధికారులు అభినందించారు.



# హుండీ పగులగొట్టి నగదు చోరీ

### నిందితుడిని పట్టుకున్న తానూర్ పోలీసులు




**తానూర్ ఆగస్టు 30 మీడియా టుడే ప్రతినిధి**

తానూర్ మండలం మొగిలి గ్రామంలోని మహాలక్ష్మి ఆలయంలో హుండీ పగులగొట్టి నగదు చోరీ చేసిన కేసులో నిందితుడిని తానూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల దర్యాప్తులో నిందితుడు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొగిలి గ్రామానికి చెందిన సిద్దులోళ్ల లక్ష్మణ్ (40) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి అలవాటు పడిన అతడు తన వద్ద డబ్బులు లేకపోవడంతో చోరీ చేయాలని నిర్ణయించుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 27వ తేదీ తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో గ్రామంలోని మహాలక్ష్మి ఆలయానికి వెళ్లాడు. ఆలయంలో ఎవరూ లేని సమయంలో హుండీని బలంగా లాగి తెరిచి, అందులో ఉన్న సుమారు రూ.5 వేల నగదును చోరీ చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఉదయం ఆలయానికి వచ్చిన భక్తులు హుండీ పగులగొట్టి ఉండటాన్ని గమనించి గ్రామస్తులకు సమాచారం అందించారు. అనంతరం ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లడంతో తానూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆలయం పరిసర ప్రాంతాల్లో వివరాలు సేకరించడంతో పాటు, చోరీ జరిగిన సమయంలో గ్రామంలో అనుమానాస్పదంగా సంచరించిన వ్యక్తుల గురించి గ్రామస్తులను విచారించారు. గ్రామస్తుల నుంచి సేకరించిన సమాచారం, వారి వాంగ్మూలాల ఆధారంగా లక్ష్మణ్‌పై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో అతని ఇంటికి వెళ్లిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో మహాలక్ష్మి ఆలయంలో హుండీని తెరిచి నగదు చోరీ చేసినట్లు లక్ష్మణ్ అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. చోరీ చేసిన నగదును మద్యం సేవించడానికి ఖర్చు చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు పేర్కొన్నారు. నిందితుడిని అరెస్ట్ చేసిన తానూర్ పోలీసులు కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఆలయంలో చోరీ ఘటనతో గ్రామంలో కలకలం నెలకొనగా, నిందితుడిని పోలీసులు త్వరగా గుర్తించి అరెస్ట్ చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

# అంబేద్కర్--జగ్జీవన్‌రామ్ విగ్రహాల కోసం 300 ఆదివారాల ఉద్యమం

### - 2020 నుంచి 2026 వరకు ప్రతి ఆదివారం దండ కార్యక్రమం

### - 300వ ఆదివారంతో ముగింపు.. సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు



**నాచారం, ఆగస్టు 30 (మీడియా టుడే ప్రతినిధి):**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గం నాచారం 21వ డివిజన్ ఎర్రకుంటలో మహనీయులు డా. బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఏర్పాటు లక్ష్యంగా నిర్వహిస్తున్న ఆదివారం దండ కార్యక్రమం 300వ వారానికి చేరుకుంది. గద్ద క్రాంతి కిషోర్ ఆధ్వర్యంలో 2020 నుంచి 2026 వరకు ప్రతి ఆదివారం నిరంతరాయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటు దిశగా సాగిన ఈ కార్యక్రమాన్ని 300వ ఆదివారంతో ముగించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ గద్ద క్రాంతి కిషోర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీరాములు, రామచందర్, శివ, సురేందర్, భారత్, మహేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్‌లో ఎంఆర్‌పీఎస్ యువజన కమిటీ

### - మాదిగల హక్కుల సాధనలో యువత ముందుండాలి

### - నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

**మీడియా టుడే ప్రతినిధి, మల్లాపూర్, ఆగస్టు 30:**

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో ఎంఆర్‌పీఎస్ నూతన యువజన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మణ్ ఆధ్వర్యంలో, నియోజకవర్గ ఇన్‌చార్జి కోరపాక అంజి మాదిగ నాయకత్వంలో కార్యక్రమం జరిగింది. నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి సన్మానించారు. అధ్యక్షుడిగా గొల్లూరి రవి, ఉపాధ్యక్షుడిగా బొల్లారం మనోజ్, ప్రధాన కార్యదర్శిగా చేవెళ్ల సాయి శశాంక్, సంయుక్త కార్యదర్శిగా బొల్లారం విగ్నేష్, సలహాదారుగా మదాస్ అజయ్ బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా కర్రె ఉదయ్, మద్దూరి కిరణ్, సన్నీ, సిరియాల కుమార్, శ్యామల సాయి ఎన్నికయ్యారు. మాదిగల హక్కుల సాధనతో పాటు ఎన్టీఆర్ నగర్‌లో దళితుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల రమేష్, గొల్లూరి సోములు, బొల్లారం యాదగిరి, ఏళ్ల సంతోష్ కుమార్, పన్నల మహేందర్, చింత మధు, బోడ శివ తదితరులు పాల్గొన్నారు.



# నూతన పెన్షన్లకు దరఖాస్తుల ఆహ్వానం

### -మున్సిపల్ చైర్మన్ గోనెలహరి, రఘు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 30 :**




ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో చేయూత పెన్షన్ పథకానికి అర్హులైన లబ్ధిదారులు రేపు సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకోవాలని చైర్ పర్సన్ గోనె లహరి రఘు కోరారు. చైర్ పర్సన్ గోనె లహరి రఘు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యంగా దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు, చేనేత కార్మికులు, పైలేరియా, డయాలసిస్, గీతా కార్మికుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలబడాలని ఆమె కోరారు. చేయూత పెన్షన్ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి రేపు చివరి తేదీ కావున కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ఆమె ఆకాంక్షించారు.

# పది లక్షల ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 30 :**

ఆర్మూర్ నియోజకవర్గంలోని డొంకేశ్వర్ మండలం చిన్న యానం గ్రామానికి చెందిన బొమ్మ నరేష్ ఆరోగ్యం బాగా లేనందున వాళ్లు బిజెపి నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. మేము ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాడంతో ఎమ్మెల్యే స్పందించి నరేష్ ఆరోగ్యానికి సంబంధించి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం10 లక్షల రూపాయల ఎల్ఓసి అందించడం జరిగింది. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కి నరేష్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఆపదలో ఉన్న ఎవరైనా సరే మా బిజెపి కుటుంబ సభ్యులను సంప్రదిస్తే మీ కుటుంబ సభ్యులకు మా ఎమ్మెల్యే అండగా ఉంటారని తొండకూర్ ముత్యం తెలియజేసారు.

# పాఠశాలలో 69వ స్వచ్ఛభారత్ కార్యక్రమం



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 30 :**

ఆర్మూర్ పట్టణంలోని జిరాయత్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 69వ స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్తచెదారాన్ని తొలగించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఒక గంట అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం 69వ వారానికి చేరుకుందన్నారు. ఇందులో భాగంగా పూర్వ విద్యార్థి పాల్గొని తమ పాఠశాలలో ఉన్న పిచ్చి మొక్కలను చిత్తచెదాన్ని తొలగించమన్నారు. అదే విధంగా ప్రతి వారం ఇటువంటి స్వచ్ఛ కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు అసిస్టెంట్ ఇంజనీరింగ్ గణేష్, డ్రైవింగ్ వేణు, నూకల ఆదిత్య, రిపోర్టర్ రమేష్, మహేష్ అగర్వాల్, సాయి కిరణ్, డోలి జీవన్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, అటెండర్ కోటగిరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# .మహమ్మదాపూర్ లో రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణం కోసం భూమి పూజ



**మీడియా టుడే బ్యూరో** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణం కోసం ఆదివారం వేదమంత్రోచ్ఛారణాల మధ్య భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ దుద్దెడ తిరుపతి సభ్యులు దుద్దెడ రమేష్. దుద్దెడ చంద్రం.. ఆకుల రాజయ్య. మార్క శ్రీకాంత్. కొయ్యడ కొమురయ్య. దుద్దెడ కొండయ్య పెద్ద దుద్దెడ కొండయ్య చిన్న కొయ్యడ తిరుపతి కొయ్యడ రమేష్ కొయ్యడ శ్రీనివాస్ ఆకుల వెంకటస్వామి ఆకుల పృథ్వీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దుద్దెడ శ్రీనాథ్ గౌడ్ జెట్టి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

## పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**బోనాల పండుగకు పోటెత్తిన భక్తుల్లు**

**మొక్కులు చెల్లించుకున్న భక్తజనం**



**ఏటూరునాగారం, ఆగస్టు 30 (మీడియా టుడే):**
ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపురం పోచమ్మ తల్లి ఆలయంలో బోనాల పండుగ సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సెలవు రోజు కావడంతో ఉదయం నుంచే ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.తెలంగాణ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను పాటిస్తూ అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించి భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలను అందంగా అలంకరించి పోచమ్మ తల్లికి సమర్పించారు.'తల్లి.. మా పంటలు బాగా పండాలి.. మా పిల్లలను చల్లగా చూడాలి.. మా కుటుంబాలను, మా ఊరిని సుఖసంతోషాలతో కాపాడాలి' అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ముఖ్యంగా రైతులు వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రత్యేకంగా ప్రార్థించారు.ఆదివారం సెలవు రోజు కావడంతో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, మహిళలు, చిన్నారులు కుటుంబ సమేతంగా ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. పాఠశాలలకు సెలవు కావడంతో పిల్లలు సైతం పెద్ద సంఖ్యలో ఆలయానికి రావడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.బోనాల పండుగ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాలకు ప్రధాన పూజారి బల్ల భద్రయ్య గారు కర్తగా వ్యవహరించారు. ఆయన ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ప్రసాదం అందజేశారు.పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తులు ఆకాంక్షించారు.


## ఐనోల్ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మార్నింగ్ వాక్

**ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 30):**
నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని అయినోల్ గ్రామంలో ఆదివారం ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం గ్రామంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న విద్య, వసతులు, భోజనం, ఇతర సౌకర్యాలపై పాఠశాల సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను కూడా తెలుసుకున్నారు.ప్రతి మండల కేంద్రం , గ్రామంలో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి వాటిపై తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడి ఎంపికపై కసరత్తు



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగస్టు 30 న్యూ**
: రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి ఎంపికపై మహేశ్వరం నియోజకవర్గంలో నాయకుల సలహాలు, సూచనలు సేకరించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ కార్యదర్శి పి.వి. మోహన్ హాజరై నియోజకవర్గ నాయకులతో సమావేశమై అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఏఐసీసీ కార్యదర్శి పి.వి. మోహన్‌కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అబ్జర్వర్ వెంకట శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడి ఎంపికలో పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా చర్చించారు.

# ఆపదలో అండగా.. స్నేహానికి అసలైన అర్థం

**- అనారోగ్యంతో ఇబ్బందుల్లో ఉన్న మధుసూదన్ రెడ్డి కుటుంబానికి ఎస్ఎస్సీ బ్యాచ్ మిత్రులు**




**గీసుకొండ, ఆగస్టు 30,మీడియా టుడే**
కలిసి చదువుకున్న రోజులు ముగిసి దశాబ్దాలు గడిచినా స్నేహబంధం మాత్రం చెదరలేదని గీసుకొండకు చెందిన 1996--97 ఎస్ఎస్సీ బ్యాచ్ మిత్రులు నిరూపించారు. అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ సహచరుడు వటుకుల మధుసూదన్ రెడ్డి పరిస్థితిని తెలుసుకున్న మిత్రులు ఆయన కుటుంబానికి అండగా నిలిచారు.మధుసూదన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మిత్రులు ఆయన ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.భార్యా పిల్లలతో మాట్లాడి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తమ వంతు ఆర్థిక సహాయం అందించడంతో పాటు నిత్యావసర సరుకులను ఇచ్చి కుటుంబానికి చేయూతనిచ్చారు.అనారోగ్యం కారణంగా ఎలాంటి ఆందోళన చెందవద్దని,ఎటువంటి ఇబ్బంది ఎదురైనా వెంటనే తమకు తెలియజేయాలని మిత్రులు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.మధుసూదన్ కుటుంబం ఒంటరిది కాదు,మేమంతా మీ వెంటే ఉన్నా మంటూ వారికి మనోధైర్యం కల్పించారు.ఆర్థిక సాయం అందించడానికే పరిమితం కాకుండా,కష్టంలో ఉన్న కుటుంబాన్ని పలకరించి ధైర్యం చెప్పడం ద్వారా మిత్రులు నిజమైన స్నేహబంధాన్ని చాటి చెప్పారు.కలిసి చదువుకున్న స్నేహితుడి కోసం సంవత్సరాలు గడిచినా ఒక్కటైన 1996--97 ఎస్ఎస్సీ బ్యాచ్ మిత్రుల ఈ చొరవ పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. ఆపదలో ఉన్నవారికి తమకు చేతనైనంత చేయూతనివ్వాలనే మానవీయ సందేశాన్ని అందిస్తూ, స్నేహం అంటే మాటల్లో కాదు..కష్టకాలంలో అండగా నిలవడంలో ఉందని ఈ మిత్ర బృందం తమ ఆచరణతో చాటి చెప్పింది.

# ఈరోజు మనం మరో మంచి అధికారిణి, ఐఏఎస్ దివ్య మిట్టల్‌ను కోల్పోయాము

**ఆమె రాజీనామా చేశారు**





**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 30:**
ఉత్తర ప్రదేశ్ కేడర్‌కు చెందిన 2013 బ్యాచ్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఐఏఎస్ అధికారిణి దివ్య మిట్టల్.ఐఐటీ ××u ఢిల్లీ నుండి బి.టెక్ మరియు ఐఐఎమ్ ××వీ బెంగళూరు నుండి మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా చేశారు.దివ్య మిట్టల్ ఉత్తరప్రదేశ్‌లో కీలకమైన పరిపాలనా పదవులను నిర్వహించారు. ఇందులో డియోరియా, మీర్జాపూర్ మరియు సంత్ కబీర్ నగర్ జిల్లాల్లో డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ హోదాలు కూడా ఉన్నాయి.ఆమె మొదట లండన్‌లో ఆర్థిక రంగానికి సంబంధించిన ఉద్యోగం చేశారు. విదేశాలలో వృత్తిపరంగా విజయం సాధించినప్పటికీ, దివ్య మిట్టల్ భారతదేశానికి తిరిగి వచ్చి దేశం కోసం ఏదైనా చేయాలని భావించారు.చివరికి ఆమె లండన్‌లోని ఉద్యోగాన్ని వదిలి భారతదేశానికి తిరిగి వచ్చారు. ఆ తర్వాత, క్షేత్రస్థాయిలో సేవ చేయడానికి ఆమె ఖూాజ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు.యూపీలోని ఒక గ్రామంలో ప్రజలు 75 ఏళ్లుగా ట్యాంకర్ల నీటిపై ఆధారపడి జీవించిన ఉదంతం అందరికీ తెలిసిందే.అక్కడి ప్రజలు,గ్రామస్థులు ఎంపీని, ఎమ్మెల్యేను ఎన్నోసార్లు వేడుకున్నా ఏమీ జరగలేదు.ఆ తర్వాత ఐఏఎస్ అధికారిణి దివ్య మిట్టల్ ఆ గ్రామానికి కుళాయి నీళ్లు తెచ్చారు. కానీ, నీటి ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యేను ఆహ్వానించలేదనే కారణంతో ఆమెను బదిలీ చేశారు. ఆ తర్వాత, గ్రామానికి నీటిని సరఫరా చేసే పైప్‌లైన్‌ను కొంతమంది దుండగులు ధ్వంసం చేశారు.నిజాయితీ గల అధికారులను శిక్షించడానికే మన వ్యవస్థ రూపొందించబడినట్లు అనిపిస్తుంది.భారత ప్రజలకు సేవ చేయడానికి ఆమె తన లండన్ ఉద్యోగాన్ని వదులుకున్నారు. కానీ ఈరోజు రాజీనామా చేశారు.ఆమె రాజీనామాకు కారణం ఎవరు? కానీ ఆమె నిజాయితీ కూడా ఒక ముఖ్య పాత్ర పోషించింది అని ప్రజలు అనుకుంటున్నారు.దివ్య మిట్టల్ తన ట్విట్టర్ అకౌంట్ ద్వారా ప్రజలకు ఇచ్చిన సందేశం ఈ రోజు, నా కళ్లు కృతజ్ఞతా భావంతో తడిసిపోయాయి. ఒక దృశ్యం నా మనసులో చెరగని ముద్ర వేసింది: లహూరియా దాహ్ కొండ ప్రాంతానికి చెందిన ఆ వృద్ధ తల్లి, తన గ్రామానికి నీరు మొదటిసారిగా చేరడాన్ని చూసి ఏమీ మాట్లాడలేదు---కేవలం వణుకుతున్న చేతులతో నా తలను తాకి నన్ను ఆశీర్వదించింది. నేను ఈ రోజు నా అధికారిక పదవి నుండి దిగి ఉండవచ్చు, కానీ ఆ స్పర్శ నన్ను ఎప్పటికీ వీడిపోదు; అలాగే, ఈ దేశపు నేల నాకు ప్రసాదించిన ఆ కల కూడా నా నుండి చెరిగిపోదు.నేను ఎంతో కృషి చేసే అవకాశాన్ని పొందాను మరియు ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. సరైన దాని కోసం నిలబడటం అనేది కేవలం ఒక ఎంపిక మాత్రమే కాదు, అది ఒక బాధ్యత అని డియోరియా నాకు నేర్పింది. 'అసాధ్యం' అనేది ఒక వాస్తవం కాదని, అది కేవలం ఒక అభిప్రాయం మాత్రమేనని మీర్జాపూర్ నాకు బోధించింది. ఇక వింధ్యవాసిని అమ్మవారి సన్నిధిలో కూర్చున్నప్పుడు, నిజమైన శక్తి అనేది అధికార పదవి నుండి కాకుండా, అమ్మవారి అనుగ్రహం మరియు ప్రజల విశ్వాసం నుండే లభిస్తుందని నేను తెలుసుకున్నాను. అన్నిటికంటే గొప్ప పాఠం ఏమిటంటే---నా కోసం నేను కన్న కలలు అప్పటికే సాకారమయ్యాయి; ఇక ఇప్పుడు, నా ప్రజల కోసం నేను కన్న కలలను నిజం చేసుకుంటూ జీవించాల్సిన సమయం ఆసన్నమైంది. తమ భూమిపై హక్కులను మొట్టమొదటిసారిగా పొందిన కుటుంబాల కళ్ళలో ఈ జీవితానికి సంబంధించిన నిజమైన తృప్తిని నేను చూశాను.గౌరవప్రదమైన జీవితాన్ని గడిపే అవకాశం పొందిన దివ్యాంగుడితోనూ, తన పొలాలకు నీటి సౌకర్యం సమకూరిన రైతుతోనూ కలిసి నడుస్తున్నప్పుడు నేను ఒక విషయాన్ని గ్రహించాను: ప్రతి ప్రభుత్వ ఫైలు వెనుక ఒక మనిషి ఉంటాడు---వారి గౌరవాన్ని కాపాడటమే నిజమైన న్యాయం.నేను ఏదో ఇవ్వడానికి వచ్చానని అనుకోవడం నా అవివేకం. నిజానికి, అత్యధికంగా పొందింది నేనే; ఆ రుణభారం అంతకంతకూ పెరుగుతూనే వచ్చింది. నా సంతోషాన్ని చూసి నాకంటే ఎక్కువగా ఇతరులే ఆనందించారు. నేను అలసిపోయినట్లు లేదా కృంగిపోయినట్లు అనిపించినప్పుడు కూడా, వారు నాపై అచంచలమైన నమ్మకాన్ని ఉంచారు. ఆ నమ్మకమే నాకు ముందుకు సాగే ధైర్యాన్ని ఇచ్చింది. నాకు లభించిన అపారమైన ప్రేమ, గౌరవం మరియు 'ఇది నా కుటుంబం' అనే భావన నా హృదయాన్ని పూర్తిగా నింపేశాయి. నాతో అడుగడుగునా అండగా నిలిచి, స్థిరంగా సహకరించిన నా సహచరులు, అధికారులు మరియు సిబ్బందికి దీనికి సంబంధించిన గొప్ప గుర్తింపు దక్కుతుంది.

## బడ్లవు జరూరి హై మార్పు కావాలి అంటూ

# చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలి వెళ్లిన సిపిఐ నేతలు

**నాగర్కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్ఎండీ ఫయాజ్ వెల్లడి.**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 30):**
దేశంలో అమలవుతున్న ప్రజాస్వామిక విధానాలను ప్రతిఘటిస్తూ ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ కోసం సిపిఐ ఇచ్చిన పిలుపురి మార్పు కావాలి అని దేశవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించిన సిపిఐ సెప్టెంబర్ 1వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమానికి ఈ పిలుపుమేరకు నాగర్ కర్నూల్ జిల్లా నుండి వందలాదిమంది పార్టీ నాయకులు కార్యకర్తలు చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలి వెళ్తున్నారని సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి తెలియజేశారు. హైదరాబాద్ లోని నాంపల్లి స్టేషన్ నుండి తెలంగాణ ఎక్స్ప్రెస్ మరియు ఇతర మార్గాల ద్వారా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ఢిల్లీ నగరానికి తరలి వెళ్తున్నాయని ఆయన తెలియజేశారు. 2014 తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజాస్వామిక విధానాలు దేశ ఆర్థిక విధానాలు దేశాన్ని దేశ ఆర్థిక స్థితిని ఓ అరా శతాబ్దం వెనక్కి నెట్టేసాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కులం పేరుతో, మతం పేరుతో,ప్రాంతం పేరుతో, విద్వేషాలే తప్ప మోడీ 12 సంవత్సరాల పరిపాలల్లో సాధించింది ఏమీ లేదని ఈ సందర్భంగా వారు వివరించారు. మోడీ పాలన చాలు జరూరి మార్పు కావాలి అంటూ ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో లక్షలాది మందితో సిపిఐ భారీ నిరసన సభ నిర్వహించబోతుందని వారు తెలియజేశారు.సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా తోపాటు జాతీయ కార్యదర్శివర్గ సభ్యులందరూ ఈ సభలో పాల్గొని దేశ పరిస్థితులను ప్రజలకు వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బండి లక్ష్మీపతి, బిజా శ్రీనివాసులు, తుమ్మల శివుడు, వి రవీందర్, మల్లయ్య, టి కిరణ్ కుమార్, డి అంజనేయులు, జె రమేష్, కె వెంకటమ్మ, ప్రేమ్ కుమార్ తదితరులు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

# డీసీసీ అధ్యక్షుడి ఎంపికకు 'సంఘటన్ సృజన్ అభియాన్'

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి )ఆగష్టు 30 న్యూస్**
రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా ఏఐసీసీ సూచనల మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ (ూూాూ) కార్యక్రమాన్ని శనివారం ఇబ్రహీంపట్నంలోని హార్మొనీ కోర్టుయార్డ్ రిసార్ట్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించారు.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్, కర్ణాటక ఎమ్మెల్సీ, ఏఐసీసీ కార్యదర్శి పి.వి. మోహన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వం, ఆలోచనలు, మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే సంఘటన్ సృజన్ అభియాన్ లక్ష్యమని పి.వి. మోహన్ తెలిపారు.పార్టీ కోసం నిరంతరం పనిచేసే నాయకత్వం, ప్రజాసేవలో నైతికత, కాంగ్రెస్ సిద్ధాంతాలపై స్పష్టమైన లక్ష్యం, ఎన్నికలు మరియు సంస్థాగత నిర్మాణంపై సమర్థవంతమైన వ్యూహంతో పార్టీని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసి, ప్రజలతో నిరంతరం అనుసంధానమయ్యేలా పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.డీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపికలో క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తామని పి.వి. మోహన్ పేర్కొన్నారు. పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తూ, అందరినీ కలుపుకుని పనిచేసే, కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే నాయకత్వాన్ని పారదర్శక విధానంలో ఎంపిక చేస్తామని తెలిపారు.సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి, టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ పటేల్ రమేష్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.డీసీసీ అధ్యక్ష పదవికి పోటీలో ఉన్న అభ్యర్థులు సమావేశానికి హాజరై




పార్టీ అభివృద్ధికి సంబంధించిన తమ అభిప్రాయాలు, సూచనలను వెల్లడించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడిస్తాం

- 22A తొలగించేదాకా అక్కడే వంటావార్పు: హరీశ్ రావు హెచ్చరిక
- పటాన్ చెరువులోనే లక్ష ఇళ్లు, 50 వేల ఎకరాలు 22Aలో పెట్టడం దారుణం.
- ఒక్క పటాన్ చెరువులోనే 50 వేల ఎకరాలు, లక్ష ఇండ్లను 22A లో
- ఎట్టి పేద, మధ్యతరగతి ప్రజల కష్టార్జితాన్ని రేవంత్ ప్రభుత్వం కబ్జా చేస్తోంది.
- రేవంత్ రెడ్డి, పొంగులేటి ఆస్తులు మాత్రం రాత్రికి రాత్రే జాబితా నుంచి ఎలా తీశారు? -
- అప్లికేషన్ లేకుండా ముఖ్యమంత్రి, మంత్రి ఆస్తులు ఎలా తొలగించారు.
- ఆస్తులు 22ఏలో పెట్టి, 30-40 ఏళ్లుగా ఉంటున్న వారిని కబ్జాదారులు అంటారా
- 98% జాబితా నుంచి తీశామని బొంకులేటి మళ్లీ బొంకుతున్నారు.
- రేవంత్ రెడ్డికి సంబంధం లేకపోతే పొంగులేటిని వెంటనే బర్తరఫ్ చేయాలి.
- వారం రోజుల్లో 22ఏ సమస్య పరిష్కరించకపోతే సంగారెడ్డి కలెక్టరేట్ ముట్టడి
- రెవెన్యూ మంత్రి పొంగులేటి కాదు.. ఆయన ప్రజలను లూటీ చేసే 'పొంగులూటి'
- 98% జాబితా నుంచి తీశామని ఆ 'బొంకులేటి' మళ్లీ బొంకుతున్నారు.
- ఈ 22ఏ దందాతో రేవంత్ రెడ్డికి సంబంధం లేకపోతే
- మంత్రి పొంగులేటిని వెంటనే బర్తరఫ్ చేయాలి.




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 30 :** పటాన్ చెరువు నియోజకవర్గ పరిధిలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం సాయంత్రం జరిగిన 22ఏ భూముల బాధితుల సమావేశానికి బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, 22ఏ బాధిత కుటుంబాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమావేశంలో బాధితులు తమ ఆవేదనను హరీశ్ రావు దృష్టికి తీసుకువచ్చారు. దశాబ్దాలుగా ఉంటున్న ఇళ్లను కూలగొడుతున్నారని, రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయని, లంచాలు ఇవ్వాలని ఎమ్మార్వోలు బెదిరిస్తున్నారని వాపోయారు. సింఫోని కాలనీ, శ్రీనగర్ కాలనీ తదితర ప్రాంతాలకు చెందిన బాధితుల కన్నీటి గోసను విన్న హరీశ్ రావు.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటిల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ మా మీద వ్యక్తిగతంగా ఎన్ని కుట్రలు చేసినా, అక్రమ కేసులు పెట్టినా ప్రజల కోసం పోరాడే శక్తిని భగవంతుడు మాకు ఇచ్చాడు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇవే దౌర్జన్యాలు చూశాం. అయినా కేసీఆర్ గారి నాయకత్వంలో పోరాడి తెలంగాణ సాధించుకున్నాం. ఈరోజు 22ఏ బాధితుల కన్నీళ్లు చూస్తుంటే ఈ రాష్ట్రంలో ఏం జరుగుతుందో అర్థమవుతోంది. పిచ్చోడి చేతిలో రాయిలాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన తయారైంది. 1980లో లేఅవుట్ చేసి, 46 ఏళ్లుగా కాలనీల్లో ఇళ్లు కట్టుకుని నివసిస్తుంటే.. ఇప్పుడు వాటిని నిషేధిత జాబితాలో పెట్టి పిల్లల పెళ్లిళ్లు, చదువులు ఆపేస్తున్నారు. బ్యాంక్ లోన్లు రాకుండా చేస్తున్నారు. ఇల్లంటే ఒక మనిషి జీవితకాల కల. పైసా పైసా కూడబెట్టుకుని ఇల్లు కట్టుకుంటే, రాత్రికి రాత్రి నిషేధిత జాబితాలో పెట్టి మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. హుడా పర్మిషన్లు, మున్సిపల్ పర్మిషన్లు, కరెంట్, నల్లా కనెక్షన్లు ఇచ్చి.. ప్రాపర్టీ టాక్స్‌లు వసూలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు మీ ఆస్తులు 22ఏలో ఉన్నాయని ఇళ్లను కూల్చేయడం దుర్మార్గం. ఒక ఎమ్మార్వో ఏకంగా రెండు కోట్ల రూపాయలు లంచం అడిగాడని, హైకోర్టు అక్షింతలు వేసినా పట్టించుకోకుండా ఇల్లు కూలగొట్టి తనను రోడ్డున పడేశారని ఇక్కడ ఓ బాధితుడు కన్నీరుమున్నీరుగా చెబుతుంటే ముఖ్యమంత్రికి చీమ కుట్టినట్లైనా లేదా? రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతిలో రాష్ట్రాన్ని పెట్టి రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి చోద్యం చూస్తున్నారా? రేవంత్ పాలనలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ఏమాత్రం రక్షణ లేదు. ఒక్క పటాన్ చెరు నియోజకవర్గంలోనే అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇండివిడ్యువల్ ఇళ్లు కలిపి దాదాపు లక్ష ఇండ్లను 22ఏ జాబితాలో పెట్టారు. గుమ్మడిదలలో 12,432 ఎకరాలు, అమీన్‌పూర్‌లో 3,200 ఎకరాలు, రామచంద్రాపురంలో 8,300 ఎకరాలు, పటాన్ చెరువులో 12,300 ఎకరాలు, జిన్నారంలో 13,900 ఎకరాలు.. ఇలా మొత్తం ఐదు మండలాల్లో కలిపి 50,565 ఎకరాల ప్రజల భూములను నిషేధిత జాబితాలో పెట్టారు. పటాన్ చెరువు అంటేనే మధ్యతరగతి, పేద ప్రజలు, చిరుద్యోగులు ఉండే ప్రాంతం. ఏ పాపం తెలియని వీరి మీద కాంగ్రెస్ ఎందుకు ఇంత కక్ష సాధింపులకు పాల్పడుతోంది? భూములు నిషేధిత జాబితాలో పెడితే వాళ్లకు రైతుబంధు రాదు, రైతు బీమా రాదు, పంట అమ్ముకుంటే కనీస మద్దతు ధర కూడా రాదు. ఈ దుర్మార్గం కేవలం పటాన్ చెరువుకే పరిమితం కాలేదు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కుత్బుల్లాపూర్, మలక్ పేట, ఉప్పల్.. ఇలా హైదరాబాద్ చుట్టుపక్కల ఏ ప్రాంతానికి వెళ్లినా లక్షల ఆస్తులను 22ఏ లో పెట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఇల్లు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లు కూడా 22ఏ నిషేధిత జాబితాలోనే పడ్డాయి. ఆ విషయం నేను బయటపెట్టగానే, ఎలాంటి అప్లికేషన్ లేకుండా, రాత్రికి రాత్రే వాళ్ళ ఇళ్లను జాబితా నుంచి ఎలా తొలగించారు? మీకు అధికార బలంతో ఆస్తులను కాపాడుకునే ప్రత్యేక చట్టం ఉందా? అప్లికేషన్ పెట్టకుండా మీ ఆస్తులను ఎలా తీశారో.. అదే విధంగా లక్షలాది మంది సామాన్యుల ఆస్తులను ఎందుకు 22ఏ నుంచి తీయడం లేదో రేవంత్ రెడ్డి, పొంగులేటి సమాధానం చెప్పాలి. మీ తప్పులను సరిదిద్దుకుని ప్రజలను క్షమాపణ అడగాల్సింది పోయి.. బాధితులను, 30 ఏళ్లుగా నివసిస్తున్న వారిని ముఖ్యమంత్రి కబ్జాదారులు అనడం ఆయన అహంకారానికి నిదర్శనం.రెవెన్యూ మంత్రి పొంగులేటి కాదు.. ఆయన ప్రజలను లూటీ చేసే పొంగులూటి.98 శాతం 22ఏ సమస్యను పరిష్కరించామని మొన్న ఆయన బొంకుతూ చెప్పుకొచ్చారు. 98 శాతం జాబితా నుంచి తీసేసినట్లయితే ఒక్క పటాన్ చెరువులోనే ఇంకా 50,000 ఎకరాలు, లక్షల ఇళ్లు నిషేధిత జాబితాలో ఎందుకున్నాయ్ మిస్టర్ బొంకులేటి. తప్పు మంత్రి పొంగులేటి చేసి, శిక్ష ప్రజలు ఎందుకు అనుభవించాలి.. రేవంత్ రెడ్డి గారూ, ఈ 22ఏ దందాలో మీకు సంబంధం లేకపోతే వెంటనే పొంగులేటిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి. ఒకవేళ అధికారులే పొరపాటు చేశారనుకుంటే వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. నీ అత్యాశే రేపటి నీ దుఃఖానికి కారణమవుతుంది పొంగులేటి గారూ రాసి పెట్టుకోండి. అమీన్‌పూర్‌కు తాగునీరు రావడం లేదని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అడగ్గానే, బ్యాంకులో డబ్బులు కట్టి పైప్‌లైన్ వేయించి ఇంటింటికీ నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ గారిది. ఐటీఐ కావాలన్నా, పాలిటెక్నిక్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కావాలన్నా మంజూరు చేశాం. జీవో 58, 59 కింద ఒక్క పటాన్ చెరువులోనే 9 వేల మందికి పైగా పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి, రూపాయి ఖర్చు లేకుండా వాళ్లను ఓనర్లను చేసిన పాలకుడు కేసీఆర్. సూర్యుడి చుట్టూ భూమి తిరిగినట్లు, రేవంత్ రెడ్డి కేవలం భూముల చుట్టూనే తిరుగుతాడు. కేసీఆర్ పేదలకు ఇండ్ల స్థలాలు ఇస్తే, రేవంత్ రెడ్డి వాళ్ల ఇళ్లను కూలగొట్టి రోడ్డున పడేస్తున్నాడు. పటాన్ చెరు నియోజకవర్గ ప్రజల పక్షాన సంగారెడ్డి కలెక్టర్‌ను హెచ్చరిస్తున్నాను. వారం రోజుల లోపల స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గారు 50 వేల ఎకరాల నిషేధిత జాబితాను మీకు పంపిస్తారు. వారం రోజుల్లోగా ఆ భూములను, ఇళ్లను 22ఏ నుంచి బేషరతుగా తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే 50 వేల ఎకరాల రైతులు, లక్షల ఇండ్ల వాసులను కలుపుకుని, ఎమ్మెల్యే, నాయకులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం. వంటావార్పు చేసి, నిషేధిత జాబితా నుంచి ఆస్తులను తొలగించేదాకా అక్కడే బైఠాయిస్తామని హరీశ్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అంగన్వాడీ కొలువులకు నోటిఫికేషన్

**జిల్లా సంక్షేమ అధికారి శాంతి శ్రీ**


**మహిళా అభ్యర్థులకు ఉద్యోగ అవకాశం**



**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 30 (మీడియా టుడే)** రంగారెడ్డి జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో జిల్లాలో ఖాళీగా ఉన్న 125 అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి మహిళా అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి శాంతి శ్రీ తెలిపారు.జిల్లాలో ఆమనగల్‌లో 31, చేవెళ్లలో 29, హయత్‌నగర్‌లో 3, ఇబ్రహీంపట్నంలో 21, మహేశ్వరంలో 10, శేరిలింగంపల్లిలో 5, షాద్‌నగర్‌లో 26 అంగన్వాడీ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మొత్తం 125 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు.అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 10వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హతలు, నియమ నిబంధనలు, ఇతర వివరాలను https://www.wdcw.tg.nic.in వెబ్‌సైట్లో పరిశీలించుకోవాలని సూచించారు. అభ్యర్థులు వెబ్‌సైట్ ద్వారా మాత్రమే దరఖాస్తు సమర్పించాలని శాంతి శ్రీ తెలిపారు.


## షేక్ హాజీ బాబామహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు

**మహమ్మద్ మహబూబ్ జానీ కుమార్తె వివాహానికి హాజరైన మహమ్మద్ అబ్దుల్ జావీద్**



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగష్టు 30 న్యూస్**
మహేశ్వరం నియోజకవర్గ కేంద్రానికి చెందిన మహమ్మద్ మహబూబ్ జానీ కుమార్తె వివాహ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకకు మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ జావీద్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పెళ్లి కుమారుడు షేక్ అబ్దుల్ హన్నాన్కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ పెద్దలు మొహమ్మద్ ఇర్ఫాన్ ఖాన్, మొహమ్మద్ ఇలియాజ్, మొహమ్మద్ సమీయుద్దీన్, మొహమ్మద్ ముస్తఫా అలీ తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.--- షేక్ హాజీ బాబామహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 30: రామన్నపేట,ప్రతినిధి** రామన్నపేట మండలం తుమ్మలగూడెం గ్రామ వాస్తవ్యులు మల్లం శ్యామల మల్లయ్య గౌడ్ కుమారుడు మధు గౌడ్ వైష్ణవిల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్,జిల్లా కాంగ్రెస్ నాయకులు గోదాసు శ్రీమన్నారాయణ, కె.వి.సుధాకర్ రాజు, గుండాల నరసింహ,గోపు బాలరాజు యాదవ్, సింగర బోయిన కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

## బుద్ధుని బోధనలు అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం

**- బుద్ధుని బోధనలు, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి: బంతే బుద్ధ ఘోష్ తెరో**



**భైంసా ఆగస్టు 30 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
భైంసా పట్టణంలోని బుద్ధ విహార్‌లో భైంసా బుద్ధ విహార్ టీం ఆధ్వర్యంలో బుద్ధ వందన కార్యక్ర్ మాన్ని బౌద్ధ సంప్రదాయాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధ విహార్‌లోని బుద్ధ మూర్తికి బంతే బుద్ధ ఘోష్ తెరో ప్రత్యేకంగా బుద్ధ వందనలు నిర్వహించారు. కార్యక్రమానికి బుద్ధ విహార్‌కు వచ్చిన (ఉపసిక ఉపాసికలు) బౌద్ధులు పాల్గొని బుద్ధుని బోధనలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా బుద్ధ విహార్‌కు వచ్చిన వారికి సాంగే ప్రజ్ఞా ప్రకాష్ ఆధ్వర్యంలో ఖీర్ దాన్ (ప్రసాదం) అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు బుద్ధుని బోధనలు, సమానత్వం, శాంతి, కరుణ, ప్రజ్ఞ వంటి విలువలను గుర్తు చేసుకున్నారు.అనంతరం బంతే బుద్ధ ఘోష్ తెరో మాట్లాడుతూ.. బుద్ధుడిని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను తమ ఆదర్శాలుగా చెప్పుకునే ప్రతి ఒక్కరూ బుద్ధ విహార్‌కు వచ్చి బుద్ధ వందనలు చేయాలని సూచించారు. బుద్ధుని బోధనలు కేవలం మాటలకే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలోకి రావాలని అన్నారు.ప్రతి ఒక్కరూ ప్రజ్ఞ, శీల, కరుణ అనే విలువలను అనుసరించాలని బంతే బుద్ధ ఘోష్ తెరో పిలుపునిచ్చారు. ప్రజ్ఞతో ఆలోచించడం, శీలంతో జీవించడం, కరుణతో ఇతరులను గౌరవించడం ద్వారా సమాజంలో శాంతి, సమానత్వం నెలకొల్పవచ్చని పేర్కొన్నారు.బుద్ధ విహార్‌కు తరచూ వస్తూ బుద్ధుని బోధనలు తెలుసుకోవడంతో పాటు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు, ఆయన ఆశయాలను కూడా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. అంబేద్కర్ బుద్ధుని ధమ్మాన్ని స్వీకరించడానికి గల కారణాలను, సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని యువత తెలుసుకోవాలని సూచించారు.బుద్ధుని మార్గం శాంతి, కరుణ, జ్ఞానం, సమానత్వాన్ని బోధిస్తుందని, ఆ విలువలను సమాజంలో విస్తరించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. బుద్ధ విహార్‌లు కేవలం ప్రార్థనా స్థలాలుగా కాకుండా బుద్ధుని ధమ్మం, అంబేద్కర్ ఆశయాలు, సామాజిక సమానత్వం గురించి తెలుసుకునే వేదికలుగా ఉండాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో బుద్ధ విహార్ టీం సభ్యులు, బౌద్ధులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలి

**మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 30):**
రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలని నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రజలకు పలుగునిచ్చారు. రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పాలన అంతా అస్తవ్యస్తంగా మారిందని ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని వారు ఆరోపించారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం మారేడు దీన్నే గ్రామ ఉపసర్పంచ్ నాయకులు కాంగ్రెస్ నాయకులు గన్నోజు రామ్మోహన్, మాజీ ఎంపిటిసి మంగమ్మ, నాయకులు లక్ష్మణ్, పందు, ఆ పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు వీరికి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి, ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చాక ప్రజాక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాడని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలైన ఆరోగ్యారెంటీలకు రేవంత్ రెడ్డి గోరి కట్టారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని రానున్న ఎన్నికల్లో ఆ పార్టీ అడ్రస్ గల్లంతవుతుందని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో మళ్లీ కేసిఆర్ నాయకత్వంలోనే పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద కొత్తపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గణేష్ రావు



నాయకులు కృష్ణ చారి, రమేష్ రెడ్డి, బండి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులకు ఆహ్వానం



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 30 :** పటాన్ చెరులోని జేపీ కాలనీలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో ఆలయ ధర్మకర్త, పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ కృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని పటాన్ చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం ఆలయ ధర్మకర్త మెట్టు కుమార్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సన్మానించి, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి, ఉత్సవాలకు ముఖ్యఅతిథులుగా హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సపానదేవ్ , మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్ , మాజీ సర్పంచ్ దేవేందర్ రాజు , రామచంద్ర రెడ్డి , నివర్తి , ప్రకాష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ నరసింహ , శంకర్ రెడ్డి లను కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఆలయ ధర్మకర్త మెట్టు రమాదేవి కుమార్ యాదవ్, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వచ్చే నెల సెప్టెంబర్ 3వ తేదీ గురువారం నుండి సెప్టెంబర్ 5వ తేదీ శనివారం వరకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు, శ్రీ కృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,అన్నదాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

సోమవారం, ఆగస్టు 31, 2026

# యువత రాజకీయాల్లోకి రావాలి

### ప్రజా సమస్యల పరిష్కారంలో యువత కీలక పాత్ర పోషించాలి: జింక వేణు




**ములుగు ఆగస్టు 30 ( మీడియా టుడే న్యూస్):** యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవలో చురుకైన పాత్ర పోషించాలని జింక వేణు పిలుపునిచ్చారు. నేటి సమాజంలో యువతకు అపారమైన శక్తి, ఆలోచనా సామర్థ్యం ఉందని, ఆ శక్తిని సమాజ అభివృద్ధికి వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా జింక వేణు మాట్లాడుతూ.. రాజకీయాలు కేవలం పదవులు, అధికారం కోసం మాత్రమే కాకుండా ప్రజలకు సేవ చేసే వేదికగా ఉండాలని అన్నారు. యువత గ్రామస్థాయి నుంచి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. నిరుద్యోగం, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, మౌలిక వసతులు వంటి సమస్యలపై యువతకు అవగాహన ఉండాలని, ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రాజకీయాల్లోకి వచ్చే యువత నిజాయితీ, నిబద్ధత, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు.ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయాల్లో యువత ప్రాతినిధ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందని జింక వేణు పేర్కొన్నారు. యువత సోషల్ మీడియాకు మాత్రమే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు."పదవి కోసం రాజకీయాల్లోకి రావద్దు.. ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి రావాలి. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పనిచేసే యువ నాయకత్వం నేటి సమాజానికి అవసరం" అని జింక వేణు అన్నారు.ప్రతి గ్రామం నుంచి యువత ప్రజాసేవలోకి వచ్చి సమాజ అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని, యువతలో ఉన్న నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువత ముందుకు వస్తేనే రాజకీయాల్లో కొత్త ఆలోచనలు, కొత్త మార్పులు సాధ్యమవుతాయని జింక వేణు తెలిపారు.

# ఉపాధ్యాయ వృత్తికి, వన్నె తెచ్చిన వ్యక్తి దుబాకుల శ్రీనివాస్ యాదవ్

**పదవీ విరమణ అభినందన సభలో జిల్లా కాంగ్రెస్ నాయకులు**

**మేకల మల్లి బాబు యాదవ్, గుజ్జర్లపూడి రాంబాబు షేక్ పతే మహమ్మద్ తోటకూరి శివయ్య**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి ఖమ్మం :**

30 సంవత్సరాల పాటు ఎంతో క్రమశిక్షణతో, ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవడమే కాకుండా సామాజిక కార్యక్రమాలలో కూడా పాలుపంచుకున్న వ్యక్తి దుబాకుల శ్రీనివాస్ యాదవ్ అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్ తోటకూరి శివయ్య పేర్కొన్నారు. ఆదివారం నాడు గార్లలో దుబాకుల శ్రీనివాస్ యాదవ్ పదవీ విరమణ అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ వ్యక్తిగతంగా తనకు ఎంతో ముఖ్యులని, దుబాకుల టీచర్ గా రాకముందు అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి గ్రామం తిరిగి పాలేరు నుండి వాజేడు వెంకటాపురం వరకు తిరిగి గొర్రెల సంఘాలు ఏర్పాటు చేశామని, డిసిసిబి డైరెక్టర్ గా కూడా గతంలో పని చేశారని, ముఖ్యంగా ఆయనకు శత్రువులంటూ ఎవరు లేరని, ఉన్నతమైన వ్యక్తిత్వం కలవారని కొనియాడారు. ప్రస్తుతం వారు చేసిన పదవికి విరమణ గాని వారు చేయబోయే కార్యక్రమాలకు విశ్రాంతి లేదని. కాకపోతే ఇన్నాళ్లు గౌరవమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారని, రాబోయే రోజులలో పాత్ర మాత్రమే మారుతుందని మిగతాదంతా సేమ్ టు సేమ్ అని, వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో నిండి ఉండాలని మనసారా ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు అభినందించారు. ఈ సందర్భంగా దుబాకుల శ్రీనివాస్ - సుభాషిణి దంపతులను పుష్పగుచ్ఛం అందించి శాలువ తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తారు సింహాద్రి యాదవ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ దుబాకుల వెంకటేశ్వర్లు, లోడిగ వెంకన్న, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య,చంద్రకాని గట్టయ్య, డాక్టర్. చంద్రకాని గురు, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర జిల్లానాయకులు, బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 6 గ్యారంటీల అమలు కోసం మళ్లీ ఉద్యమాలు చేయాలా


**ఉద్యోగుల సైతం రోడ్డెక్కారు-ఉచిత కరెంటు ఉచిత బస్సు దేవుడెరుగు.**

**విద్యుత్ కోతలతో నానా ఇబ్బందులు-టిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగం శశిధర్ రెడ్డి.**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 30):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీల అమలు లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసింది 6 గ్యారంటీ ఇలా అమలు కోసం రాష్ట్ర ప్రజలు ఉద్యమాలు చేయాలా..? ఉచిత కరెంటు ఉచిత బస్సు దేవుడెరుగు అని రాష్ట్రంలో విద్యుత్ కోతలు మొదలయ్యాయి విద్యుత్ కోతలతో రైతులు ఇటు ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నాగం శశిధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం హర్ష గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఏమీ లేదని అన్నారు గొప్పలు చెప్పుకోవడానికి అధికారంలో రావడానికి ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి మోసగించారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలు కోసం ప్రజలు ఉద్యమాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సైతం తమ సమస్యల పరిష్కారానికి రోడ్ ఎక్కారని, రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ప్రస్తుతం ఆ ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు. కరెంటు కోతలతో రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కల్వకుర్తి ప్రాజెక్టు కాలువలని జమ్ముతో, గడ్డితో పేరుకుపోయి నీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని, పాలకులు పట్టించుకోవడం లేదన్నారు స్పందించి ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఇళ్లలో ముట్టడించి ఆందోళన చేపడతామని నాగం శశిధర్ రెడ్డి హెచ్చరించారు.

# మండల నూతన రెడ్డి సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే ,ఆగస్టు 30**

ఇల్లంతకుంట మండల రాజాబహుధూర్ వెంకట్ రాంరెడ్డి రెడ్డి సంఘం ఎనికలు ఆదివారం రోజు జలపతిరెడ్డి ఫంక్షన్ హాల్ లో జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండరపు కృష్ణారెడ్డి హాజరై సంఘం సభ్యుల ఆమోదంతో నూతన మండల రెడ్డి సంఘం కార్యవర్గం ను ఎకగ్రివంగా ఆమోదించారు అధ్యక్షులుగా ఉమ్మంతుల మహిపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గా గడ్డం రవీందర్ రెడ్డి ఉపాధ్యక్షులుగా చిలువేరు సంతోష్ రెడ్డి పారుపల్లి దేవేందర్ రెడ్డి బూంపెల్లి రవీందర్ రెడ్డి జాయింట్ సెక్రటరీ లుగా కంది శ్రీనివాస్ రెడ్డి కేతిరెడ్డి మల్లారెడ్డి సత్యనారాయణ రెడ్డి కోశాధికారిగా అయ్యన్నగారి హరికృష్ణ రెడ్డి కార్యవర్గ సభ్యులు గా పందుగ ఎల్లారెడ్డి బోద కమలాకర్ రెడ్డి సంజీవ రెడ్డి రవీందర్ రెడ్డి సురేందర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండరపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని జిల్లాలోనే ఇల్లంతకుంట మండల రెడ్డి సంఘాన్ని మొదటి స్థానంలో నిలపాలని అన్నారు సెప్టెంబర్ 8న ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన నిరసన ధర్నాను విజయవంతం చేయాలన్నారు నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘ భవనానికి తనవంతుగా పదిలక్షల రూపాయలు భవనం కోసం విరాళంగా అందజేస్తున్నట్లు. ప్రకటించారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు తుంకుంట రాజేందర్ రెడ్డి కట్ట నరసింహ రెడ్డి వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు

# దేగాంలో ఘనంగా అన్నాభావు సాఠె జయంతి వేడుకలు

**- అన్నాభావు సాఠె ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక చైతన్యానికి కృషి చేయాలి**

**- గ్రామ సర్పంచ్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ,మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి.**



**భైంసా ఆగస్టు 30 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:** భైంసా మండలం దేగాం గ్రామంలో సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్నాభావు సాఠె జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అన్నాభావు సాఠె, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలను ఏర్పాటు చేసి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా భైంసా వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనంద్ రావు పటేల్, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, గ్రామ పంచాయతీ సర్పంచ్ సీరం సుష్మా కలిసి అన్నాభావు సాఠె, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు కొవ్వొత్తులు వెలిగించారు. అనంతరం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సాహిత్య సామ్రాట్ అన్నాభావు సాఠె సమాజంలో అణగారిన వర్గాల సమస్యలను తన రచనలు, సాహిత్యం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారని పేర్కొన్నారు. ఆయన రచనలు సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. సమాజంలోని పేదలు, కార్మికులు, కష్టజీవుల జీవన పరిస్థితులను తన సాహిత్యంలో ప్రతిబింబిస్తూ ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చిన మహనీయుడిగా అన్నాభావు సాఠెకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.అన్నాభావు సాఠె ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన సాహిత్యం, సామాజిక సేవ, ప్రజా చైతన్యానికి చేసిన కృషిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అలాగే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు .జయంతి వేడుకలకు గ్రామస్తులు, అభిమానులు, వివిధ వర్గాల ప్రజలు హాజరై అన్నాభావు సాఠెకు ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమానికి వచ్చిన వారికి నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. జయంతి వేడుకల సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది. .ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్లు విడిసి చైర్మన్ లక్ష్మణ్ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న పటాన్‌చెరు

**శివనామస్మరణతో కదిలిన భక్తజనం..**


**19వ వార్షిక పాదయాత్రకు విశేష స్పందన..**

**భక్తులతో కలిసి అడుగులు వేసిన ఆదిత్యరెడ్డి..**




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 30 :** పటాన్‌చెరు జేపీ కాలనీ రోడ్ నంబర్-01లోని శ్రీ ఉమా మహేశ్వర దేవాలయం నుంచి వీరశైవ లింగాయత్ సేవా సమితి ఆధ్వర్యంలో 19వ వార్షిక పాదయాత్ర నిర్వహించారు. నమః శివాయ నామస్మరణతో పాదయాత్రను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి పాల్గొని భక్తులతో కలిసి పాదయాత్రలో నడిచారు. వీరశైవ లింగాయత్ సేవా సమితి నిర్వహిస్తున్న 19వ వార్షిక పాదయాత్ర ఎంతో ప్రత్యేకమైనదని, భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సమాజ ఐక్యతకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆదిత్యరెడ్డి అన్నారు. ప్రతి సంవత్సరం పాదయాత్ర నిర్వహిస్తూ ఆధ్యాత్మిక భావనను ప్రజల్లో పెంపొందిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. పాదయాత్రలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తాగునీరు, ప్రసాదం, ఇతర అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

## సాయి వర్ధన్ రెడ్డి--నవ్య రెడ్డి దంపతులకు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతుల ఆశీర్వాదం



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) , ఆగస్టు 30 న్యూస్**

మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్ఎంసీ పరిధిలోని వై.ఏ.ఆర్. కన్వెన్షన్ హాల్‌లో జరిగిన సాయి వర్ధన్ రెడ్డి--నవ్య రెడ్డి వివాహ వేడుకకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, పుష్పగుచ్ఛం అందజేసి ఆశీర్వదించారు. నూతన దంపతులు ప్రేమానురాగాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని వారు ఆకాంక్షించారు.ఈ వివాహ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పలువురు ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పిఆర్సి నీ వెంటనే విడుదల చేయాలి



**నడిగూడెం, ఆగస్టు 30(మీడియా టుడే)-:**

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రానికి చెందిన పెన్షనర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం సీనియర్ సభ్యులు షేక్ వాహెదా బేగం జన్మదినం కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాతో సన్మానించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు వెంటనే పిఆర్ సి ని ప్రకటించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న 6 డిఏ లను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీని నెరవేర్చకుండా ఉద్యోగుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యం విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి గుండు అనంత రాములు, మండల కార్యదర్శి ఎల్ బాలాజీ నాయక్,సంఘం ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, ఆర్గనైజింగ్ శాఖ సెక్రటరీ దున్న అంజయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి





**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) , ఆగస్టు 30 న్యూస్**

: మహేశ్వరం నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన పలు శుభకార్యాల్లో టీపీసీసీ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కుటుంబాల శుభకార్యాలకు హాజరై నిర్వాహకులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## కోదాడలో కానిస్టేబుల్ అరాచకం?

**దిష్టిబొమ్మ దహనం సందర్భంగా ఉద్రిక్తత.. పోలీసుల తీరుపై ఆగ్రహం**



**కోదాడ, ఆగస్టు 30 (మీడియా టుడే)-:** పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా వద్ద సీఐ శివశంకర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సమయంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సీఐ తీరును నిరసిస్తూ ఆందోళనకారులు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న క్రమంలో ఓ కానిస్టేబుల్ వ్యవహరించిన తీరు వివాదాస్పదంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాన్ని అడ్డుకునే క్రమంలో కానిస్టేబుల్ ఆందోళనకారులతో దురుసుగా వ్యవహరించారని, దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొన్నట్లు సమాచారం. పోలీసుల తీరుపై పలువురు ఆందోళనకారులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.ఇటీవల కోదాడలో సీఐ శివశంకర్ వ్యవహారశైలిపై వివాదం నెలకొన్న నేపథ్యంలో ఈ దిష్టిబొమ్మ దహనం ఘటన చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారాయి.కాగా, విధి నిర్వహణలో భాగంగానే పోలీసులు చర్యలు తీసుకున్నారా? లేక నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారా? అనే విషయంపై ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉపాధ్యాయుడి పదవి విరమణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే.




**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 30):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణానికి చెందిన పి వెంకటేశ్వర శర్మ ఉపాధ్యాయులుగా పనిచేసి ఆదివారం పదవి విరమణ చేస్తున్న సందర్భంగా పట్టణంలోని సత్యలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన పదవి విరమణ సమావేశానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్వర శర్మ సాల్వాకపై ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంత గౌరవప్రదమైనదని ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కీలకపాత్ర ఉందని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం వెంకటేశ్వర శర్మ ఆయురారోగ్యాలతో ఆనందంగా తమ శేష జీవితాన్ని గడపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## నీట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మీడియా టుడే ప్రతినిధి, వరంగల్, ఆగస్టు 30:**



నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలోని లోని బిట్స్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన నీట్ పీజీ -2026 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 132 మంది అభ్యర్థులకు గాను 127 మంది హాజరయ్యారని అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలు, పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని తెలిపారు.

## బంద్‌ను విజయవంతం చేయాలి: మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, ఆగస్టు 30 (మీడియా టుడే)-:**



కోదాడ పట్టణంలో 32 వ వార్డులో పాన్ డబ్బా నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేద మహిళ గంధం కనకమ్మ పై కోదాడ సీఐ శివ శంకర్ దౌర్జన్యంగా వ్యవహరించారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కోరారు. ఆదివారం కోదాడ పట్టణంలో మార్నింగ్ వాక్‌లో భాగంగా ప్రజలను కలిసి బంద్‌కు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. పేద మహిళపై దౌర్జన్యంగా వ్యవహరించడం సరికాదని, ప్రజల హక్కులను కాపాడాల్సిన పోలీసులే ఇలా వ్యవహరించడం బాధాకరమని అన్నారు. బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. కనకమ్మకు న్యాయం చేయడంతో పాటు ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వీరశైవలింగయత్ కమిటీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన 19వ మహా పాదయాత్రలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 30 :**



శ్రావణ మాసం పురస్కరించుకొని, పటాన్‌చెరు పట్టణంలోని జెపి కాలనీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నుండి బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం వరకు వీరశైవలింగయత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ మహా పాదయాత్ర ఘనంగా ప్రారంభమైంది. ఈ పాదయాత్రలో భాగంగా ఇంద్రేశం వద్ద పాదయాత్ర బృందాన్ని ఆత్మీయంగా కలిసి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాదయాత్రలో పాల్గొన్నారు. భక్తి, ఆధ్యాత్మికత మరియు సమాజ సేవకు మార్గదర్శకంగా నిలిచే ఈ పాదయాత్రలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని సుధారాణి పేర్కొన్నారు.

## బోనాల పండుగ మహోత్సవంలో పాల్గొన్న మారబోయిన రవి యాదవ్

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 30:**



గోపి నగర్లో దుర్గామాత, పోచమ్మ తల్లి అమ్మ వారి బోనాల మహోత్సవంలో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. మారబోయిన రవి యాదవ్ తో కలసి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక భక్తులు బోనాల మహోత్సవంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలంతా ఐక్యంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనందదాయకమని నాయకులు పేర్కొన్నారు.

# ఎవరి రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం పట్టణ బంద్

### కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు



**కోదాడ, ఆగస్టు 30 (మీడియా టుడే)-:** ఎవరి ప్రయోజనాల కోసం ఈ పట్టణ బంద్ ప్రజలందరికీ తెలుసని కోదాడ పట్టణ కాంగ్రెస్ నాయకుడు రావెళ్ళ కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రశాంతంగా సాగిపోతున్న పట్టణ జీవనాన్ని అశాంతికి గురిచేస్తూ, ఎవరి రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం ఈ బంద్ పిలుపునిచ్చారనే ప్రశ్నలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయని,?ఉదయం లేచింది మొదలు ఎవరి పనుల్లో వారు నిమగ్నమయ్యే సామాన్య, మధ్యతరగతి ప్రజలను, రెక్కాడితే గానీ డొక్కాడని చిరు వ్యాపారులను ఈ బంద్ తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందన్నారు. రోజువారీ సంపాదనపై ఆధారపడే కుటుంబాలు వ్యాపారాలు లేక ఆర్థికంగా నష్టపోయాయని,? ఒకవైపు కోదాడ ఎమ్మెల్యే వందల కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని శరవేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిజాయితీగా పనిచేస్తుంటే., మరొకవైపు ఈ అభివృద్ధిని ఓర్వలేకనే బంద్ పేరిట రాజకీయం చేస్తున్నారనే పట్టణ ప్రజలకు తెలుసని, గత బిఆర్ఎస్ హయాంలో ప్రతి పదవికి, పోస్టింగ్ కి ఎంతెంత వసూలు చేసినావో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని రావెళ్ల కృష్ణారావు అన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, మున్సిపల్ పాలకవర్గం ఎలాంటి నియంతృత్వం, ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా స్వతంత్రంగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నారు.?ఇలాంటి ప్రశాంత వాతావరణంలో, వేగంగా అభివృద్ధి చెందుతున్న కోదాడలో బంద్ నిర్వహించి సాధారణ ప్రజలను, చిరు వ్యాపారులను విసిగించడం ఏ రకమైన రాజకీయమని ప్రజలు ప్రశ్నిస్తున్నారని రావెళ్ల అన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజల రవాణాను, రోజువారీ పనులను అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు.

# అంగ రంగ వైభోగంగా ముత్యాలమ్మ జాతర

**సూర్యాపేట / హుజూర్ నగర్ మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 30.** హుజూర్ నగర్ మండలం లక్కవరం గ్రామంలో అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ జాతర నిర్వహించడం జరిగింది. ఇట్టి జాతరలో భాగంగా గ్రామంలోని ఆడపడుచులు బోనాలతో అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామ ప్రజలు అమ్మవారికి యాటపోతులు, కోడిపుంజులును కొసి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చామకూరి గురుపాదం, గ్రామ పెద్దకాపు కొనుగంటి కన్నా రెడ్డి కుటుంబ సభ్యులు ఉప సర్పంచ్ కస్త ల శాంతయ్య, చామకూరి మధు, వార్డు సభ్యులు బాడిశ నాగార్జునసాగర్, కీత చంద్రరావు, రానపంగు దీనయ్య, రణపొంగు సంసోను, మన్నెం నర్సయ్య కాసారపు సతీష్, మైల గురవయ్య, కొత్తపల్లి నాగేశ్వరరావు, నరసింహారావు, జడ మల్లయ్య, ముక్కెర్ల కోటయ్య, రేఖ రామయ్య మన్యం సైదులు, కొత్తపల్లి శివ, మోదీనా నాగయ్య,ఓరిగంటి రామకృష్ణ, మధు, యల్లావుల సైదులు, దుగ్గి వెంకన్న, గురువాలు లింగయ్య, కొత్తపల్లి పుల్లయ్య, రానపంగు జగన్నాధం, గ్రామ ఆడపడుచులు భక్త మహాశయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గరిడేపల్లి బస్టాండ్ దుస్థితిపై బీజేపీ ఆగ్రహం

### తక్షణమే సమస్యలు పరిష్కరించాలని మేకపోతుల వీరప్రసాద్ గౌడ్ డిమాండ్



**?గరిడేపల్లి: ఆగస్టు 30మీడియా టుడే:** గరిడేపల్లి మండల కేంద్రం లోని బస్టాండ్ అత్యంత దయ నీయ స్థితికి చేరుకుందని, ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులపై అధికా రులు తక్షణమే స్పందించాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల ఉపాధ్యక్షుడు మేకపోతుల వీరప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు. బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు వర్ణనాతీతమైన అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా బస్టాండ్‌లో నెలకొన్న పలు ప్రధాన సమస్యలను ఆయన మీడియా దృష్టికి తీసుకొచ్చారు:?మహిళల తీవ్ర ఇబ్బందులు: బస్టాండ్‌లో సరైన శౌచాలయ (బాత్రూం) వసతి లేకపోవడంతో మహిళా ప్రయాణికులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు. ?బస్సుల దారి మళ్లింపు: కోదాడ వైపు నుంచి వచ్చే బస్సులు బస్టాండ్ లోపలికి రాకుండా బయట నుంచే వెళ్లిపోతుండటంతో ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది.?తాగునీటి కొరత: బస్టాండ్‌లో ప్రయాణికులకు తాగడానికి కనీసం మంచినీటి సదుపాయం కూడా అందుబాటులో లేదు.?ఈ ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్య వైఖరిని వీడాలని, యుద్ధప్రాతిపదికన స్పందించి బస్టాండ్‌లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వీరప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు. అధికారులు స్పందించని పక్షంలో, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# ప్రజా పోరాటాలను ఉద్ధృతం చేయాలి

**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి**

**పోరాట చరిత్రను వక్రీకరించొద్దు -భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన ఉద్యమమది: గాదగోని రవి**

**జనగామ జిల్లాకు ఎంసీపీఐ(యూ) నూతన కమిటీ- జిల్లా కన్వీనర్‌గా కన్న శ్రీనివాస్.. కో-కన్వీనర్‌గా యాకయ్య రాథోడ్**

**జనగామ జిల్లా: ఆగష్టు 30, మీడియా టుడే.** ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత ఉద్ధృతం చేయాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కార్యకర్తలు పునరంకితం కావాలని అన్నారు. జనగామ జిల్లాలో ఆదివారం నిర్వహించిన పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామ్రేడ్ కన్న శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముందు పార్టీ సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె మల్లేష్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తూ ఇటీవల మృతి చెందినవారితో పాటు ప్రకృతి విపత్తులు, యుద్ధాల్లో మృతి చెందినవారికి, నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ లౌకిక విధానాన్ని, రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రైతులు, కార్మికులు, యువత, విద్యార్థులు, మహిళలకు వ్యతిరేకంగా విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. మత, ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలోని వివిధ సంస్థలను ఉపయోగించుకుని ప్రతిపక్షాలపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక, కాంట్రాక్టు వర్గాల ప్రయోజనాలకు అనుకూలంగా జరుగుతున్న విధానాలను ప్రజా ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సెప్టెంబరు 10 నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రవి కోరారు. ఈ పోరాట చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను తిప్పికొట్టాలని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మతాల మధ్య జరిగిన పోరాటం కాదని, భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన ఉద్యమమని పేర్కొన్నారు. లెవీ-గల్లా రద్దు, వెట్టి చాకిరీ విముక్తి కోసం నాటి రైతులు, కూలీలు సాగించిన ప్రతిఘటనకు అది ప్రతీక అని వివరించారు. దొడ్డి కొమురయ్య, భీం రెడ్డి నరసింహారెడ్డి, నల్లా నర్సింహులు, కె.కృష్ణమూర్తి, చిట్యాల ఐలమ్మ, ఏసీ రెడ్డి నరసింహారెడ్డి, జాటునాయక్, వడ్లకొండ నరహరి వంటి పోరాట యోధులు నడయాడిన గడ్డ జనగామ జిల్లా అని అన్నారు. ఈ పోరాట స్ఫూర్తితో కార్యకర్తలు ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించాలని సూచించారు. సమావేశంలో ఎంసీపీఐ(యూ) జనగామ జిల్లా కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఏడుగురు సభ్యులతో ఏర్పాటైన కమిటీకి కన్వీనర్‌గా కన్న శ్రీనివాస్, కో-కన్వీనర్‌గా యాకయ్య రాథోడ్‌ను ఎంపిక చేశారు. సభ్యులుగా బతిని కుమారస్వామి, వీరమల్ల కిరణ్, విన్నిత్, ఆర్యలను నియమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి, మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు, ఎం.డి. రాజు సాహెబ్, రాజు, సుమలత తదితరులు పాల్గొన్నారు.




# అయ్యప్ప స్వామి సేవలో మరో అధ్యాయం

### నూతన కమిటీ బాధ్యతల స్వీకారం



**కోదాడ, ఆగస్టు 30 (మీడియా టుడే)-:** కోదాడ పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో నూతన ఆలయ పాలక కమిటీ ప్రమాణ స్వీకారం ఆదివారం ఘనంగా జరిగినది. ఆలయ అభివృద్ధి, నిత్య పూజా కార్యక్రమాలు, రాబోయే మండల కాలం మరియు భక్తజన సౌకర్యార్థం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా చల్లా రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శిగా కొత్తూరు పూర్ణచందర్రావు, కోశాధికారిగా ఎదలాపురం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గా దంతాల నాగయ్య, సురభి నరసయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, గజ్జి సోమేశ్వరరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు ,నరగాని శంకర్ గౌడ్, కందరబోయిన వీరస్వామి ,ఓరుగంటి శ్రీనివాస్, బొరడి రాము, దేవాలయ కమిటీ సహాయ కార్యదర్శులుగా బాడిసే సత్యం, బిక్షమయ్య, నరసింహారావు, వెంకటేశ్వర్లు, కొత్తూరు శ్రీనివాసరావు హనుమంతరావు, కంచు సైదులు, హనుమంతరావు, యాద వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ స్వామివారి కృపతో తనపై ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు. ఆలయ సమగ్ర అభివృద్ధికి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుసుమ వెంకటరత్నం, వైస్ చైర్మన్ మల్లీశ్వరి ఆలయ అర్చకులు, భక్తబృందం మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## బుల్లెట్ ట్రైన్ సాధనకు అంగన్వాడీల రిలే నిరాహార దీక్ష




**సూర్యాపేట, ఆగస్టు 30 (మీడియా టుడే):**
బుల్లెట్ ట్రైన్ సాధన సమితి అఖిలపక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష 17వ రోజుకు చేరుకుంది. ఆదివారం నిర్వహించిన దీక్షలో అంగన్వాడీ మహిళలు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల రాజధానుల మధ్యలో ఉన్న సూర్యాపేట పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నప్పటికీ, పాలకుల నిర్లక్ష్యం కారణంగా రైలు మార్గం విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం మంజూరు చేసిన బుల్లెట్ ట్రైన్ను సూర్యాపేట మీదుగా నడిపేలా ప్రతిపాదించినప్పటికీ, ప్రస్తుతం పక్కదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ సాధించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ దీక్షలో భాస్కరమ్మ, వసంత, ఏకలక్ష్మి, సంతోషకుమారి, వెలుగు వనిత తదితరులు పాల్గొన్నారు. దీక్షకు బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకిరెడ్డి, రమణాచారి, ధర్మార్జున్, డేవిడ్ కుమార్, సీఐటీయూ నాయకులు కోటగిరి వెంకటనారాయణ, నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపెల్లి సైదులు, జీడి బిక్షం, నవిలే ఉపేందర్, విద్యాసాగర్ రావు, నారబోయిన వెంకట్ యాదవ్, యాదయ్య, సట్టు నాగయ్య తదితరులు సంఘీభావం తెలిపారు.

### ఇటీవల మరణించిన వ్యక్తి కుటుంబానికి
## శ్రీనగర్ గ్రామస్తుల ఆర్థిక సాయం

**20,500 ఆర్థిక సహాయం అందజేత -- కుటుంబానికి అండగా నిలిచిన గ్రామస్తులు**



**మల్లంపల్లి మండల ప్రతినిధి ఆగస్టు 30: ( మీడియా టుడే)**
ఇటీవల శ్రీనగర్ గ్రామంలో మృతి చెందిన అజ్మీరా రాములు కుటుంబాన్ని గ్రామస్తులు పరామర్శించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. రాములు మృతితో విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చిన గ్రామస్తులు, తమ వంతు సహాయంగా రూ.20,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. రాములు మృతి కుటుంబానికి తీరని లోటని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఆర్థిక సహాయం ద్వారా కుటుంబానికి కొంతమేర ఉపశమనం కలిగించడంతో పాటు, వారికి మనోధైర్యం కల్పించేందుకు గ్రామస్తులంతా ఐక్యంగా ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. అజ్మీరా రాములు కుటుంబానికి అవసరమైన సమయంలో స్పందించి ఆర్థిక సహాయం అందించిన గ్రామస్తుల సేవాభావాన్ని పలువురు అభినందించారు. కష్టకాలంలో తోటి మనిషికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సహాయానికి తమ వంతుసహకారం అందించిన ప్రతి ఒక్కరికీ అజ్మీరా రాములు కుటుంబ సభ్యులు, శ్రీనగర్ గ్రామస్తులు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం మనందరి సామాజిక బాధ్యత" అని గ్రామస్తులు పేర్కొన్నారు.

## నూతన మున్సిపల్ ఫ్లోర్ లీడర్లకు బీజేపీ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**మీడియా టుడే: (ఆగస్టు 30): నిజామాబాద్ జిల్లా:**
భారతీయ జనతా పార్టీ (బీజేపీ) బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొలిపాక రేణుక బాలరాజు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రాజులదేవి లక్ష్మీ పూజిత పవన్ కుమార్, ఫ్లోర్ సెక్రటరీలు గుంత అబ్బవ్వ, గంగాధర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు వారికి శాలువాలు కప్పి సత్కరించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపికిషన్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఫ్లోర్ లీడర్లు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, మున్సిపల్ అభివృద్ధి లో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను మున్సిపల్ కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాసిని వినోద్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మీర్జాపూర్ అరవింద్, సీనియర్ నాయకులు హన్మండ్లు చారి, పప్పుల వేణు, పెరక వెంకటేష్, బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు ఏనుగంటి గౌతమ్ గౌడ్, పార్టీ నాయకులు కలిగోట కృష్ణ, గడ్డం శ్రీనివాస్, వినయ్, చరణ్, కన్నె శ్రీనివాస్, హరి, అనీల్, రవి కుమార్, కస్ప లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఓనమ్ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 30 :**




పటాన్చెరు నియోజకవర్గంలోని రామచంద్రా పురంలో శ్రీ కన్వెన్షన్లో, నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 21వ ఓనమ్ వేడుకల కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేరళ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఓనమ్ వేడుకల్లో పాల్గొని, నిర్వాహకులు, అసోసియేషన్ సభ్యులు, కేరళ సోదర సోదరీమణులకు పృథ్వీరాజ్ గారు ఓనమ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఓనమ్ ఆనందం, ఐక్యత, సౌభ్రాతృత్వం, సమానత్వానికి ప్రతీక. మహాబలి చక్రవర్తి స్ఫూర్తితో ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు, శ్రేయస్సు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నాను. పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరికీ, ముఖ్యంగా కేరళ సోదర సోదరీమణులకు నా హృదయపూర్వక ఓనమ్ శుభాకాంక్షలు. ఓనమ్ పండుగ స్ఫూర్తితో ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యం, సంపద నిండాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసిన నూతన పద్మశాలి సంఘ బాధ్యులు



**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మీడియా టుడే న్యూస్ ఆగష్టు 30**
నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన బాధ్యులు ఆదివారం నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన సంఘ అధ్యక్షుడు కూచన రవీందర్, ప్రధాన కార్యదర్శి పెండెం భాస్కర్, కోశాధికారి గాజుల రాముతో పాటు పట్టణ పద్మశాలి సంఘం బాధ్యులు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి శాలువాతో సత్కరించారు. త్వరలో జరగనున్న నూతన పద్మశాలి సంఘం బాధ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నూతనంగా ఎన్నికైన పట్టణ పద్మశాలి సంఘ బాధ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘ బాధ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పద్మశాలి సంఘ అభివృద్ధికి కుల బాంధవులందరి సహాయ సహకారాలతో కృషి చేయాలని, సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి సభ్యులు పెండెం రామానంద్, పద్మశాలి కుల బాంధవులు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్ ద్వారా ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ

**జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి**

**భైంసాలో ఘనంగా "సండేస్ ఆన్ సైకిల్స్" కార్యక్రమం**




**నిర్మల్ జిల్లా: (మీడియా టుడే) ఆగస్టు 30, 2026**
ఖేలో ఇండియా కేంద్రం భైంసా వేదికగా ఆదివారం సండేస్ ఆన్ సైకిల్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల్లో శారీరక దారుఢ్యం, ఆరోగ్యకర జీవనశైలి, పర్యావరణ పరిరక్షణ పట్ల చైతన్యం పెంచడమే లక్ష్యంగా ఈ సైక్లింగ్, నడక కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో శారీరక వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. క్రీడలు, వ్యాయామం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ సైక్లింగ్, నడకను రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని ఆకాంక్షించారు. ఫిట్ ఇండియా, హిట్ ఇండియా, ఆరోగ్య భారత్, సమృద్ధి భారత్ నినాదాలతో సాగిన ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహమ్మదాపూర్ లలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



**మీడియా టుడే బ్యూరో సిద్దిపేట**
జిల్లా హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ లో ఆదివారం రోజున పోచమ్మ బోనాల పండుగ అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు బోనాలను పసుపు కుంకుమలతో అలంకరించి వేపాకు రెమ్మల చుట్టి శివసతుల పూనకాలతో డప్పు చప్పులతో ర్యాలీగా తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు తమ పిల్లపాపలను పాడి పంటలను చల్లగా చూడాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు

## ఆలయ అభివృద్ధికి తనవంతు తోడ్పాటు

**ధన్వంతరి ఆరాధనోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

**నిజామాబాదు ఆగష్టు 30 (మీడియా టుడే ప్రతినిధి):**



రాఘవేంద్ర స్వామి మఠం అభివృద్ధికి తన వంతు తోడ్పాటున అందిస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ లో గల రాఘవేంద్ర స్వామి మఠంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న ధన్వంతరి ఆరాధన ఉత్సవాల్లో ఆదివారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత సంవత్సరం శ్రీశ్రీశ్రీ సత్యాత్మ తీర్థ శ్రీపాదుల వారి కరకములు చేత ధన్వంతరి స్వామి విగ్రహ ప్రతిష్టాపన అత్యంత వైభవంగా నిర్వహించాలని గుర్తు చేశారు దేశంలోనే రెండో ధన్వంతరి ఆలయం కావడం ఇందూరు ప్రజల అదృష్టం అన్నారు. ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయడం అభినంద నీయమన్నారు. నూతన ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు పవన్ ముందడ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంబావి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శరత్ రెడ్డికి ఘన సన్మానం

**మాజీ జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం**



**చిన్నంబావి మీడియా టుడే ఆగస్టు 30**
చిన్నంబావి మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన వెలగొండ గ్రామ సర్పంచ్ శరత్ రెడ్డి ని చిన్నంబావి మండల మాజీ జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని గ్రామాల అభివృద్ధికి సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలుఅందించాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతన సర్పంచుల సంఘం అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి చేతుల మీదగా ఘన సన్మానం చేశారు.

## ట్రాక్టర్ ఢీకొని తోడల్లుళ్ళు మృతి

**వివాహానికి వచ్చి మృత్యువాత**

**మీడియా టుడే ఎర్రుపాలెం:**
ఒకే కుటుంబానికి చెందిన తోడల్లుళ్లు వివాహ కార్యక్రమానికి వచ్చి ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన ఘటన ఆదివారం బుచ్చిరెడ్డిపాలెంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ఎర్రుపాలెం మండలం భీమవరం దగ్గర కొత్తపల్లి గ్రామానికి చెందిన కొరకుప్పుల రమేష్ 55 బనగండ్లపాడు గ్రామానికి చెందిన పెసరమిల్లి నాగరాజు జాన్

## ఘనంగా శ్రావణ మాస బోనాలు

**మిర్యాలగూడ, ఆగస్టు 30 (మీడియా టుడే)**



: పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ 6వ వార్డ్ లో కొలువు దీరిన యల్లమ్మ, మైసమ్మ తల్లులకు కాలనీ వాసులు ఆదివారం శాస్త్రోక్తంగా పెద్ద సంఖ్యలో హాజరై సామూహిక బోనాలు సమర్పించుకున్నారు. శ్రావణబోనాల వేడుకలకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని, భక్తి శ్రద్దల నడుమ వేడుకలు జరిపి భవిష్యత్ తరాలకు సంప్రదాయం అందించాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన కాలనీ వాసులు గ్రామ దేవతలకి మేక పోతులు, కోళ్లు బలి ఇచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అమ్మవార్లకు పట్టు వస్త్రాలను మిర్యాలగూడ కో-ఆపరేటివ్ మేనేజర్ కందుకూరి అలివేలు బహుకరించారు. అదేవిధంగా రమేష్ అమ్మవార్లకు గంటలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్, సీనియర్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి కౌన్సిలర్లు ఆడోతు అశోక్ నాయక్, నూకల కవిత, ఆలయ కమిటీ సభ్యులు పసుపులేటి రాము, నక్క పాపయ్య ముదిరాజ్, జంగా లక్ష్మణ్ యాదవ్ అంబటి వెంకటకృష్ణ, పతాని కృష్ణ తో పాటు ఉపేందర్ చారి, హనుమాన్ చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాలు

**సూర్యాపేట, ఆగస్టు 30 (మీడియా టుడే)**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో శ్రీశ్రీశ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను ఆదివారం వైభవంగా నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంప్రదాయానికి బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతిబింబమని పేర్కొన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న తెలంగాణ సంస్కృతికి బోనాల పండుగ ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందన్నారు. ముత్యాలమ్మ తల్లి చల్లని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండటంతో పాటు సూర్యాపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరూ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. అదేవిధంగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, గౌడ పెద్దలు, పూజారులు ఆయనకు ఘన స్వాగతం పలికి సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కూడా ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారితో పాటు ఆలయానికి విచ్చేసిన ప్రముఖులు, ప్రజా ప్రతినిధులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. వారికి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి, ఆలయ సంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు కూడా ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. అమ్మవారి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, బీజేపీ పట్టణ అధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్, కర్నాటి కిషన్, ఎండీ అబిద్, చల్లమల్ల నరసింహ, సలిగంటి వీరేందర్, పల్స మల్సూర్ గౌడ్, బండపల్లి శ్రీనివాస్, యార్లగడ్డ రామారావు, తాళ్లపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.



# పల్లె ప్రగతికి పెద్దపీట

**రూ.20 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ పనులకు శ్రీకారం.**

**సీఎంఆర్ఎఫ్ చెక్కు, ఇందిరమ్మ ఇంటి ప్రారంభం**




**నారాయణఖేడ్, ఆగస్టు 30:** పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సిర్గాపూర్ మండలం అంతర్గావ్ గ్రామంలో ఆదివారం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) నిధులతో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న అంతర్గావ్‌కు చెందిన పేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.తదుపరి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడంలో ఇందిరమ్మ ఇళ్లు ఎంతో దోహదపడుతున్నాయని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లారి, గోవింద్ నాయక్, రాజేందర్ పాటిల్, మోహన్‌రెడ్డి, జైరాజ్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి పదవి విరమణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 30):**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణానికి చెందిన పి వెంకటేశ్వర శర్మ ఉపాధ్యాయులుగా పనిచేసి ఆదివారం పదవి విరమణ చేస్తున్న సందర్భంగా పట్టణంలోని సత్యలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన పదవి విరమణ సమావేశానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్వర శర్మ సాల్వాకపై ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంత గౌరవప్రదమైనదని ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కీలకపాత్ర ఉందని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం వెంకటేశ్వర శర్మ ఆయురారోగ్యాలతో ఆనందంగా తమ శేష జీవితాన్ని గడపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి 48వ పుట్టినరోజు వేడుకలు

**వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు**

**ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి**

**మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి**

**మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి**



**చిన్నంబావి మీడియా టుడే ఆగస్టు 30** చిన్నంబావి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి 48వ పుట్టినరోజు వేడుకలకు ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు. చిన్నంబావి మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ప్రారంభం కానున్నాయి. మొదట ఈ కార్యక్రమం వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తల్లో చే న్నంబావి మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించబడును. అనంతరం కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్ చేసే కార్యక్రమం ప్రారంభించనున్నారు. ఈకార్యక్రమానికి కొల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు మాజీ తాజా ప్రజా ప్రతినిధులు, ప్రజలతో పాటు చిన్నంబావి మండల సీనియర్ నాయకులు, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, హాజరై వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## బీజేపీ మండల నాయకుడు లతీఫ్ మృతికి సంతాపం



**నడిగూడెం, ఆగస్టు 30, (మీడియా టుడే)–:** నడిగూడెం మండలానికి చెందిన బీజేపీ సీనియర్ మండల నాయకులు ఎం. లతీఫ్ గారు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను బీజేపీ మండల నాయకులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్ మాట్లాడుతూ, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన లతీఫ్ గారి మృతి పార్టీకి, వ్యక్తిగతంగా తమకు తీరని లోటని అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఓర్సు వేళంగి రాజు, నడిగూడెం మండలం మాజీ అధ్యక్షులు దున్న సతీష్, చిలుకూరు మండల అధ్యక్షులు మహేష్, మండల ప్రధాన కార్యదర్శులు రౌతు. కళ్యాణ్, కేశగాని పాపయ్య, మండల ఉపాధ్యక్షులు ముప్పా నరసింహారావు, బీరవెల్లి గోపాల్ రెడ్డి,మామిడి రామకృష్ణ, నడిగూడెం మండల ఓ బి సి మోర్చా అధ్యక్షులు రౌత్ వర్మ ,మండల కార్యదర్శి రవి, రాముడు యువ నాయకులు మామిడి గురుస్వామి తదితరులు పాల్గొన్నారు .

# రాయనిగూడెంలో అత్యంత వైభవంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

**సూర్యపేట జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజి గౌడ్ ఆధ్వర్యంలో కోలాహలంగా వేడుకలు**

**అమ్మవార్ల ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని కాంక్ష**



**గరిడేపల్లి: ఆగస్టు 30: మీడియా టుడే:** రాయనిగూడెం గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ, మారెమ్మ, కనకదుర్గమ్మ తల్లుల బోనాల పండుగ ఆదివారం అత్యంత అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సూర్యపేట జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజి గౌడ్ నాయకత్వంలో, ఆయన ముందస్తు పర్యవేక్షణలో ఈ ఉత్సవాలు కన్నుల పండువగా సాగాయి.?ఈ సందర్భంగా గుండు రామాంజి గౌడ్ మాట్లాడుతూ... గ్రామంలో ఈ పండుగను ప్రశాంత వాతావరణంలో, సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. అమ్మవార్ల దివ్యమైన ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామం సకల శుభాలతో, సుభిక్షంగా విలసిల్లాలని ఆకాంక్షించారు.?మారుమోగిన డీజే వాయిద్యాలు అకట్టుకున్న కోలాటాలుపండుగను పురస్కరించుకుని గ్రామంలో మహిళలు, యువత, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డీజే వాయిద్యాల హోరు, మహిళల కోలాటాలు, భక్తిపాటల నడుమ గ్రామం ఆధ్యాత్మిక శోభతో పులకించిపోయింది. మహిళలు అత్యంత నిష్ఠతో బోనాలను శిరస్సున ధరించి, అమ్మవార్లకు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తులందరినీ ఏకం చేస్తూ, ఉత్సవాలను అత్యున్నత స్థాయి విజయం దిశగా నడిపించడంలో రామాంజి గౌడ్ క్రియాశీలక పాత్ర పోషించారు.?పాల్గొన్న ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు,ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో గ్రామ పెద్దలు గుండు గురవయ్య గౌడ్, గుండు నరసింహ, గుండు నరేష్, గుండు అశోక్, గుండు ప్రవీణ్, గుండు శ్రీను, తుమ్మల కోటయ్య, పరమేష్, ముత్యాలు, లక్ష్ముడు, వీరాంజి, మిథున్, ఎలేంద్ర అశోక్ లతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోనుగోడులో కన్నులపండువగా ముత్యాలమ్మ బోనాలు,వైభవంగా అమ్మవారి పూజలు

**?మేళతాళాలు, దప్పుల మోతల నడుమ ముత్యాలమ్మ ఉత్సవాలు.. భక్తిపారవశ్యంలో పోనుగోడు.**

**?ముత్యాలమ్మకు బోనం సమర్పించిన సర్పంచ్ కటకం వేణు దంపతులు.**

**పోనుగోడులో ఘనంగా శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలు**



**గరిడేపల్లి:మీడియా టుడే:ఆగస్టు 30:**
గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ బోనాల పండుగ అంగరంగ వైభవంగా ముగిసింది. గ్రామంలో ఆనవాయితీ ప్రకారం సర్పంచ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి.?మహిళా భక్తులు బోనాలతో ఊరేగింపుగా తరలిరాగా, మేళతాళాలు, దప్పుల చప్పుళ్లు, ఏటాపోతుల కోలాహలం నడుమ గ్రామం అంతా భక్తిపారవశ్యంలో మునిగితేలింది. గరిడేపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, పోనుగోడు గ్రామ సర్పంచ్ కటకం వేణు దంపతులు ప్రత్యేకంగా బోనం ఎత్తుకుని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.?ఈ సందర్భంగా సర్పంచ్ కటకం వేణు మాట్లాడుతూ... గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ముత్యాలమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు.ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధుల హాజరు:ఈ వేడుకల్లో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కటకం ఆశా రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నందిపాటి కోటయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలపట్ల వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్లు నందిపాటి నాగమణి-వెంకన్న, రామ్, మధు, నందిపాటి నలిని-రమేష్ పాల్గొన్నారు.?వీరితో పాటు పోలంపల్లి సైదులు, సజ్జల నాగిరెడ్డి, చామకరి గరుస్వామి, వేముల దమయంతి, కటకం శ్రీనివాస్, నక్క మట్టయ్య, రెడ్డిపల్లి సైదులు, నందిపాటి నరేష్, ఒగ్గు మహేష్, చిట్టికెల రాహుల్, నందిపాటి పృథ్వి, నందిపాటి రామకృష్ణ, షేక్ సైదులు, కోడి మల్లయ్య, చామకూరి సుధాకర్, ఆవుల నాగయ్య, చామకూరి వెంకన్న, నక్క వెంకన్న, ఆఫ్రిది, మంగ సుధాకర్, జూలకంటి నరేష్, పంతంగి మహేష్, జూలకంటి భరత్‌లతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి కరపత్రాల ఆవిష్కరణ




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 30 :**
ఆర్మూర్ ఇస్కాన్ కేంద్రంలో ఈనెల 5 నిర్వహించే శ్రీకృష్ణ జన్మాష్టమి కరపత్రాలను నిజామాబాద్ కంటేశ్వర్ ఇస్కాన్ అధ్యక్షులు రామనంద రాయ గౌరవ దాస్ ప్రభుజి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో సెప్టెంబర్ ఐదో తేదీన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఇస్కాన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులు రానున్నారని పట్టణ ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఇస్కాన్ అధ్యక్షులు ఆది పురుష ప్రభుజీలు ఇస్కాన్ ప్రతినిధులు నిమయ దాస్, సీతపతి, భరత్, శ్రీకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ, బోనాల పండుగ




**చిలుకూరు, ఆగస్టు 30 (మీడియా టుడే) –:** చిలుకూరు మండల కేంద్రంలో ఆదివారం ముత్యాలమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పాత చిలుకూరు బొడ్రాయి దగ్గర నుండి మహిళలు బోనాలతో ఊరేగింపుగా గుడి దగ్గరకు వెళ్లి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మహిళలు బోనాలను సమర్పించారు. అనంతరం వారు అమ్మవారికి మొక్కులు తీర్చుకొని, గ్రామం సుభిక్షంగా ఉండాలని వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారి అనుగ్రహం గ్రామ ప్రజలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)లో దృశ్యశ్రవణం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' 137వ ఎపిసోడ్ వీక్షించిన బిజెపి నేతలు



**మీడియా టుడే, ఆగస్టు30/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆదివారం రోజు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న 'మన్ కీ బాత్' 137వ ఎపిసోడ్‌ను బీజేపీ కార్యకర్త లోడి వెంకటయ్య నివాసంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి వీక్షించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, యాస వెంకట్ రెడ్డి, ఎలగందుల శ్రీను,నవీన్ రెడ్డి, లోడి కవిత,తదితరులు పాల్గొన్నారు.అనంతరం మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రధానమంత్రి సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే మనందరి బాధ్యత అని వారు అన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**మీడియా టుడే, ఆగస్టు30/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి తమ్ముడి వివాహ వేడుకకు గంధమల్ల సర్పంచ్ బొత్త రాములు, ఆలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ జింకల ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజం వంశీకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాడిశెట్టి మహేందర్, బొత్త దయానంద్, తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారు నూతన వధూవరులకు హృదయ పూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు.

## మోటకొండూర్ మండల ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**మీడియా టుడే, ఆగస్టు30/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్త సమావేశంలో ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి బీరు మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా కొంపల్లి పరశురాం మాదిగ, ప్రధాన కార్యదర్శిగా గంధ మల్ల పాండు మాదిగ,ఎంఎస్పీ అధ్యక్షునిగా గద్దమల్ల నరసింహ, ప్రధాన కార్యదర్శిగా గుడ్డేటి రమేష్ మాదిగ,మోటకొండూరు పట్టణ అధ్యక్షునిగా బొట్ల రమేష్ మాదిగ, కార్యదర్శిగా బొట్ల నరేష్ మాదిగ,విహెచ్పిఎస్ మండల అధ్యక్షునిగా ఎండి ఉస్మాన్ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు ఇంచార్జి నల్ల చంద్ర స్వామి మాదిగ, మోటకొండూరు మండల ఇన్చార్జి ఆడెపు శ్రీనివాస్ మాదిగ,యూనివర్సిటీ నాయకులు గంధమల శ్రీను మాదిగ, గుడ్డేటి బిక్షపతి మాదిగ, వేముల యాదగిరి, గంధమల్ల మధు, తదితరులు పాల్గొన్నారు.

## ముత్తిరెడ్డిగూడెంలో బీరప్ప, అక్క మహంకాళి బోనాల సందడి



**మీడియా టుడే, ఆగస్టు30/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం ముతిరెడ్డిగూడెం గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజు శ్రీబీరప్ప , అక్క మహంకాళికి బోనాలు ఘనంగా నిర్వహించారు. అందరు పెద్ద మొత్తంలో హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు ,యూత్ మరియు మహిళలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

మీడియా టుడే
సోమవారం, ఆగస్టు 31, 2026

## వాహనదారులకు మొక్కలు పంపిణీ చేసిన పట్వారి

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 30 :**



ఆర్మూర్ పట్టణ సామాజిక సేవకులు, జాతీయ అవార్డు గ్రహీత పట్వారి తులసి కుమార్ హెల్మెట్ లేని ప్రయాణికులకు మొక్కలు అందిస్తూ హెల్మెట్ ని ధరించాలని ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆర్మూర్, పిప్రి, మంథని, సుర్బిర్యాల్, ఫతేపూర్, వివిధ గ్రామాలకు ప్రయాణించే ప్రయాణికులకు హెల్మెట్ లేని వారికి అవగాహన కల్పిస్తూ హెల్మెట్ ధరించాలని తెలియజేస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఉచితంగా మొక్కలు అందజేశామన్నారు. పర్యావరణాన్ని కాపాడండి, హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని తోడల్లుళ్లు మృతి


### వివాహానికి వచ్చి మృత్యువాత

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



ఒకే కుటుంబానికి చెందిన తోడల్లుళ్ళువివాహ కార్యక్రమానికి వచ్చి ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన ఘటన ఆదివారం బుచ్చిరెడ్డి పాలెం లో చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం ఎర్రుపాలెం మండలం భీమవరం దగ్గర కొత్తపల్లి గ్రామానికి చెందిన కొరకుప్పుల రమేష్ (55) బనిగిండ్లపాడు గ్రామానికి చెందిన పెసరమేల్లి నాగరాజు (35) ఈ ఇరువురు ఒకే ఇంటి అల్లుళ్ళు బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలోనే వివాహ కార్యక్రమానికి ద్విచక్ర వాహనపై వచ్చి తిరిగి వెళుతుండగా అదే గ్రామంలోని ఆముదాల బోడు నుండి మట్టితోలకం ట్రాక్టర్ రామాలయం బజారు గుడి వద్ద ఢీకొట్టడంతో ట్రాక్టర్ కింద ఇరుక్కుపోయి ఘటన స్థలంలో మృత్యువాత పడ్డారు. సమాచారం అందుకున్న మధిర సిఐ మధు, ఎర్రుపాలెం ఎస్సై ఎం రమేష్ ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను ప్రోక్లైన్ తో తీసి శవ పంచానామానికి మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి గురైన ట్రాక్టర్ను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్



**మీడియా టుడే, ఆగస్టు30/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం వాస్తవ్యులు భవాని – అఖిల్ ముదిరాజ్,బాలరాజు – భవాని, విక్రమ్ రెడ్డి – సౌమ్య వివాహ మహోత్సవాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్. వీరివెంటా గుండాల మాజీ జడ్పీటీసీ మండడి రామకృష్ణారెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొంతం యాకుబ్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువు వరువులను ఆశీర్వదించిన టి ఆర్ 9 టీవీ సిఎండి తూర్పు రమేష్



**మీడియా టుడే, ఆగస్టు30/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని దినేష్ గార్డెన్లో కర్రె పద్మ– లక్ష్మణ్ కూతురు అల్లుడు సాఘరిక– వంశీ, రిసెప్షన్ ఫంక్షన్లో నూతన వధువు వరులను ఆశీర్వదించిన టీఆర్ 9 టీవీ సిఎండి తూర్పు రమేష్, కర్రె లలిత– శ్రీనివాస్, కర్రె కవిత– సత్యనారాయణ, బైరి విశ్వనాథం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ డెవలప్మెంట్ అవగాహన కార్యక్రమం

**మీడియా టుడే, ఆగస్టు30/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని బస్టాండ్ వెనుక సుభాష్ నగర్ కాలనీలో ప్రభాకర్ హాస్పిటల్ పక్కన మేరా యువభారత్ యాదాద్రి భువనగిరి–తెలంగాణ వారి సహకారంతో,మెగా సుభాష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూత్ డెవలప్మెంట్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ పాల్గొని యువతకు ఉపయోగపడే ఓపెన్ జిమ్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని,ఆలేరు ప్రజలకు ఉపయోగపడే పార్కును అభివృద్ధి పరచడానికి కూడా సహకరిస్తానని తెలిపారు. ఆలేరు మండల యువజన సంఘాల సమితి అధ్యక్షుడు తాళ్లపల్లి మహేష్ మాట్లాడుతూ యువజన సంఘాలకు వారు నిర్వహించే కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. మేర యువభారత్ నుంచి యువజన సంఘాలకు అందించే సహకారం గురించి,వారు చేపట్టే కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ బాలరాజు గౌడ్ పాల్గొని యువత మంచి మంచి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెగా సుభాష్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు పూలశ్రావణ్, బజరంగ్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు బరిగే వెంకట్,గణేష్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు కృష్ణ, యువ యూత్ ప్రతినిధులు రమేష్,వంశి, వివిధ యువజన సంఘాల సంఘాల చింతల నాగరాజు, జీవన్,పరుష నాగరాజు, కార్తీక్, ముక్క వికాస్,టింకు, నిఖిల్, మరియు వివిధ యువజన సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్‌కు పూర్వ వైభవం దిశగా ప్రయాణమా

### రాజకీయ పునర్నిర్మాణానికి శుభసూచకాలా -సెప్టెంబర్ నెల కాంగ్రెస్‌కు కొత్త శకానికి నాంది

**చిన్నంబావి మీడియా టుడే ఆగస్టు 30**



శ్రావణమాసం, ఆ తర్వాత వచ్చే సెప్టెంబర్ నెల తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా కలిసివస్తుందా, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తే "అవును" అనే శుభసూచకాలు కనిపిస్తున్నాయి. కానీ ఇది కేవలం కాలం కలిసి రావడం వల్ల జరిగే విషయం కాదు. రాజకీయాల్లో అదృష్టం కంటే ముఖ్యమైనవి సరైన నిర్ణయం సరైన సమయంలో సరైన వ్యక్తితో సరైన అమలు. తెలంగాణ కాంగ్రెస్ ప్రస్తుతం అలాంటి కీలకమైన రాజకీయ మలుపు వద్ద నిలిచి ఉంది. ఒకవైపు అధికారంలో ఉంది. మరోవైపు పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఒకవైపు ప్రభుత్వంపై ప్రజల ఆశలు ఉన్నాయి. మరో వైపు కార్యకర్తల్లో పదవులు, రాజకీయమరో భవిష్యత్తుపై ఆకాంక్షలు ఉన్నాయి. ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించగలిగితేనే కాంగ్రెస్‌కు నిజమైన పూర్వ వైభవం వస్తుంది.

**కాంగ్రెస్ అంటే కేవలం పార్టీ కాదు ఒక రాజకీయ వ్యవస్థ**

కలయిక, సమూహం విభిన్న భావాల సమన్వయం అనేక వర్గాల భాగస్వామ్యం భిన్న నాయకత్వాల ఐక్యత అనే భావన ఉంటుంది. కాంగ్రెస్ చరిత్రను పరిశీలిస్తే ఒక విషయం స్పష్టంగా కనిపిస్తుంది. కాంగ్రెస్‌లో ఒకే అభిప్రాయం ఉండదు కానీ ఒకే రాజకీయ లక్ష్యం ఉండాలి. ఇదే కాంగ్రెస్ బలం. అయితే ఇదే విషయం కొన్నిసార్లు బలహీనతగా కూడా మారుతుంది. ఎందు కంటే అభిప్రాయ భేదం మంచిది. కానీ, వ్యక్తిగత విభేదం ప్రమాదకరం. గ్రూపు రాజకీయాలు ప్రమాదకరం. పరస్పర అవమానాలు ప్రమాదకరం. పార్టీ నాయకులను పార్టీ నాయకులే బలహీనపరచడం అత్యంత ప్రమాదకరం.

**తెలంగాణలో కాంగ్రెస్‌ను ఓడించేది కాంగ్రెస్‌లోని అంతర్గత విభేదాలే**

ఇది రాజకీయ చరిత్ర చెబుతున్న సత్యం. బయట ఉన్న ప్రత్యర్థిని ఎదుర్కోవడం సులభం,కానీ ఇంట్లో ఉన్న విభేదాలను పరిష్కరించడం చాలా కష్టం. ప్రతిపక్ష పార్టీలు ఎప్పుడూ ప్రయత్నిస్తాయి కాంగ్రెస్‌లో ఎవరు అసంతృప్తిగా ఉన్నారు, ఎవరు పదవి ఆశిస్తున్నారు, ఎవరు టికెట్ కోరుతున్నారు, ఎవరు నాయకత్వంపై అసంతృప్తిగా ఉన్నారు, ఈ సమాచారాన్ని రాజకీయ ఆయుధంగా మార్చు కోవడానికి. అందుకే కాంగ్రెస్‌కు అత్యంత ముఖ్యమైనది. కాంగ్రెస్ సముద్రంలాంటిది కొన్ని రాజకీయ పార్టీలు ఒకే నాయకుడు, ఒకే కుటుంబం లేదా ఒకే కేంద్రీకృత వ్యవస్థ పై ఆధారపడతాయి. అటు వంటి పార్టీలు విభజనకు గురైతే ఒకే సంస్థ రెండు సంస్థలుగా కనిపించే పరిస్థితి వస్తుంది.

**అద్దం పగిలినప్పుడు రెండు ప్రతిబింబాలు కనిపించినట్లే.**

**అతికించినా పగుళ్లు గుర్తుండిపోతాయి.**

కాంగ్రెస్ నిర్మాణం భిన్నం. కాంగ్రెస్ ఒక మహాసముద్రం ఎన్నో నదులు ఎన్నో ప్రాంతాలు ఎన్నో కులాలు ఎన్నో వర్గాలు ఎన్నో భావజాలాలు చివరకు కాంగ్రెస్ అనే రాజకీయ సముద్రంలో కలుస్తాయి. అందుకే కాంగ్రెస్‌లోకి వచ్చిన ప్రతి నాయకుడు సముద్రంలో కలిసిన నదిలా మారాలి.

**సముద్రాన్నే తన సొంతం చేసుకోవాలని ప్రయత్నిస్తే ఘర్షణ తప్పదు.**

ఇదే ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ముందు ఉన్న ప్రధాన రాజకీయ సవాలు. జాతీయ కాంగ్రెస్‌కు ఉన్న అతిపెద్ద అవకాశం దేశంలో రాజకీయ పోటీ పెరిగింది. సోషల్ మీడియా రాజకీయాలను మార్చింది. యువత రాజకీయ నాయకులను ప్రశ్నిస్తోంది. ప్రజలు కేవలం నినాదాలు వినే పరిస్థితిలో లేరు. వారు అడుగుతున్నారు. మీరు దేశానికి ఏం చేశారు. మాకు ఇప్పుడు ఏం చేస్తారు.

**మా భవిష్యత్తుకు మీ ప్రణాళిక ఏమిటి ఈ ప్రశ్నలకు కాంగ్రెస్ సమాధానం చెప్పగలిగితే**

కొత్త తరం కొత్త రాజకీయ భాష నేటి యువకుడికి 1947 కథ మాత్రమే చెప్పడం సరిపోదు. అతనికి చెప్పాల్సింది, 1947లో దేశం ఎక్కడ ఉంది, 2026 లో దేశం ఎక్కడ ఉంది, ఈ ప్రయాణంలో ఎవరు ఏ పాత్ర పోషించారు ఇదే రాజకీయ కమ్యూనికేషన్‌చరిత్రను పాఠ్యపుస్తకంలా చెప్పకూడదు భవిష్యత్తుకు మార్గదర్శకంగా చెప్పాలి. కాంగ్రెస్ గతాన్ని మాత్రమే మాట్లాడితే యువత వినదు. కాంగ్రెస్ గతం వర్తమానం భవిష్యత్తు ఈ మూడు కలిపి మాట్లాడాలి.

**కాంగ్రెస్ నాయకత్వంలో మార్పు వస్తుందా దేశం ఎదురుచూస్తున్న ప్రశ్న**

కాంగ్రెస్ ముందు ఒక గొప్ప అవకాశం ఉంది. కానీ సంస్థాగతంగా మార్పు రావాలి. కొత్త ముఖాలు రావాలి. యువ నాయకత్వం ఎదగాలి. సీనియర్ నాయకుల అనుభవం ఉపయోగించుకోవాలి. సోషల్ మీడియా రాజకీయాలను అర్థం చేసుకోవాలి. డేటా ఆధారిత రాజకీయాలు చేయాలి. ప్రజాభిప్రాయాన్ని ముందుగానే గుర్తించాలి. ఈ మార్పులు జరిగితే కాంగ్రెస్ కేవలం ప్రతిపక్ష పార్టీగా కాకుండా ప్రత్యామ్నాయ పాలనా శక్తిగా ఎదగగలదు. తెలంగాణ కాంగ్రెస్ అధికారంలో ఉంది కానీ రాజకీయంగా ఇంకా పూర్తి స్థాయిలో స్థిరపడిందాఇది చాలా ముఖ్యమైన ప్రశ్న.ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఒక విజయం. ప్రభుత్వాన్ని ప్రజల మనసులో స్థిరపరచడం మరో విజయం.ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రధానంగా మూడు సవాళ్లు ఉన్నాయి. ప్రభుత్వంపై ప్రజల అంచనాలుఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఉన్నాయి. ప్రజలు ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. అధికారం వచ్చిన తర్వాత ప్రజల ఆశలు మరింత పెరుగుతాయి. కార్యకర్తల ఆశలు ఎన్నికల్లో పనిచేసిన కార్యకర్తలు పార్టీ కోసం తిరిగిన వారు, జెండా మోసిన వారు, సోషల్ మీడియాలో పోరాడిన వారు, ప్రజల్లో ప్రచారం చేసిన వారు, ఇప్పుడు తమ రాజకీయ భవిష్యత్తును చూస్తున్నారు. వారికి సరైన గుర్తింపు లేకపోతే నిరాశ పెరుగుతుంది. ప్రభుత్వ పార్టీ మధ్య సమన్వయంఇది అత్యంత కీలకం. ప్రభుత్వం ఒక దారిలో పార్టీ మరో దారిలో నడిస్తే అధికార పార్టీ బలహీనపడుతుంది.ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజలకు చెప్పేది పార్టీ. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తీసుకెళ్లేది పార్టీ. అందుకే ప్రభుత్వం మరియు పార్టీ మధ్య ప్రతి రోజూ కమ్యూనికేషన్ ఉండాలి.

**వనపర్తి చిన్నారెడ్డి అంశం ఒక వ్యక్తి సమస్య కాదు**

వనపర్తి రాజకీయాల్లో చిన్నారెడ్డి గారి అంశాన్ని కేవలం ఇద్దరు నాయకుల మధ్య వివాదంగా చూడకూడదు. ఇది ఒక పెద్ద రాజకీయ ప్రశ్నకు ప్రతీక. పార్టీ కోసం జీవితాంతం పనిచేసిన నాయకుడి రాజకీయ భద్రత ఏమిటి దాదాపు నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్‌తో ఉన్న నాయకుడు తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రత్యేక తెలంగాణ కోసం బలంగా నిలిచిన నాయకుడు నిఖార్సైన మాట నిజాయితీగాంధేయ భావజాలం ఇలాంటి నాయకుల విషయంలో పార్టీ తీసుకునే వైఖరి ఇతర కార్యకర్తలకు కూడా ఒక సందేశం ఇస్తుంది. ఆ సందేశం మంచిదైతే కేడర్ బలపడుతుంది. తప్పుగా అర్థమయ్యే పరిస్థితి వస్తేకేడర్‌లో భయం పెరుగుతుంది. అసలు ప్రశ్న ఇదే పార్టీలోకి కొత్తగా వచ్చిన నాయకుడు పార్టీకి అవసరమే కానీ పార్టీని నిర్మించిన కార్యకర్తలు అవసరం లేదా

**కాంగ్రెస్‌లోకి ఇతర పార్టీల నుంచి నాయకులు రావచ్చు. వారికి అవకాశాలు ఇవ్వవచ్చు.**

వారి రాజకీయ సామర్థ్యాన్ని ఉపయోగించుకోవచ్చు. అది రాజకీయ అవసరం కూడా కానీ కొత్త నాయకుడిని ఆహ్వానించడం కోసం పాత కార్యకర్తను బయటకు నెట్టడం పార్టీకి ప్రమాదకరం. ఎందుకంటే కొత్త నాయకుడు ఎన్నికల బలం తెస్తాడు, కానీ పాత కార్యకర్త పార్టీకి ఆత్మను ఇస్తాడు. ఈ రెండింటి మధ్య సమతుల్యతే కాంగ్రెస్ విజయానికి కీలకం.

**రాష్ట్ర నాయకత్వం తీసుకోవాల్సిన బాధ్యత**

మహేష్ కుమార్ గౌడ్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వంటి నాయకులు వ్యక్తిగత రాజకీయాలకు అతీతంగా 2030 తెలంగాణ కాంగ్రెస్ ఎలా ఉండాలి, అనే ప్రశ్నపై ఆలోచించాలి. ఎందుకంటే నాయకుడి పదవి ఐదు సంవత్సరాలు కావచ్చు కానీ పార్టీ చరిత్ర తరాల పాటు ఉంటుంది.కాంగ్రెస్‌ను కార్పొరేట్ కంపెనీలా నడపలేం, కాంగ్రెస్ ఒక ప్రైవేట్ కంపెనీ కాదుప్రజల భావోద్వేగాలతో నిర్మితమైన రాజకీయ ఉద్యమం, కాంగ్రెస్‌ను కేవలం సీఈఓ లు, మేనేజ్‌మెంట్ మీటింగ్‌లు,ప్రెజెంటేషన్లు, డేటా షీట్లు తో నడపలేం. అవి అవసరం కానీ సరిపోవు. కాంగ్రెస్‌కు కావాల్సింది. కార్యకర్తల పట్ల ప్రేమ, నాయకుల మధ్య గౌరవం, సేవాభావం, సిద్ధాంతంపై నిబద్ధత, న్యాయం, కార్యకర్తకు రాజకీయ భద్రత అత్యవసరం, ఇవాళ ఒక కార్యకర్త పార్టీ కోసం పోరాడుతున్నాడు. రేపు అతను ఏం ఆశిస్తున్నాడు. మంత్రి పదవి కాదు, ఎమ్మెల్యే టికెట్ కాదు, కనీసం గౌరవం, కనీసం గుర్తింపు, కనీసం నాయకత్వాన్ని కలిసే అవకాశం, కనీసం తన సమస్య చెప్పుకునే అవకాశం అంతే అందుకేజెండా మోసే కార్యకర్తకు భద్రత ఇస్తే, అదే జెండా ప్రభుత్వాన్ని కూడా కాపాడుతుంది.నామినేటెడ్ పదవులు కేవలం పదవులు కాదు!త్వరలో జరిగే అవకాశం ఉన్న కేబినెట్ విస్తరణ నామినేటెడ్ పదవుల భర్తీ పార్టీ బాధ్యతల పునర్విభజన వంటివి తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఊపిరి పోసే అవకాశం ఉంది. ఒక విషయం గుర్తుంచుకోవాలి.

**నామినేటెడ్ పదవులు కేవలం నాయకులకు బహుమతులు కాకూడదు.**

కార్యకర్తలకు ప్రోత్సాహం కావాలి. పార్టీకి విధేయతకు గుర్తింపు కావాలి. భవిష్యత్ నాయకత్వానికి శిక్షణ కావాలి. జిల్లాల్లో పార్టీ బలోపేతానికి సాధనం కావాలి. గ్రామీణ కార్యకర్తను బలోపేతం చేయాలి తెలంగాణ రాజకీయాల్లో గ్రామీణ కేడర్ అత్యంత ముఖ్యమైనది. గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త బలంగా ఉంటే ప్రభుత్వ పథకం ప్రజలకు చేరుతుంది. ప్రజల సమస్య ప్రభుత్వం వరకు చేరుతుంది. ఎన్నికల సమయంలో పార్టీకి బలం ఉంటుంది. అందుకే గ్రామీణ ప్రాంతాల్లో కార్యకర్తలకు రాజకీయ బాధ్యతలు ఇవ్వాలి. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించాలి.సీఎం రేవంత్ రెడ్డి బలమైన నాయకుడు, బలమైన టీమ్ అవసరంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాజకీయంగా బలమైన నాయకుడు.ప్రజలతో మాట్లాడగలరు.రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కోగలరు. సాహసోపేత నిర్ణయాలు తీసుకోగలరు. కానీ బలమైన నాయకుడికి బలహీనమైన వ్యవస్థ ఉంటే ఫలితాలు పరిమితంగానే ఉంటాయి. ముఖ్యమంత్రి చుట్టూ ఉండే టీమ్ అత్యంత సమర్థవంతంగా ఉండాలి. ముఖ్యమంత్రి కార్యాలయం ఒక యంత్రాంగంగా పనిచేయాలిసీఎంఓ అంటే కేవలం ఫైళ్లు చూసే కార్యాలయం కాదు.అది సమాచార కేంద్రం, పాలసీ విశ్లేషణ కేంద్రం, సమస్యల పరిష్కార కేంద్రం, ప్రజాభిప్రాయ పరిశీలన కేంద్రం, మీడియా ప్రతి స్పందన కేంద్రం గా పనిచేయాలి. ప్రతి రోజు ప్రజలు ఏమి మాట్లాడుతు ఉన్నారు. సోషల్ మీడియాలో ఏమి జరుగుతోంది. ఏ జిల్లాలో సమస్య ఉంది. ఏ పథకం ప్రజాదరణ పొందుతోంది. ఏ శాఖపై విమర్శలు వస్తున్నాయి. ఏ మంత్రి పనితీరు ఎలా ఉంది. అనే విషయాలు ముఖ్యమంత్రికి సరైన రూపంలో చేరాలి. ముఖ్యమంత్రి సమయానికి శాస్త్రీయమైన వ్యవస్థ కావాలి. ముఖ్యమంత్రి గారిని కలవడానికి కేవలం ఎప్పుడూ వెంట ఉండే కొందరికి మాత్రమే అవకాశం ఉండకూడదు. కార్యకర్తలకు సమయం, నాయకులకు సమయం, ఎమ్మెల్యేలకు సమయం, అధికారులకు సమయం, మంత్రులకు సమయం, ప్రజలకు సమయం, ప్రతి వర్గానికి ప్రత్యేక షెడ్యూల్ ఉండాలి. సమయం కేటాయించడం కంటే కేటాయించిన సమయాన్ని గౌరవించడం

**ముఖ్యమంత్రి వ్యవస్థపై నమ్మకాన్ని పెంచుతుంది.**

**ప్రతి మూడు నెలలకు శాఖల పనితీరు సమీక్ష**

ప్రతి శాఖకు 90 రోజుల లక్ష్యం ఉండాలి. మూడు నెలల తర్వాత ఏం చేయాలని నిర్ణయించారు, ఎంత చేశారు, ఎందుకు చేయలేకపోయారు, బాధ్యత ఎవరిది, తదుపరి 90 రోజుల ప్రణాళిక ఏమిటిఅనే ప్రశ్నలకు సమాధానం ఉండాలి. పాలనలో కొలవలేని లక్ష్యాలు సాధించలేని లక్ష్యాలుగా మారిపోతాయి.

**విద్య--వైద్యం: కాంగ్రెస్ ప్రభుత్వానికి శాశ్వత రాజకీయ పెట్టుబడి**

రోడ్లు వేయడం మంచిది.భవనాలు నిర్మించడం మంచిది. ప్రజల జీవితాన్ని నిజంగా మార్చేవి, మంచి వైద్యం, మంచి విద్య ప్రభుత్వం ఈ రెండు రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకు రాగలిగితే అది ఒక ఎన్నికల విజయం మాత్రమే కాదు. తరాల మార్పుకు కారణమవుతుంది. సర్ప్రైజ్ విజిట్లు ఎందుకు అవసరం అధికారులు ముందుగా సమాచారం ఇవ్వవద్దు ముందుగా సమాచారం ఇస్తే అన్నీ సిద్ధంగా ఉంటాయి. అసలు పరిస్థితి కనిపించదు. అందుకే ఆకస్మిక తనిఖీలు అవసరం. ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, హాస్టళ్లు, కార్యాలయాలు, ప్రజా సేవా కేంద్రాలు, సీఎం లేదా మంత్రులు అప్పుడప్పుడు ప్రత్యక్షంగా వెళ్లాలి. ఫైల్‌లో కనిపించే తెలంగాణ ఒకటి క్షేత్రస్థాయిలో కనిపించే తెలంగాణ మరోటి. ఈ రెండు మధ్య తేడాను తగ్గించడమే మంచి పాలన.అందుకే అవినీతి నిరోధక వ్యవస్థ కూడా డేటా, ఇంటెలిజెన్స్, విజిలెన్స్ ఆధారంగా పనిచేయాలి.ఆర్థిక పరిస్థితి ప్రజలకు నిజం చెప్పాలి ప్రస్తుతం తెలంగాణ ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితిని ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా వివరించాలి. ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక ఒత్తిడి, అప్పుల భారం, పెండింగ్ ప్రాజెక్టులు, ఆర్థిక బాధ్యతలు, వంటి అంశాలను నిజాయితీగా చెప్పాలి. అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ చేస్తున్న ఆర్థిక అవకతవకలు, అప్పులు, ప్రాజెక్టుల నిర్వహణపై విమర్శలను కేవలం రాజకీయ ఆరోపణలుగా కాకుండా ఆధారాలు, గణాంకాలతో ప్రజల ముందు ఉంచాలి.మనం ఏం చేశాం కంటే మనం ఏం చేస్తున్నాంముఖ్యంప్రభుత్వం కేవలం గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఉండకూడదు. ఎందు కంటే ఒక దశ తర్వాత ప్రజలు అడుగుతారు. వాళ్లు ఏం చేశారు అనేది తెలుసు మీరు ఏం చేస్తున్నారు. అందుకే గత వైఫల్యాలను చెప్పాలి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని వివరించాలి. ప్రస్తుత పరిష్కారాలను ఇంకా బలంగా చెప్పాలి. రాబోయే ఎన్నికల కోసం ఇప్పటి నుంచే వార్ రూమ్ అవసరం ఎన్నికలు వచ్చే ఆరు నెలల ముందు వ్యూహం తయారు చేస్తే ఆలస్యం. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారీగా విశ్లేషణ ప్రారంభించాలి. ప్రతి నియోజకవర్గంలోపార్టీ బలం ఎంత, బలహీనత ఏమిటి, స్థానిక నాయకుల మధ్య విభేదాలున్నాయా, ప్రజల్లో ప్రధాన సమస్య ఏమిటి, ప్రభుత్వంపై అభిప్రాయం ఎలా ఉంది, ప్రతిపక్షం బలం ఎంత, అన్నది తెలుసు కోవాలి. రాజకీయ మార్కింగ్ సిస్టమ్ అవసరంప్రతి నియోజకవర్గాన్ని స్ట్రాంగ్, కాంపిటీటివ్, వీక్ డేంజర్ జోన్, అనే నాలుగు స్థాయిల్లో విభజించాలి. తర్వాత ప్రతి ప్రాంతానికి ప్రత్యేక రాజకీయ వ్యూహం రూపొందించాలి. అదే విధంగా నాయకుల పనితీరు, కార్యకర్తల చురుకుదనం.అది యుద్ధం కావచ్చు, రాజకీయం కావచ్చు,పరిపాలన కావచ్చు.సూత్రం మాత్రం ఒక్కటే తెలంగాణ కాంగ్రెస్‌కు నా సందేశం, కాంగ్రెస్‌ను కాపాడుకోవాలంటే, కార్యకర్తను కాపాడాలి. కార్యకర్తను కాపాడాలంటే న్యాయం చేయాలి. పార్టీని బలోపేతం చేయాలంటే గ్రూపులను తగ్గించాలి.. ప్రభుత్వాన్ని బలోపేతం చేయాలంటే పార్టీతో సమన్వయం పెంచాలి. కాంగ్రెస్‌కు శత్రువులు బయట ఉన్నంత మాత్రాన ప్రమాదం కాదు, కాంగ్రెస్‌లో ని విభేదాలే బయట శత్రువులకు అవకాశం ఇస్తాయి. అందుకే ఐక్యతే కాంగ్రెస్ ఆయుధం కార్యకర్తే కాంగ్రెస్ బలం, సమర్థవంతమైన పాలనే కాంగ్రెస్ భవిష్యత్తు బలమైన నాయకత్వం బలమైన టీమ్‌తెలంగాణలో కాంగ్రెస్ పూర్వ వైభవం శ్రావణం-- సెప్టెంబర్ నెలల్లో కనిపిస్తున్న రాజకీయ పరిణామాలు కేవలం పదవుల పంపకం కాకుండా ఒక కొత్త కాంగ్రెస్ నిర్మాణానికి నాంది కావాలి. అప్పుడే కాంగ్రెస్ అనే మహాసముద్రం మరింత ఉప్పొంగుతుంది. తెలంగాణలో కాంగ్రెస్ పూర్వ వైభవం మళ్లీ ప్రారంభమవుతుంది. జెండా మోసిన చేతికి భరోసా ప్రజల జీవితానికి అభివృద్ధి నాయకత్వానికి బలమైన టీమ్ ఇదే విజయవంతమైన కాంగ్రెస్‌కు మార్గం. వ్యాస కర్త బెక్కెం వేణుగోపాల్ రెడ్డిపిసిసి అధికార ప్రతినిధి కొల్లాపూర్ నియోజక వర్గం

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శానూర్ బాబా



**మీడియా టుడే,ఆగస్టు 30/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం నాడు భువనగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని,కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకొవాలని, జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని,విధి నిర్వహణలో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు 20 లక్షలతో ఎక్స్గ్రేషియా మరియు ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని,జర్నలిస్టులపై దాడులు జరగకుండా జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసి, టీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న, జిల్లా కార్యదర్శి గుర్రం మల్లేశం నేత,ఆలేరు మండల అధ్యక్షులు సిద్ధులు, బీబీనగర్ మండల అధ్యక్షులు మహేష్, గుండాల మండల అధ్యక్షులు నరేష్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు రాజు, తుర్కపల్లి మండల అధ్యక్షులు బురాన్, నరసింహ, రవి,తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ గడువుని పెంచాలి

**తెలంగాణ గిరిజన సర్పంచ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ భూక్య సంతోష్ నాయక్**

**ప్రభుత్వం ఈనెల 31 చివరి తేదీన ప్రకటించింది ఒకసారి ఆలోచించి మరో అవకాశం ఇవ్వాలి**




**మీడియా టుడే, ఆగస్టు30/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:** తెలంగాణ గిరిజన సర్పంచ్ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో అర్హులైన నిరుపేదలకు అందిస్తున్నటువంటి చేయూత పెన్షన్ గడువును ప్రభుత్వం పెంచాలని తెలియజేశారు. పెంపు ఎందుకనగా అర్హులైన చదువురాని నిరుపేద కుటుంబానికి చెందిన ప్రజలు దానికి కావాల్సిన సర్టిఫికెట్ల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నారు, గ్రామాల్లో చాలామంది క్యాస్ట్, ఇన్కం సర్టిఫికెట్, సదరం సర్టిఫికెట్లు తీసుకోవడం ఆలస్యం అవుతున్నది అట్టి సర్టిఫికెట్ ఎమ్మార్వో ఆఫీస్ లో గాని ఇతర కార్యాలయాల్లో అధికారులు అందుబాటులో లేకపోవడం, కొందరు బిజీగా ఉండడం వల్ల అర్హులైన నిరుపేద కుటుంబాలు ఇట్టి పథకాన్ని అందుకోలేకపోతున్నాయి. అందువల్ల ప్రభుత్వం ఆలోచించి గడువును పెంచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

# 137వ 'మన కీ బాత్'లో ప్రధాని మోదీ పిలుపు

**- 'లోకల్ ఫర్ వోకల్'కు మరింత బలం!-దేశం కోసం మాట్లాడాలి**

**.. దేశం కోసం కొనాలి... దేశీయ ఉత్పత్తులకు అండగా నిలవాలి!**



**మీడియా టుడే, ఆగస్టు30/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 137వ 'మన కీ బాత్' కార్యక్రమంలో లోకల్ ఫర్ వోకల్(ఎశీఝశ్రీ ఖీశీతీ ూశీఝశ్రీ)కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి భారతీయుడికి ఒక స్పష్టమైన సందేశం. మన రైతు పండించిన పంట,మన మహిళలు తయారు చేసిన ఉత్పత్తి,మన కళాకారుల చేతుల్లో రూపుదిద్దుకున్న కళ,మన చిన్న వ్యాపారుల శ్రమ ఇవే భారత ఆర్థిక బలానికి పునాదులు!విదేశీ వస్తువులపై ఆధారపడకుండా భారతీయ ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, మన యువత ఉపాధిని, మన స్వదేశీ వ్యాపారాలను బలోపేతం చేద్దాం. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, మండల ఇంచార్జ్ గౌరు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు పనకబండ ఉప సర్పంచ్ రాధారపు మల్లేశం, మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్, మార్గం సుజాత మహిళా మోర్చా బత్తిని హరికృష్ణ మోర్చా నాయకురాలు మండల ఐలమ్మ రాజమల్లు వల్లమాల ఆండాలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లాస్థాయి మెగా మోడ్రన్ అండర్17మహిళల కబడ్డీ టోర్నమెంట్స్



**సూర్యాపేట / హుజూర్‌నగర్ మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 20.** హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుచున్న సూర్యాపేట జిల్లాస్థాయి అండర్-17 మహిళల కబడ్డీ టోర్నమెంట్స్ ఆదివారం ముగిసాయి. సూర్యాపేట జిల్లా మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు మోర్తాల నాగిరెడ్డి అధ్వర్యంలో అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లాస్థాయి అండర్ -17 మహిళ కబడ్డీ టోర్నమెంట్ పోటీలలో జిల్లా నలుమూలల నుంచి 18 కబడ్డీ టీమ్ లు పాల్గొన్నారు. కబడ్డీ టోర్నమెంట్ లో మొదటి బహుమతి కరివిరాల మోడల్ స్కూల్, రెండవ బహుమతి ఏంజీఎస్ అనంతగిరి, మూడవ బహుమతి జెడ్పీహెచ్ఎస్ గరిడేపల్లి, నాల్గవ స్థానంలో హైదరాబాద్ జూనియర్ కళాశాల కోదాడ లు విజయం సాధించారు. విజేతలకు నిర్వాహకులు మోర్తాల నాగిరెడ్డి నిర్వాహకులచే బహుమతులు షీల్డ్ ప్రైజు మని అందజేశారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి సతీష్ గౌడ్ సూర్యాపేట జిల్లా మోడరన్ కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గడేపల్లి మండల అధ్యక్షులు సిహెచ్ వీరయ్య గండేపల్లి మండల కోశాధికారి లెనిన్ పీఈటీలు కొండ నాగయ్య బండారు సురేష్ వీరస్వామి హుస్సేన్ గురవయ్య సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు యాదగిరి విజయ్ కోటేశ్వరరావు హుజూర్నగర్ మండల కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిఈటి సుమలత గీతా కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా ఫ్రెండ్స్ గ్రూప్

**- బాధిత కుటుంబాలకు క్వింటాల్ చొప్పున సన్న బియ్యం అందజేత**



**జగదేవ్‌పూర్, ఆగస్టు 30 (మీడియా టుడే):** మండలంలోని మాందాపూర్ గ్రామానికి చెందిన మావురపు సత్తయ్య గుండెపోటుతో, పలుగుగడ్డ గ్రామానికి చెందిన చెక్కల గంగమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు ఆదివారం బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం ఒక్కో కుటుంబానికి క్వింటాల్ (100 కిలోల) సన్న బియ్యం అందజేశారు. ఆపదలో ఉన్నవారికి ఫ్రెండ్స్ గ్రూప్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నర్ర నర్సింలు, లింగాల గణేష్ తెలిపారు. సేవా కార్యక్రమాల్లోనే నిజమైన సంతృప్తి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నర్ర విజయ్, నర్ర కృష్ణ, పిట్టల అంజయ్య, నర్ర నరేష్, లింగాల రమేష్, లింగాల సంపత్, నర్ర నవీన్, లింగాల నరేష్, నర్ర శశిధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రివిశ్వకర్మలబ్దిదారులకు పనిముట్ల పంపిణీ

**భారతీయజనతాపార్టీ పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్**



**నేలకొండపల్లి ఆగస్టు 30 మీడియా టుడే ప్రతినిధి** నేలకొండపల్లి మండల పరిధిలోనిఅనాసాగరం గ్రామంలో లబ్ధిదారులకు వాషింగ్ మెషీన్లు, కుమ్మరి కులస్తులకు మట్టి కలిపే యంత్రాలను ఆదివారంనున్నా రవికుమార్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా చేతి వృత్తుదారులకు చేయూతను అందించే లక్ష్యంతో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా అంతరించిపోతున్న చేతివృత్తుదారులను ప్రోత్సహించే లక్ష్యంతోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.పాలేరు నియోజకవర్గం లో సుమారు 2000 మంది కి యంత్రాలను అందించడం జరిగిందని ఆయన చెప్పారు.వారికి బ్యాంకుల ద్వారా కూడా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నా రు.వాళ్ల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందని ఆయన చెప్పారు. నేలకొండపల్లి మండలంలో ని అనాసాగరం గ్రామంలో లబ్ధిదారులకు వాషింగ్ మిషన్లుకుమ్మరివృత్తిదారులకు (సాన) మట్టి కలిపే యంత్రాలు అందివ్వటం జరిగింది .గూనగుంట్ల అనిల్,చల్లగుండ్ల రామారావు,రేగళ్ల రామకృష్ణ,గుణగుంట్ల రామకృష్ణకుపనిముట్లను ఆయన అందజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుడుకోటిహనుమంతరావు, కిసాన్ మొచ్చ జిల్లా కార్యదర్శి మీగడ గోపి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యూరియా యాప్‌తో రైతులకు తిప్పలు


**- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య**




**జగదేవ్‌పూర్, ఆగస్టు 30 (మీడియా టుడే):** తెలంగాణ రైతులను కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య ఆరోపించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూరియా కోసం రైతులు యాప్‌లో బుకింగ్ చేసుకోవాల్సి రావడం సరికాదన్నారు.గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్యలు, రైతుల వద్ద స్మార్ట్‌ఫోన్లు లేకపోవడం, సర్వర్ సమస్యలతో యాప్ ద్వారా బుకింగ్ రైతులకు ఇబ్బందిగా మారిందన్నారు. బుక్ చేసుకున్న తర్వాత కూడా స్టాక్ లేదని చెప్పడం బాధాకరమన్నారు. "రైతు పొలంలో ఉండాలి కానీ యాప్‌లో ఉండకూడదు. రైతు చేతిలో ఎరువుల బస్తా ఉండాలి.. బుకింగ్ స్లాట్ కాదు" అని అన్నారు.అలాగే వ్యవసాయానికి నాణ్యమైన మూడు ఫేసుల విద్యుత్‌ను పగటిపూట అందించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. కరెంట్ కోసం రైతులు రాత్రివేళ పొలాలకు వెళ్లాల్సి వస్తుండటంతో ప్రమాదాల ముప్పు ఉందన్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కనకయ్య డిమాండ్ చేశారు.

# జిల్లా పోలీసులకు రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంక్

**డీజీపీ సీవీ ఆనంద్ చేతుల మీదుగా ఎస్పీ నరసింహకు ప్రశంసా పత్రం.**



TELANGANA POLICE

Commendation

Rc.No.123/Rewards-1/2026

Dated : 28.08.2026

THIS IS TO CERTIFY THAT

The services of Sri K. Narasimha, IPS, Superintendent of Police, Suryapet are hereby commended for securing first Rank in Cluster-IV in overall performance.

The overall cluster-wise performance is assessed based on the following (8) performance heads:

- Charge Sheet Rate
- Detection Rate
- Conviction Rate
- Average Investigation time
- On-Site FIRs
- e-Petty cases
- e-Challans
- Drunken Drive

For demonstrating exemplary dedication, professionalism, and outstanding performance in Policing service.

C.V. Anand, IPS
Director General of Police,(HoPF)
Telangana

**సూర్యాపేట, ఆగస్టు 30 (మీడియా టుడే):** శాంతిభద్రతల పరిరక్షణతో పాటు వివిధ కీలక పనితీరు సూచికల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ క్లస్టర్-4 విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించింది. జిల్లా పోలీసు శాఖ సమగ్ర పనితీరును (ఓవరాల్ పెర్ఫార్మెన్స్) గుర్తించిన రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, ఐపీఎస్.. జిల్లా ఎస్పీ నరసింహ, ఐపీఎస్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు.క్లస్టర్-4 విభాగంలో మొత్తం ఎనిమిది కీలక పనితీరు సూచికలను పరిగణనలోకి తీసుకుని ర్యాంకులను కేటాయించారు. ఇందులో చార్జ్‌షీట్ రేటు, నేరాల గుర్తింపు రేటు, శిక్షల శాతం, సగటు దర్యాప్తు సమయం, బాధితుల ఇంటి వద్ద కేసుల నమోదు, ఈ-పెట్టీ కేసులు, ఈ-చలాన్లు, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ఉన్నాయి.ఈ అంశాల్లో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించడంతో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించినట్లు పోలీసు శాఖ పేర్కొంది. విధి నిర్వహణలో చూపిన అంకితభావం, నైపుణ్యం, విశిష్ట సేవలను డీజీపీ సీవీ ఆనంద్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. పోలీసు శాఖలో సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు.కేసుల్లో బలమైన ఆధారాలు, సాక్ష్యాలను సేకరించి న్యాయస్థానాలకు సమర్పిస్తున్నామని, ఫలితంగా నేరస్థులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రాష్ట్రస్థాయిలో జిల్లా పోలీసు శాఖకు ప్రథమ ర్యాంక్ రావడం సిబ్బంది సమష్టి కృషికి గుర్తింపు అని, ఇదే స్ఫూర్తితో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందిస్తామని ఎస్పీ నరసింహ పేర్కొన్నారు.

# దేవతల గుట్ట ఆంజనేయ స్వామి ఆలయ నూతన ముఖద్వారం ప్రారంభం





**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగష్టు 30 న్యూస్ :** మహేశ్వరం నియోజకవర్గం, జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్‌పేట్ డివిజన్‌లో ప్రసిద్ధి చెందిన దేవతల గుట్ట స్వయంభూ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నూతన ముఖద్వారాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతన ముఖద్వారాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. దేవతల గుట్ట స్వయంభూ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ఎంతో మహిమాన్వితమైన క్షేత్రమని అన్నారు. స్వామివారి కృపాకటాక్షాలు బడంగ్‌పేట్ ప్రజలతో పాటు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన దేవాలయాలు, క్షేత్రాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని పారిజాత నరసింహారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, కళ్లెం నిరంజన్ రెడ్డి, నిరుడు శ్రీరాములు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డికి అభినందన వీడ్కోలు




**సిద్దిపేట ఆగష్టు 30మీడియా టూ డే** తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ( టి ఆర్ ఈ ఎస్ ఏ ) రాష్ట్ర అధ్యక్షులుగా రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన వంగ రవీందర్ రెడ్డి సోమవారం నాడు ఉద్యోగ విరమణ పొందనున్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని రెవెన్యూ ఉద్యోగులు,సంఘం నాయకులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు.సుదీర్ఘ కాలం పాటు రెవెన్యూ శాఖలో వివిధ హోదాలలో బాధ్యతలు నిర్వర్తించిన రవీందర్ రెడ్డి,ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ముందుండేవారని సహచర ఉద్యోగులు కొనియాడుతున్నారు.( టి ఆర్ ఈ ఎస్ ఏ ) అధ్యక్షుడిగా ఆయన రెవెన్యూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు, వారి వృత్తిపరమైన ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు తోటి ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా నిలిచారని నాయకులు గుర్తుచేసుకున్నారు.సోమవారం జరగనున్న ఈ సమావేశంలో పలువురు రెవెన్యూ శాఖాధికారులు,సంఘం ప్రతినిధులు పాల్గొని రవీందర్ రెడ్డి సేవలను ప్రశంసించనున్నారు.ఆయన పదవీ విరమణానంతరం కూడా ప్రజా సంక్షేమ,సేవా కార్యక్రమాలలో నిమగ్నమై ఆరోగ్యకరమైన, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ ఉద్యోగ వర్గాలు ఘనంగా అభినందనలు తెలియజేస్తున్నాయి.

# మహేశ్వరం గ్రామంలో ఐమాక్స్ లైటు ప్రారంభించిన కాకి ఈశ్వర్ ముదిరాజ్



**బాలాపూర్ ( మీడియాటుడే ప్రతినిధి )ఆగష్టు 30 న్యూస్** ఆదివారం రోజున రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో శ్రీశ్రీ బీరప్ప స్వామి ఆలయం మరియు శ్రీశ్రీ మహంకాళి మాత ఆలయం మరియు శ్రీశ్రీ సౌడమ్మ మాత మరియు శ్రీశ్రీ గడికోట మైసమ్మ మాత ఆలయ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి గారి సహకారంతో ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైటు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారు గాళ్ళ లాజర్, ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రోళ రాములు ముదిరాజ్, శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పోతర్ల తిరుపతయ్య యాదవ్, సీనియర్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్, మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికూడా రాకేష్ ముదిరాజ్, మహేశ్వరం గ్రామ వార్డ్ ఇన్చార్జులు గదగూటి మహేందర్ ముదిరాజ్, కాకి మల్లేష్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు ముచింతల శ్రీను కురుమ, గ్రామ పెద్దలు పోల్కం కిష్టయ్య, పోల్కం బాలయ్య, గాజుల శ్రీను, కట్నం బీరప్ప, జోరాల అచ్చయ్య, పుల్కం శ్రీశైలం, ఆశగారి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

# తిమ్మాపురంలో బోనాల పండుగ సంబరాలు





**మీడియా టుడే, ఆగస్టు 30/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో ఆదివారం రోజు బోనాల పండుగ సందర్భంగా గ్రామస్తులు గ్రామ దేవతల చుట్టూరా ఎడ్లబండ్లను పసుపు కుంకుమలతో మామిడి తోరణాలతో అలంకరించి ప్రదక్షిణలు చేయడం జరుగుతుంది. అనంతరం మహిళలు బోనాలతో బయలుదేరి గ్రామ దేవతల చుట్టూరా ప్రదక్షిణలు చేసి అనంతరం బోనాలను గ్రామ దేవతలకు సమర్పించటం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు సుఖఃసంతోషలతో,ఆయురారోగ్యాలుతో, పాడిపంటలతో, కరువు కాటకాలు లేకుండా ఉండాలని,వాన దేవుడు సమృద్ధిగా వానలు కురిపించాలని గ్రామ దేవతలను పూజించి ప్రార్థించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొస్న లక్ష్మికిష్టయ్య, ఉప సర్పంచ్ బట్టు మహేష్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, భారీఎత్తున పాల్గొన్నారు.

# మాదాపురం గ్రామంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు పాల్గొన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**మీడియా టుడే, ఆగస్టు30/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన స్వగ్రామమైన మాదాపురంలో జరిగిన బోనాల వేడుకలకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని కుమార్ యాదవ్ కూడా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మమ్మ ఇంటికి వచ్చి అనంతలోకాలకు ఇద్దరు బాలురు

**- పండుగ పూట విషాదం.. మొండి కుంటలో పడి ఇద్దరి మృతి**

**- బహిర్భూమికి వెళ్లిన సమయంలో ప్రమాదం**



**ములుగు జిల్లా, ఆగస్టు 30 (మీడియా టుడే)**

రాఖీ పండుగ సందర్భంగా అమ్మమ్మ ఇంటికి వచ్చిన ఇద్దరు బాలురు ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెందిన విషాద ఘటన ములుగు జిల్లాలో చోటుచేసుకుంది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు .ములుగు జిల్లా జీవంతరావుపల్లి అమ్మెట్ విలేజ్ పరిధిలోని గణేష్‌లాల్‌పల్లి (మహరాజ్‌పల్లి) గ్రామ సమీపంలోని మొండి కుంటలో పడి మాలోత్ వినయ్ కుమార్ (15), రాజేష్ (12) మృతి చెందారు. మృతులు మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.రాఖీ పండుగను పురస్కరించుకుని ఇద్దరు బాలురు తమ అమ్మమ్మ ఇంటికి వచ్చారు. ఈ క్రమంలో బహిర్భూమికి వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు మొండి కుంటలో పడిపోయినట్లు సమాచారం. నీటిలో మునిగిపోవడంతో ఇద్దరూ మృతి చెందారు.మృతులు సునీత--యాకూబ్ దంపతుల పిల్లలు. పండుగ సందర్భంగా సంతోషంగా అమ్మమ్మ ఇంటికి వచ్చిన తమ పిల్లలు విగతజీవులుగా మారడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు బాలురు మృతి చెందడంతో కమలాపురం గ్రామంతో పాటు ఘటన జరిగిన గణేష్‌లాల్‌పల్లి పరిసరాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# హమాలీలకు "సమగ్ర చట్టం

**-- సంక్షేమ బోర్డు "ఏర్పాటు చేయాలి**

**తెలంగాణ హమాలిడ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్**




**నిజామాబాదు ఆగస్టు 30 (మీడియా టుడే ప్రతినిధి):** తెలంగాణ హమాలీ ప మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఈరోజు నిజామాబాద్ నగరంలోని ఐఎఫ్టియు నగర ఆఫీసు ద్వారక నగర్లో హమాలీ జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సుకు హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ,పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా హమాలీ కార్మికులు రోజురోజుకు ఉపాధి కోల్పోతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హమాలీ కార్మికుల జీవనాధారం పూర్తిగా రైతులు పండించే వ్యవసాయ ఉత్పత్తులపైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పెరగడం వల్ల గతంలో మూడు నుంచి నాలుగు నెలల పాటు కొనసాగే సీజనల్ ఉపాధి ప్రస్తుతం నెల రోజులకే పరిమితమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు, గోదాములు, మార్కెట్ యార్డుల్లో స్థానిక హమాలీ కార్మికులకు పని కల్పించాల్సిన చోట గోదాం లేబర్ కాంట్రాక్టర్లు తమ లాభాపేక్షతో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వలస కార్మికులను అధిక సంఖ్యలో నియమిస్తూ, స్థానిక కార్మికులను ఉపాధికి దూరం చేస్తున్నారని విమర్శించారు. కార్మికుల శ్రమదోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డులు, గోదాములను ఏర్పాటు చేయాలని మరియు పరిశ్రమల్లో స్థానిక హమాలీ కార్మికులకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.హమాలీ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం సమగ్ర హమాలీ కార్మికుల చట్టం తీసుకురావడంతో పాటు ప్రత్యేక హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి హమాలీ కార్మికుడికి ప్రభుత్వ గుర్తింపు కార్డు జారీ చేసి, ఆ కార్డు ద్వారా అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు.అదేవిధంగా 50 సంవత్సరాలు పైబడిన హమాలీ కార్మికులకు నెలకు ?10,000 పెన్షన్ ఇవ్వాలని, ప్రతి హమాలీ కార్మికుడికి ప్రత్యేక గ్రూప్ ఇన్సూరెన్స్ మరియు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పరిశ్రమలు మరియు ప్రభుత్వ గోదాముల్లో పనిచేసే కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ తప్పనిసరిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు బి భూమన్న సదస్సుని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సదస్సుకు హమాలి యూనియన్ అధ్యక్షులు డి మల్లికార్జున్ అధ్యక్షత వహించారు. వెజిటేబుల్ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం ,మోహన్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పరుచూరి శ్రీధర్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా గారు వెజిటేబుల్ నైట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాజు, కోల్డ్ స్టోర్స్ హమాలీ యూనియన్ అధ్యక్షులు గంగాధర్, లక్ష్మణ్, పసుపు డోల్ హమాలి వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు పండరి, సీడ్ కంపెనీ హమాలీ వర్కర్ యూనియన్ జిల్లా.అధ్యక్షులు. సుశాంత్, పసుపు డోల్ కార్మికులు లలిత, ముల్లె హమాలి యూనియన్ నాయకులు. మల్లేష్, పీరయ్య, రాములు, అంజి, రిక్షా పుల్లర్ హమాలి.వర్కర్స్ యూనియన్. అధ్యక్షులు రైస్. ప్రధాన కార్యదర్శి వకీల్ యూనియన్ నాయకులు అన్వర్ ముజామిల్ దాదు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**క్రీడలతోనే మానసిక ఉల్లాసం.. శారీరక దృఢత్వం**

**మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా క్రీడాకారులకు సన్మానం**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, ఆగస్టు 30.** క్రీడలు విద్యార్థులకు కేవలం వినోదాన్ని అందించడమే కాకుండా మానసిక ఆరోగ్యాన్ని, ఉల్లాసాన్ని, ఆహ్లాదాన్ని కలిగించడంతో పాటు శారీరక శక్తిని పెంపొందిస్తాయని అదనపు కలెక్టర్ పాండు అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా సమానంగా దృష్టి సారించాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. నేటి విద్యార్థులు భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.మేజర్ ధ్యాన్‌చంద్ భారత క్రీడా రంగానికి చేసిన సేవలను ఈ సందర్భంగా వక్తలు గుర్తుచేశారు. హాకీ క్రీడలో ఆయన సాధించిన అసాధారణ విజయాలు, భారతదేశానికి ప్రపంచస్థాయిలో తీసుకొచ్చిన ఖ్యాతిని వివరించారు. ధ్యాన్‌చంద్ జీవితం, క్రీడా ప్రతిభ నేటి తరం క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న నేషనల్ ప్లేయర్ మహమ్మద్ జావిద్ ఆలీ మాట్లాడుతూ.. మేజర్ ధ్యాన్‌చంద్ హాకీ క్రీడలో చూపిన ప్రతిభ, ఆయన సాధించిన విజయాలు భారత క్రీడా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. భారతదేశానికి హాకీలో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో ధ్యాన్‌చంద్ కీలక పాత్ర పోషించారని వివరించారు.

మరో గౌరవ అతిథి కూన వేణు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభను వెలికితీసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. మేజర్ ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించి భారతదేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందిస్తే సంగారెడ్డి జిల్లా నుంచి మరింత మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయి క్రీడల్లో పతకాలు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. ఖేలో ఇండియాలో జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన కొర్రరాజు, జాడో చరణ్, కె. గీతలను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. వారి ప్రతిభను గుర్తించి సన్మానించడం ద్వారా ఇతర విద్యార్థులు, క్రీడాకారుల్లోనూ స్ఫూర్తి నింపారు.క్రీడాకారుల ప్రతిభకు ప్రోత్సాహం,క్రీడా రంగంలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులు, యువ క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి సరైన శిక్షణ, వసతులు కల్పిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ హాకీ కోచ్ సాయికుమార్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి బి. శంకర్, రెజ్లింగ్ కోచ్ జైపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు దుర్గ ప్రసాద్, సుభాష్ గౌడ్, రామకృష్ణ, రామ గౌడ్, కృష్ణయ్య, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్, కరాటే అసోసియేషన్ ప్రతినిధి చవాన్ చందర్, బాక్సింగ్ అసోసియేషన్ ప్రతినిధి మహేష్, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రతినిధి విట్టల్ నాయక్, జిల్లా యువజన, క్రీడల శాఖ సిబ్బంది, వివిధ క్రీడలకు చెందిన కోచ్‌లు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో కాంగ్రెస్‌కే వరుస విజయాలు

**పదేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారు.. ఆ తర్వాతా మరో పార్టీకి అవకాశం ఇవ్వను**

**వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే బరిలో నిర్మల.. ఆ తర్వాత ఆంజనేయులు పోటీ చేస్తారు**

**డబ్బుతోనే గెలుపు సాధ్యమన్నది భ్రమ.. జగ్గారెడ్డి**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, ఆగస్టు 30.** సంగారెడ్డి నియోజకవర్గంలో రానున్న పదేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఎమ్మెల్యేలుగా గెలుస్తారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఆ తర్వాత కూడా నియోజకవర్గంలో మరో పార్టీకి అవకాశం రాకుండా పనిచేస్తానని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తన భార్య నిర్మల పోటీ చేస్తారని.. ఆ తర్వాత ఎన్నికల్లో ఆంజనేయులు బరిలో ఉంటారని చెప్పారు.తాను ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు గెలుపు కోసం ఎంత కసితో పనిచేస్తానో.. పార్టీ అభ్యర్థి బరిలో ఉన్నప్పుడు అంతకంటే ఎక్కువగా పనిచేస్తానని జగ్గారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.ప్రతిపక్ష పార్టీలు ఎన్ని వ్యూహాలు రూపొందించినా రాజకీయంగా వాటిని తిప్పికొడతానని జగ్గారెడ్డి అన్నారు. ప్రత్యర్థులు ఎన్ని ప్రయత్నాలు చేసినా తాను రూపొందించే రాజకీయ ప్రణాళిక ముందు వారి వ్యూహాలు పనిచేయవని పేర్కొన్నారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు ఉందని తెలిపారు.డబ్బులు ఉంటేనే రాజకీయాల్లో గెలుస్తామనుకోవడం భ్రమ అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. తాను కౌన్సిలర్‌గా, మున్సిపల్ చైర్మన్‌గా పనిచేసిన తర్వాత మూడుసార్లు ఎమ్మెల్యేగా డబ్బులు లేకుండానే గెలిచానని గుర్తుచేశారు. ప్రజలతో ఉన్న అనుబంధం, విశ్వాసమే తన రాజకీయ బలమని చెప్పారు.ప్రజలకు ఆపద వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా ఆర్థిక సహాయం అందించిన సందర్భాలు ఉన్నాయని జగ్గారెడ్డి తెలిపారు. ప్రజల కష్టాల్లో అండగా ఉండటం తన బాధ్యతగా భావిస్తానన్నారు .రాజకీయాల్లో డబ్బు ఒకసారి పనిచేయవచ్చుని.. అయితే అన్నిసార్లు డబ్బే పనిచేయదని అన్నారు. ప్రజల విశ్వాసం, నాయకుడి పనితీరు, కార్యకర్తల బలం ఎన్నికల్లో కీలకమని పేర్కొన్నారు.

# సీనియర్ నేత రామ్‌రెడ్డికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ప్రకటించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్: జగ్గారెడ్డి



**సంగారెడ్డిజిల్లా, మీడియా టుడే బ్యూరో, ఆగస్టు 30.** ప్రజల్లో ఉంటూ పూర్తిస్థాయిలో సేవ చేయాలనే ఆసక్తి, రాజకీయాలపై అవగాహన, పార్టీ కోసం పనిచేసే తపన ఉన్నవారికే మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీల్లో పదవులు ఇవ్వాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సూచించారు. ఇంట్లో కూర్చుని రాజకీయాలు చేసే వారిని కమిటీల్లోకి తీసుకోవద్దని స్పష్టం చేశారు. పార్టీ కమిటీల్లో పదవులు ఆశిస్తున్న వారు ప్రజల్లో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని అన్నారు.సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మండల, పట్టణ కమిటీల ఏర్పాటుపై నాయకులతో జగ్గారెడ్డి చర్చించారు. సంగారెడ్డి, కంది, సదాశివపేట, కొండాపూర్ మండలాల పార్టీ కమిటీలను ప్రకటించే సమయంలో లిస్టులో పేర్లు ఉన్న కొందరు నాయకులు సమావేశానికి గైర్హాజరు కావడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.మీటింగ్‌కు రాకపోతే కమిటీలో ఉండాల్సిన అవసరం లేదు,పార్టీ సమావేశాలకు హాజరుకాని నాయకుల పేర్లను కమిటీల నుంచి తొలగించి, సమావేశానికి వచ్చిన క్రియాశీల కార్యకర్తల పేర్లను చేర్చాలని కమిటీ అధ్యక్షులను జగ్గారెడ్డి ఆదేశించారు. ప్రజల్లో ఉంటూ పేరు సంపాదించుకోవాలనే తపన ఉన్నవారిని గుర్తించి పదవులు ఇవ్వాలని సూచించారు.ప్రజలకు సేవ చేయాలనే ఆసక్తి, రాజకీయాలంటే ఇష్టం, పార్టీ కోసం పనిచేయాలనే తపన ఉన్నవారికే కమిటీల్లో అవకాశం ఇవ్వాలి. ఇంట్లో కూర్చుని రాజకీయాలు చేసేవారిని తీసుకోవద్దు అని ఆయన పేర్కొన్నారు.ఏళ్లుగా పనిచేసిన వారికి గుర్తింపు ఉండాలికాంగ్రెస్ పార్టీలో ఏళ్లుగా కొనసాగుతూ పదవులు దక్కకుండా మిగిలిపోయిన కార్యకర్తల వివరాలను సేకరించాలని జగ్గారెడ్డి అన్నారు. వచ్చే శనివారం జరిగే సమావేశానికి అలాంటి నాయకులు, కార్యకర్తల పేర్లను తీసుకురావాలని సూచించారు. పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడిన సామాన్య కార్యకర్తలకు తాను అనేక సందర్భాల్లో చైర్మన్, వైస్ చైర్మన్, జడ్పీటీసీ, ఎంపీపీ, ఇతర ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పించానని తెలిపారు.రామ్‌రెడ్డికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న సీనియర్ నాయకుడు కలివేముల రామ్‌రెడ్డికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని జగ్గారెడ్డి ప్రకటించారు. సుమారు 70 ఏళ్ల వయస్సులో ఉన్న రామ్‌రెడ్డి మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీతో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. ఆయనకు ఒక సంవత్సరం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పిస్తామని, అనంతరం మరో సంవత్సరం అశోక్‌రెడ్డికి అవకాశం ఇవ్వనున్నట్లు తెలిపారు.నాకంటే ముందు నుంచే కాంగ్రెస్‌లో ఉన్న రామ్‌రెడ్డికి గుర్తింపు ఉండాలి. పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేసిన వారికి పదవులు ఇవ్వడం ద్వారా వారి సేవలను గౌరవించాలి అని జగ్గారెడ్డి అన్నారు.తన కుమారుడి నిశ్చితార్థం మరో రెండు రోజుల్లో ఉన్నప్పటికీ పార్టీ సమావేశం కోసం ఉదయం 11 గంటలకే సంగారెడ్డికి వచ్చానని జగ్గారెడ్డి తెలిపారు. ఇంట్లో శుభకార్యం ఉంటే సాధారణంగా కుటుంబ సభ్యులంతా ఏర్పాట్లలో నిమగ్నమై ఉంటారని.. అయితే తనకు రాజకీయాలపై ఉన్న ఆసక్తి, ప్రజాసేవ చేయాలనే తపన కారణంగానే సంగారెడ్డిలో ఉన్నానని చెప్పారు.రాజకీయాలు తనకు కేవలం హోదా లేదా ప్రదర్శన కోసం కాదని.. ప్రజలకు సేవ చేయాలనే ఆసక్తితోనే కొనసాగుతున్నానని పేర్కొన్నారు.డబ్బులు ఉంటేనే రాజకీయాల్లో కొనసాగగలమనే అభిప్రాయంలో వాస్తవం లేదని జగ్గారెడ్డి అన్నారు. తాను డబ్బులు లేకుండానే కౌన్సిలర్‌గా, చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా గెలిచానని గుర్తుచేశారు. ప్రజల్లో ఉంటూ పూర్తిస్థాయిలో పనిచేసే వారికి రాజకీయంగా ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు.తాను మరో 20 ఏళ్ల పాటు రాజకీయాల్లో కొనసాగుతానని జగ్గారెడ్డి అన్నారు. ప్రభుత్వం ఉన్నా లేకపోయినా సంగారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది ఉండేలా రాజకీయంగా ప్రణాళిక రూపొందించుకున్నానని పేర్కొన్నారు.ఎదుటివాళ్లు వంద పెడితే నేను 150 పెడతా. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేలా ముందుకెళ్తా అని వ్యాఖ్యానించారు. సంగారెడ్డి నియోజకవర్గంలో తనకు మర్యాద ఇచ్చి, తన మాట వినే వారు పెద్ద సంఖ్యలో ఉన్నారని తెలిపారు.పండుగలు, పబ్బాల్లో పాల్గొనడం, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం వంటి వివిధ కార్యక్రమాల ద్వారా తనపై అభిమానంతో ఉండే వారు సంగారెడ్డి నియోజకవర్గంలో ఉన్నారని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# రేగొండ ఎస్సై సుధాకర్‌కు జాతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఘన సన్మానం

**భూపాలపల్లి/రేగొండ మీడియా టుడే ఆగస్ట్ 30**

జాతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రేగొండ ఎస్సై, ఎస్‌హెచ్‌ఓ సుధాకర్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఎన్జీవో ఎన్‌హెచ్‌ఆర్‌సీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఐలినేని శ్రీనివాసరావు సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగపురి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రేగొండ మండల అధ్యక్షుడు కుమారస్వామి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ తదితరులు ఎస్సై సుధాకర్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాగపురి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. మండలంలో నెలకొన్న పలు సమస్యలను ఎస్సై సుధాకర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా బెల్ట్ షాపుల నిర్వహణ, గంజాయి అక్రమ రవాణా, గుడుంబా తయారీ--విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు పోలీసులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు న్యాయం అందేలా పోలీసులు చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో జాతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.




మీడియా టుడే
సోమవారం, ఆగస్టు 31, 2026

# సమస్యల పరిష్కారానికి కృషి



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 30:**
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పిఆర్టియు టిఎస్ సంఘ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రాపర్తి నర్సయ్య అన్నారు. రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కరానికి సెప్టెంబర్ 1న తలపెట్టిన మహా ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్య లో వచ్చి విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కమిటీకి ఎన్నికయిన రాపర్తి నర్సయ్య, గుర్రం శ్రీనివాస్, పట్టూరి రజితలను సన్మానించారు. జిల్లా కమిటీలో అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయినపెల్లి ఆనంద్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు అంతడుపుల గంగారాజం, దొంతి సతీష్, కన్నవేని మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు పొన్నం రమేష్, బొమ్మకంటి రవి కుమార్, గుండేటి తరంగిణి, స్వర్ణలత, సిలివేరి రమేష్, గాజుల కిరణ్, ఉసకోల రాము తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమం



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 30:**
రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి రాజమ్మ గంగారాం, తాట్లావాయి గ్రామానికి చెందిన చీటి మంగ రవీందర్ రావు, చిట్యాల కీర్తన గంగాధర్ ల ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లతో సాకారం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గౌతమి వెంకటేష్, ఆకుల మల్లేశం, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, నారాయణ, గణేష్, ఏనుగు మల్లారెడ్డి, లావుడ్యా సంధ్యారాణి సురేందర్, ముఖీద్, కోల శ్రీనివాస్, తంగేళ్ల రమేష్, అనుపురం శ్రీనివాస్, మరిపెల్లి శ్రీనివాస్, రాగి శ్రీనివాస్, లావుడ్యా సంతోష్, బొడ్డుపెల్లి రాజశేఖర్, వెంకటేష్ గౌడ్, గంగారెడ్డి, మహిపాల్ రెడ్డి, గుగ్లావత్ తిరుపతి, రాజేష్, చంద్రశేఖర్, మల్లేష్, మల్లేశం, రాజలింగం, సాగర్ రావు, దొబ్బల వేణు, జానగోపి, వేముల సతీష్, భీమరాజం తదితరులు పాల్గొన్నారు.



# శివాలయంలో చోరీ

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 30:**
రాయికల్ పట్టణంలోని శివాలయంలో ఆదివారం పట్టపగలు చోరీ జరిగింది. హుండీ నుంచి గుర్తుతెలియని వ్యక్తులు నగదును దొంగిలించారు. దేవాలయంలో ఏర్పాటు చేసిన సీసీ టీవీ కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాల ఆదారంగా శివ సేవకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీటీవీ దృశ్యాల ఆదారంగా దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు.

# వెల్దుర్తి--మెదక్ రహదారి కోసం బీఆర్ఎస్ పాదయాత్ర

**వెల్దుర్తి--మెదక్ రహదారికి మోక్షమెప్పుడో?**
**రోడ్డు నిర్మాణం కోసం బీఆర్ఎస్ పోరుబాట**
**గుంతల రోడ్డుకు ముగింపు పలకాలి**
**వెల్దుర్తి--మెదక్ రోడ్డుపై బీఆర్ఎస్ గళం**
**రోడ్డు నిర్మాణం చేపట్టాలి.. బీఆర్ఎస్ డిమాండ్**
**రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి.. సోమవారం ఉదయం 8 గంటలకు పోతుల బొగుడ నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర**



**వెల్దుర్తిమండలం,ఆగస్టు 30**
వెల్దుర్తి--మెదక్ ప్రధాన రహదారి నిర్మాణ పనులను వెంటనే చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం పాదయాత్ర నిర్వహించనున్నట్లువెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి తెలిపారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ పాదయాత్ర సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.పోతుల బొగుడ నుంచి ప్రారంభమయ్యే పాదయాత్ర మెదక్ కలెక్టరేట్ వరకు కొనసాగుతుందని నాయకులు తెలిపారు. అధ్వాన్నంగా మారిన రహదారితో వాహనదారులు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు రహదారి నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.ఈ పాదయాత్రలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొంటారని బీఆర్ఎస్ నాయకులు వెల్లడించారు. వెల్దుర్తి--మెదక్ రహదారి సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టాలని వారు డిమాండ్ చేశారు.పాదయాత్రకు వెల్దుర్తి మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి మెదక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డివెల్దుర్తి సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రంగి కృష్ణ పార్టీ సీనియర్ నాయకుడు పడిగ నరసింహులు రైతు నాయకుడు తోట నరసింహులు వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు అశోక్ గౌడ్ మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి వెల్దుర్తి ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్

# ఎఫ్ఎల్ఎన్‌పై ప్రత్యేక దృష్టి,ప్రతి విద్యార్థికి కనీస అభ్యసన సామర్థ్యాలు

## 254 పాఠశాలల్లో లక్ష్యాల సాధనకు కార్యాచరణ: కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,ఆగస్టు 30:**
జిల్లాలో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రతి విద్యార్థి నిర్దేశిత అభ్యసన సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ సమీక్ష సమావేశంలో పాఠశాలల పనితీరు, విద్యార్థుల అభ్యసన స్థాయిలు, మూల్యాంకన ఫలితాలను సమీక్షించారు. జిల్లాలో మొత్తం 254 ఎఫ్ఎల్ఎన్ కాంపిటెంట్ పాఠశాలలు ఉన్నాయని, ఆయా పాఠశాలల్లోని ప్రతి విద్యార్థి నిర్దేశిత సామర్థ్యాలను సాధించేలా పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. విద్యా సంవత్సరం ముగిసేలోగా నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు పాఠశాలల వారీగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. మూల్యాంకన ఫలితాల ఆధారంగా విద్యార్థుల్లోని అభ్యసన లోపాలను గుర్తించి.. వాటి నివారణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు.తెలుగు, ఇంగ్లీషు, గణితంలో విద్యార్థుల ప్రాథమిక సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలను సాధించేలా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.ప్రతి మండలంలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిం చేందుకు ఆకస్మిక మూల్యాంకనాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో లక్ష్య నిర్ధారణ పోస్టర్లు ఏర్పాటు చేసి, లక్ష్యాల సాధనపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పర్యవేక్షణ బృందాలు పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి ఎఫ్ఎల్ఎన్ అమలు తీరును పరిశీలించాలని సూచించారు.తక్కువ స్థాయి ఫలితాలు ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశాల ద్వారా ఎఫ్ఎల్ఎన్ ప్రాధాన్యంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, విద్యార్థుల అభ్యసన పురోగతిని వారితో పంచుకోవాలని సూచించారు.సమావేశంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి, జిల్లా విద్యాశాఖ అధికారిణి రోహిణి, జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ బాలయ్య, విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధిక ారులు, ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు, పర్యవేక్షణ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా పేజీకి ప్రధాన బ్యానర్‌గా:"విద్యార్థుల సామర్థ్యాలే లక్ష్యం!"ఎఫ్ఎల్ఎన్‌పై ప్రత్యేక దృష్టి.. 254 పాఠశాలల్లో లక్ష్యాల సాధనకు కార్యాచరణ

# రాఖీకి వచ్చిన తల్లీకుమారుడు అదృశ్యం

**- సోదరుడి ఇంటి నుంచి కుమారుడితో బయటకు వెళ్లిన మానస**

**- తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యుల ఆందోళన.. పోలీసులకు ఫిర్యాదు**





**మీడియా టుడే ప్రతినిధి, ఉప్పల్, ఆగస్టు 30:**
రాఖీ పండుగ సందర్భంగా నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు వచ్చిన కొలిపాక మానస (26) తన ఐదేళ్ల కుమారుడు అరుష్‌తో కలిసి బీరప్పగడ్డలోని సోదరుడి ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మానసకు సుమారు తొమ్మిదేళ్ల క్రితం కమలాకర్‌తో వివాహమైంది. వీరికి సహస్ర (8), అరుష్ (5) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆగస్టు 25న రాఖీ పండుగ సందర్భంగా నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు వచ్చిన మానస.. బీరప్పగడ్డలోని సోదరుడి ఇంట్లో ఉంటోంది.ఆగస్టు 30న ఉదయం 6 గంటలకు కుమారుడు ఏడుస్తున్నాడని, సమీపంలోని దుకాణానికి వెళ్లి తినుబండారాలు తీసుకొస్తానని చెప్పి అరుష్‌ను వెంట తీసుకుని ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లింది. కొంతసేపటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు మానసకు ఫోన్ చేశారు. ఫోన్‌లో తాను వస్తున్నానని చెప్పినప్పటికీ.. ఆ తర్వాత ఆమె ఫోన్ స్విచ్ఛాఫ్ అయింది.దీంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించారు. బంధువులు, స్నేహితులను సంప్రదించినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో ఉప్పల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మానస, ఆమె కుమారుడు అరుష్ ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు.

# కీసర డివిజన్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్‌గా వేల్పుల శ్రీనివాస్

**. సంప్రదాయాల పరిరక్షణకు యువత ముందుకు రావాలి**

**భక్తి, ఐక్యతతో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం**

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా:**
కీసర, ఆగస్టు 30 భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కీసర డివిజన్ నూతన కన్వీనర్‌గా వేల్పుల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు కీసర డివిజన్ కేంద్రంలో నిర్వహించిన ఉత్సవ సమితి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు.ఈ సమావేశానికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మేడ్చల్ అసెంబ్లీ కో-కన్వీనర్ భాను యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన సమక్షంలో ఉత్సవ సమితి సభ్యులు శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా కన్వీనర్‌గా ఎన్నుకున్నారు. అనంతరం భాను యాదవ్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, సమితి ప్రతినిధులు నూతన కన్వీనర్‌ను శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రణాళికాబద్ధంగా ఉత్సవాల నిర్వహణ:**
నూతన బాధ్యతలు స్వీకరించిన వేల్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ,.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి పెద్దలు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏడాది గణేష్ నవరాత్రి ఉత్సవాలను కీసర డివిజన్ వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభతో, అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తగిన ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు.వినాయక చవితి పూజల నుంచి నిమజ్జనం వరకు భక్తులకు, ఉత్సవ నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమితి తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు యువత విశేషంగా ముందుకు



రావాలని, భక్తి మరియు ఐక్యతతో సమాజాన్ని ఏకం చేసే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి నాయకులు, పాల్గొన్నారు.

# రూ.18 కోట్ల నిధులు ఎటు వెళ్లాయి?

**పాదయాత్ర కాదు.. నిధుల లెక్క చెప్పాలి!**

**వెల్దుర్తి--మెదక్ రహదారి దుస్థితికి బాధ్యులెవరు**

**ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిపై తెలంగాణ రక్షణ సేన ఇన్‌చార్జి అపర్ణ ఘాటు విమర్శలు**



**వెల్దుర్తిమండలం,ఆగస్టు 30**
వెల్దుర్తి నుంచి మెదక్ వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని తెలంగాణ రక్షణ సేన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి చలంగారి దండే అపర్ణ ఆరోపించారు. రహదారి దుస్థితి కారణంగా పలుచోట్ల ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణనష్టం జరిగినా పాలకుల్లో కనీస స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు .ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రస్తుత ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి వెల్దుర్తి--మెదక్ రహదారి నిర్మాణం, విస్తరణ కోసం రూ.18 కోట్లు మంజూరు చేయించామని చెప్పారని అపర్ణ గుర్తుచేశారు. నిధులు మంజూరైన వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చి, ఆ తర్వాత ఆ హామీలను విస్మరించారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో అధికారంలో ఉన్న సమయంలో వెల్దుర్తి--మెదక్ రహదారి సమస్య ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డికి ఎందుకు గుర్తుకు రాలేదని ఆమె ప్రశ్నించారు. ఇప్పుడు రాజకీయంగా ప్రజల్లో ఆదరణ తగ్గుతున్న నేపథ్యంలో రోడ్డు విస్తరణ పేరుతో పాదయాత్ర చేపట్టి ప్రజలను మరోసారి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.వెల్దుర్తి, ఉప్పులింగాపురం, రామాయిపల్లి, బండపోసాన్‌పల్లి, షెట్టిపల్లి, కలాన్ తదితర ప్రాంతాల ప్రజల సమస్యలను విస్మరించి, రహదారి కోసం మంజూరైన రూ.18 కోట్ల నిధులు ఎటు వెళ్లాయో ప్రజలకు సమాధానం చెప్పాలని అపర్ణ డిమాండ్ చేశారు.అంతేకాకుండా, తన సొంత మండలమైన శివంపేట మండలానికి ఆ రూ.18 కోట్ల నిధులతో రోడ్డు వేయించుకుని వెల్దుర్తి మండలాన్ని విస్మరించారని ఆమె ఆరోపించారు. వెల్దుర్తి మండల ప్రజల కోసం మంజూరైన నిధులను తమ సొంత మండల అభివృద్ధికి వినియోగించి ఉంటే, అది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇన్నాళ్లూ వెల్దుర్తి మండల ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఇప్పుడు రోడ్డు విస్తరణ పేరుతో పాదయాత్రలు చేపడుతూ సవతి తల్లి ప్రేమ చూపించడం రాజకీయ లబ్ధి కోసమేనని అపర్ణ మండిపడ్డారు. ఎన్ని పాదయాత్రలు చేసినా ప్రజలు వాస్తవాలను మరిచిపోయే పరిస్థితి లేదని, గతంలో ఇచ్చిన హామీలపై ఎమ్మెల్యే ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.వెల్దుర్తి--మెదక్ రహదారి కోసం మంజూరైన రూ.18 కోట్ల నిధుల పరిస్థితిపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని అపర్ణ కోరారు

# అఖండ శివనామ సప్తాహం ప్రారంభం

**పాపన్నపేట, ఆగస్టు30,**
పాపన్నపేట మండలం కుర్తివాడ గ్రామ రోడ్డులోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో అఖండ శివనామ సప్తాహ కార్యక్రమం ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ప్రతి సంవత్సరం శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని గ్రామ పెద్దలు, భక్త బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఏడు రోజుల పాటు నిర్విరామంగా "ఓం నమః శివాయ" నామస్మరణ చేస్తున్నారుఆదివారం ఉదయం 11 గంటలకు ఆలయ అర్చకులు రమేష్ శర్మ, బసవ లింగప్ప ఆధ్వర్యంలో స్వామి వారికి సింధూర చందనం పెట్టి అఖండ దీపారాధన నిర్వహించి సప్తాహాన్ని ప్రారంభించారు.ఈ



కార్యక్రమంలో ప్రతిరోజూ చుట్టుపక్కల గ్రామాల భజన మండళ్ల సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ - శ్రావణ మాసంలో శివనామ స్మరణ చేయడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందని, భగవంతుని అనుగ్రహం లభిస్తుందని తెలిపరు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103